Vol. II

Book 3

22nd February, 1984
(Wednesday)
3 Phalgun, 1905 S. E.

# ANDHRA PRADESH
# Legislature Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | | Pages |
|---|---|---|---|
| 1. | Oral Answers to Questions | ... | 181 |
| 2. | Short Notice Questions and Answers | ... | 213 |
| 3. | Matters Under Rule 329 : | | |
| | re : Forgery of Cheques in Vakadu Educational Institutions | ... | 218 |
| 4. | Ruling from the Chair : | | |
| | re : Sri M. Omkar, M.A.L. to be treated as Independent Member | ... | 224 |
| 5. | Calling Attention Matters : | | |
| | re : Revision of Regularisation of Services of Deputy Tahsildars in Zone V | ... | 227 |
| | re : Examinations of Part II Final Year M.B., B.S., Students | ... | 230 |
| | re : Acute Shortage of X-Ray Films in Government Hospitals in the State | ... | 233 |
| 6. | Papers Laid On The Table : | | |
| | re : Amendments issued to the A. P. Municipalities Election of Members of Committees | ... | 234 |
| | re : Urban Dovernment Authoriti (Tirupathi) Rules 1983 | ... | 235 |
| 7. | Government Bill ; | | |
| | re : Andhra Pradesh Dtstricts (Formation) Amendment Bill, 1984 (introduced) | ... | 235 |

Printed at The Nellore Printers Association, Nellore.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri T. Satyanarayana |
| Deputy Speaker | : | Sri A. Bheem Reddy |
| Panel of Chairmen | : | 1. Sri D. Narayana Swamy |
| | | 2. Sri P. Vasudeva Rao |
| | | 3. Sri M.M.J. Thomas Chowdary |
| | | 4. Kumari K. Prasuna |
| | | 5. Sri Mandali Venkata Krishna Rao |
| | | 6. Sri P. Ramachandra Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | : | 1. Sri M. Viswanadham |
| | | 2. Sri C. Venkatesam |
| Assistant Secretaries | : | 1. Sri N. Pattabhi Rama Rao |
| | | 2. Sri P. Satyanarayana Sastry |
| | | 3. Sri P.V.K.L.N.V. Raghava Sarma |
| | | 4. Sri K. V. N. Appa Rao |
| | | 5. Sri V. V. Subrahmanyam |
| | | 6. Sri V. V. Bhaskara Rao |
| Chief Reporter | : | Smt. M. V. S. Jayalakshmi |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Eighth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 22nd February, 1984

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

మిష్టర్ స్పీకర్:—ఫైనాన్స్ మినిష్టరు గారికి కౌన్సిల్లో రిప్లయి ఇచ్చేది వుందట. అందువల్ల వారికి సంబంధించిన నాలుగవ ప్రశ్న (క్వ. 741) తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఫయినాన్స్ మినిష్టరుగారికి అక్కడ బిజినెస్ వుంది కాబట్టి మనము యీవార సర్దుకోవచ్చు. కాని కౌన్సిల్ ఉదయం 9 గంటలకు కూర్చుంటున్నదని నేను పత్రికలో చూచాను. ఉదయం 8-30 గంటలకు యిక్కడ సమావేశమై, 9 గంటలకు అక్కడ సమావేశమైతే మంత్రిగారు ఇక్కడా అక్కడా బిజినెస్ ఒకేసారి చూచుకోవాలంటే కష్టము. అలాకాకుండా రొటేషన్ వేసుకుంటే బాగుంటుంది. ఇపుడు మంత్రిగారికి అక్కడ రెండవసారి బిజినెస్ ఎట్లా వచ్చింది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— చిక్కు వస్తుంది. ముఖ్యమంత్రిగారు భాస్కరరావు గారికి, నాకు, రామజోగయ్య గారికి, ప్రతిభాభారతి గారికి పోర్టు ఫోలియోలను అన్సర్ చేయటానికి యిచ్చారు. ఈరోజు ముఖ్యమంత్రి గారికి అక్కడుంది. అందువల్ల భాస్కరరావు గారికి ఈరోజు రెండుచోట్ల బిజినెస్ వచ్చింది. లెజిస్లేచరు సెక్రెటేరియట్ వారు బిజినెస్‌ను వేసేటప్పుడు, ముఖ్యమంత్రిగారి ప్రశ్నను యెవరు అన్సర్ చేయవలసివచ్చినా, అది దృష్టిలో పెట్టుకొని చేస్తే సరిపోతుంది. లేకపోతే క్లాష్ వస్తుంది.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఇకముందు అలా జరగదు. ప్రశ్నలు రోష్టరు ప్రకారం వస్తాయి.

---

An asterisk before the name indicates conformation by the Member.

## Abolition of Present System of Collecting Electricity Charges

74—

2552 Q.— Sarvasri M. Sanjeeva Reddy (Nandyala), A. G. Krishna (Ibrahim Patnam), M. Narayana Rao (Sompeta), and D.K. Samarasimha Reddy (Gadwal) :— Will the Minister for Finance and Power be pleased to state :

Whether there is any proposal to abolish the present system of collecting electricity charges ?

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఎస్. భాస్కరరావు) :— లేదండీ.

శ్రీ ఎ. జి. కృష్ణ :— స్లాబు ఇంతకు ముందులాగే వుంది. తగ్గలేదు. సంవత్సరము ఆఖరిలో వచ్చి వసూలుచేసే పద్ధతి మార్చి, పాత పద్ధతిలోనే ప్రతినెలా మీటరు చూచి, బిల్లు ఇస్తే బాగుంటుంది. గ్రామాలలో రైతులు మాత్రం సంవత్సరము ఆఖరులో కట్టడానికి ఇబ్బంది పడుతున్నారు. మంత్రిగారు పోయిన సెషన్‌లో దానిని గురించి పరిశీలన చేస్తానని అన్నారు. ఇప్పుడు పునరాలోచన చేస్తారా ?

శ్రీ ఎస్. భాస్కరరావు :— ఇదివరకున్న పద్ధతిని తిరిగి ఎడాప్టు చేయాలనే ఆలోచన లేదు. కార్డు సిస్టము బాగా వుంది. అగ్రికల్చరిస్టు గురించి చెప్పారు. గ్రామాలలో స్లాబ్ సిస్టం ఎలాగూ పనిచేస్తున్నది. ఆ సిస్టం బాగా వుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రికల్) :—స్లాబ్ సిస్టము బాగానే వుంది. కాని బిల్స్ కట్టుకోడానికి బిల్ కలెక్టరు వచ్చినపుడు రైతులు ఏ పొలానికో పోయివుంటారు. తిరిగి కట్టాలంటే దూరంగా 50-100 కి.మీ. లో వున్న సబ్‌స్టేషన్‌కు వెళ్ళి డబ్బు కట్టాలి. దీనివలన డబ్బు వేస్టు, టైం వేస్టు అవుతున్నది. అట్లాకాకుండా, ఒకరిద్దరు క్లార్కులను పెట్టి, దగ్గరున్న రెవిన్యూ సర్కిల్ ఆఫీసులో కట్టే ఏర్పాటు చేస్తారా ? లేదా బ్యాంకులలో కట్టే విధానం చేస్తారా ?

శ్రీ ఎస్. భాస్కరరావు :— సలహా మంచిదే. కానీ రెవిన్యూ సర్కిల్స్ ఎక్కువ చేయవలసి వుంటుంది. తప్పకుండా ఆలోచన చేస్తాను. బ్యాంకులలో కట్టే విధానము ఇంట్రడ్యూస్ చేశాము. హైదరాబాదు సిటీలో ప్రయోగాత్మకంగా రేపు మార్చి ఒకటవ తేదీనుండి 95 బ్రాంచీలలో బిల్లులు కట్టే అవకాశము ఏర్పరచాము. మొదట బ్యాంకులు వ్యతిరేకించాయి. కాని పర్సనల్‌గా రిజర్వు బ్యాంకునకు లెటర్సు వ్రాసి, ఇక్కడ సిటీలో బ్యాంకులలో కట్టేదానికి ఒప్పించాము. ముందుగా ఇక్కడ పరిస్థితిని గమనించి, తరువాత ఇతర జిల్లాలకు వ్యాపింపజేయాలనేది చూద్దాము,

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్ నగర్) :— ఇంతకుముందు బిల్ కలెక్టరు వచ్చి మీటరు చూచివెళ్ళి, తరువాత బిల్లు పంపేవారు. ఇపుడు కార్డుసిస్టం వచ్చినందున కాల్చినా కాల్చకపోయినా, నెలనెలా కట్టాలి. సంవత్సరము ఆఖరిలో వచ్చి, అడ్జెస్టుమెంట్ బిల్లు ఇస్తున్నాడు. సంవత్సరము ఆఖరివరకు కన్‌స్యూమర్ బిల్లు భద్రంగా

వాడుకోవలసి వస్తున్నది. కన్స్యూమర్ ఏ పరిస్థితిలోనైనా బిల్లు లేనప్పుడు కట్టవలసి వస్తున్నదే గాని, బోర్డు అధికారులు వారి ఇబ్బందులను చూడటంలేదు. ఎంతసేపూ కన్స్యూమర్‌నే బిల్లులను అడుగుతారు. మా రాజానగరానికి కిలోమీటర్లలో బిల్లులు కట్టాలంటే రు. 30 లు ఖర్చుచేసుకొని వెళ్లాలి బస్సులో. అందువల్ల ప్రజలు కట్టేవానికి వీలుగా దగ్గరలో రెవిన్యూ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలి. అదికాకపోతే పోస్టాఫీసుల్లో ఫెసిలిటీ పెట్టి అందులో ఎంట్రీచేసే పద్ధతి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అది ఆలోచన చేయవలసిన విషయం. ఇంతకు ముందే చెప్పాను. బ్యాంకులలో కట్టే విధానము పెట్టాము. ప్రస్తుతం సిటీలో. బిల్లింగ్ ఇదివరకటిది బాగా వుంది. ఇప్పుడున్న కార్డుసిస్టము బాగాలేదు. కరెంటు వాడకున్నా కూడా డబ్బు తీసుకొంటున్నారు అనే వదంతులు నా దృష్టికి వచ్చాయి. వ్యవహారము నా విషయంలో కూడా నేను మంత్రికాకముందు 3 వేలు ఎరియర్స్ చూపుతూ బిల్లు పంపారు. మా అబ్బాయి నెలనెలా పోయి కట్టుతున్నాడు. ఆ బిల్లుచూచి ఆశ్చర్యం వేసింది. దానిని వారిదృష్టికి తెచ్చి, అట్లాంటి పొరపాట్లను రానివ్వవద్దని రెవిన్యూ సర్కిల్స్‌కు చెప్పడం జరిగింది. కార్డుసిస్టం బాగా వుందని మనవిచేస్తున్నాను. లాభము ఏమిటంటే, ఎలక్ట్రిసిటీ వారికి ఎంతడబ్బు వస్తుంది అనేది తెలుస్తుంది. కన్స్యూమర్‌కు డిస్కనెక్షన్ తప్పుతుంది. అగ్రికల్చరిస్టుకు స్లాబ్‌సిస్టము పెట్టాము. వాని దగ్గర రెవిన్యూ సర్కిల్‌ను పెట్టాలని, దూరం వెళ్ళడం కష్టంగా వుందని అన్నారు. అది ఆలోచన చేస్తాను.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :— గ్రామాలలో దూరంవెళ్ళి బిల్లులు కట్టవలసి వస్తున్నది. గ్రామ పంచాయితీ గుమస్తాల ద్వారా కట్టే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— రూరల్ ఏరియాలో కాషియర్స్ విజిట్ చేస్తుంటారు. వాళ్ళకు చెల్లించవచ్చు. అది లేనపుడు దూరం వెళ్ళవలసిన పరిస్థితి వస్తున్నది. అది ఆలోచన చేయవలసిన విషయం. దానిని దృష్టిలో పెట్టుకొని, డిపార్టుమెంటుతో ఆలోచిస్తాను.

శ్రీ బి.హెచ్. భూపతిరావు (పాలేరు) :— ఎలెక్ట్రిసిటీ మంత్రి అవుతారని వారికి తెలిసివుంటే 3 వేల రూపాయలు వసూలు చేసేవారు కాదేమో. అమాయకులైన లంబాడీలు బిల్లులు కట్టడానికి వచ్చినపుడు స్పెషల్ గ్యారంటీపేరుతో ఎలెక్ట్రిసిటీ అధికారులు రు. 800 - 900 లు బిల్లులు వేస్తున్నారు. ఆ బిల్లులో [illegible]గాని విచారించేదానికి వీలు లేదు. అంతవరకు కరెంటు రాదు. వాళ్లకున్న మోటార్లు కాలిపోతున్నాయి. మంత్రి గారికే ఇబ్బంది కలిగినపుడు, ఇక సామాన్య ప్రజల కష్టము ఎట్లా వుంటుందో ఆలోచన చేయండి.

**Sri N. Bhaskara Rao :**— I congratulate the Officers because though I am the Minister for Power, they have sent the bill.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :— 3 హేచ్.పి.కి రు 50లు వేస్తే, అదే హార్స్ పవర్‌కు యింకొకచోట రు. 85 లు వేశారు. స్పెషల్ గ్యారంటీ క్రింద మోటార్ వుంటే కనెక్షన్స్ వుండవు. కరెంట్ వాడకున్నా, 5-6 నెలలయితే రు. 50-85 రూ.ల ప్రకారం బిల్లులు వేస్తున్నారు. స్పెషల్ గ్యారంటీ సిస్టాన్ని రద్దుచేసి, శ్లాబ్ సిస్టాన్ని పెడతారా? కరెంటు వాడుకోకున్న సమయంలో వచ్చిన కరెంటు బిల్లులను మాఫీ చేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— మాఫీ చేసే ప్రతిపాదన లేదు, శ్లాబ్ సిస్టాన్ని ఆలోచన చేస్తాము. ఈ ప్రశ్నకు స్కోప్ చాలా తక్కువ. అగ్రికల్చరల్ వ్యవహారము వచ్చినప్పుడు దాని విషయంలో పూర్తి వివరాలు తీసుకొని వచ్చి వారితో చర్చిస్తాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— నెలవారి పేమెంటు పద్ధతి బాగానే వుంది. అయితే సంవత్సరము ఆఖరిలో డిఫరెన్స్ చాలాపెద్ద మొత్తంలో పడుతున్నది. అసెంబ్లీ క్వార్టర్సులో నాకు ఏలాట్‌చేసిన క్వార్టరుకు విచక్షణా రహితంగా బిల్లులు వేస్తున్నారు. మాకు వచ్చే టి. ఎ.డి.ఎ.ల నుండి దానిని పట్టుకొంటున్నారు. మాపైన నడుము విరిగే భారము పడుతున్నది. లెజిస్లేటర్లకు ఫ్రీగా కరెంటు ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— లెజిస్లేటర్స్ కరెంటు బిల్సు విషయంలో లెజిస్లేటివ్ ఎఫైర్ మినిష్టరుగారు దానికి సమాధానం చెప్పాలి. ఆ మంత్రిగారు అటువంటి ప్రపోజల్సు పంపిస్తే శాసనసభ్యులకు కరెంటు బిల్సు లేకుండా చేయడానికి ఆలోచన చేయిస్తాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ యిచ్చినవారికి బిల్సు పంపించకుండా గ్రామాలలో కనెక్షన్స్ లేకుండా ఉన్నవారికి బిల్సు పంపించడం పరిపాటి అయిపోయింది. ఇటువంటి పరిస్థితులు సర్దుపాటు కావాలంటే ప్రతి తాలూకాలో రెవెన్యూ కలెక్షన్స్ ఆఫీసులు పెంచవలసి వుంది. ఆ విధంగా ఆఫీసులు ఎక్కువచేసి కలక్షన్‌విధానం సక్రమం చేయడానికి ఆలోచన ఏమైనా ప్రభుత్వం ముందు వుందా?

Sri N. Bhaskara Rao :— I do agree with the Hon'ble Member that the whole system is not that good. But still it is working well I will try to revamp it.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారు సమాధానంలో నాట్‌గుడ్, వర్కింగువెల్ అంటున్నారు. సిస్టమ్ బేడ్ అంటున్నారు. అంటే బేడ్ వర్కింగువెల్ అని అంటున్నారా?

(జవాబు లేదు)

شری محمد امان اللہ خان ۔ منسٹر صاحب نے کہا کہ جب میں منسٹر نہیں تھا تین ہزار روپیہ مجھے بھی بل آگیا تھا اس لحاظ سے میں خصوصیت کے ساتھ شہر حیدرآباد میں بہت زیادہ ایسے غریب لوگ ہیں جو خاص طور پر انکے گھروں کے لائیٹ ڈس کنکٹ ہوجاتے ہیں جو لائیٹ کا بل ادا نہیں کرتے پہلے جو میٹر ریڈنگ تھا اس کے لحاظ سے الکٹرک چارجس لیتے تھے لیکن آپ نے سلاب سسٹم ڈال دیا ہے جسکی وجہ سے غریب لوگوں کو زیادہ نقصان ہورہا ہے اس سے امیر لوگوں کو کوئی نقصان نہیں ہورہا ہے پہلے سلاب میں 22 روپیے ڈالا گیا تھا لیکن اب ایک سال ختم ہونے کے بعد جو اوسط 6 سو 8 سو اور ۱۰۰ روپیہ ہوجاتا ہے تو غریب آدمی اتنا روپیہ ایک مشت میں نہیں دے سکتا ۔ اسلئے میری گذارش ہے کہ اس سلاب سسٹم کو اب برخواست کردیا جائے ۔ اور پہلے کے میٹر ریڈنگ کو پھر سے بحال کردیا جائے ۔ جس سے ہر مہینہ جو بھی بل آتا ہے وہ غریب لوگ آسانی سے اس بل کو ادا کرسکتے ہیں ۔ یہ سلاب سسٹم غریب لوگوں کیلئے بہت نقصان دہ ہیں ۔

శ్రీ ఎన్. భాస్కరరావు :— స్లాబ్ సిస్టమ్‌కాదు. కార్డు సిస్టమ్ ఓల్డ్ సిటీలో ఉంది. వారు బిల్సు సిస్టమ్ కోరుతున్నారు. కాని అమానుల్లా ఖాన్‌గారి కాన్‌స్టిట్యుయన్సీ నుంచి ఒక్క దమ్మిడికూడా కలక్షన్ కావడంలేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— నేను ఛాలెంజి చేస్తున్నాను. ఇటువంటిది లేదు. బిల్లులు డబ్బు వస్తున్నదని నేను చెబుతున్నాను. రాకుండా ఉన్నదని వారు అంటున్నారు. కాబట్టి బిల్లు కలక్షన్స్ రాకుండా ఉంటే నేను రిజైన్ చేస్తాను. కలెక్షన్స్ వస్తుంటే వారిని రిజైన్ చేయమనండి. మంత్రిగారు రీడింగు విషయంలో చెబుతున్నారు కాని స్లాబ్ సిస్టమ్‌వల్ల యిబ్బంది అవుతున్నది.

శ్రీ ఎన్. భాస్కరరావు :— నేను సిటీలోని పెద్దలతో సంప్రదించాను. యీ కార్డ్ సిస్టమ్ సిటిలో బాగుంది. అంటున్నారు. దీనిమీద బాగా ఇంటరెస్టు ఉన్నవారితో దీనిగురించి మాట్లాడతాను. ఇక కేరళలోనూ, ఢిల్లీలోనూ, యీ సిస్టమ్ బాగా పని చేస్తున్నది. అంటున్నారు. ఇపుడు గౌరవసభ్యులను కోరేదేమంటే వారి నియోజక వర్గంనుంచి బిల్లులకు డబ్బు వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను.

## Construction of Hospitals at Janampet and Elerupadu, Khammam District.

71—

*2596 (Z) Q.— Sarvasri B. Bhupathi Rao, V. Abbaiah (Burgampahad) and G. Mallesh (Asifabad) :— Will the Minister for Health & Medical be pleased to state :

(a) whether it is a fact that two hospitals were Constructed with an expenditure of 2 and 2 1/2 lakhs rupees respectively at Janampet and Elerupadu of Khammam District ;

(b) if so, why they have not been started so far ; and

(c) by what time they will be started ?

వైద్య ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ ఎన్. రామమునిరెడ్డి) :— ఈ క్రింది ప్రాంతాలలో ఒక్కొక్క ఆసుపత్రిలో 10 పడకలుగల ఒక ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు ఇవ్వడం జరిగింది.

| స్థలం | మంజూరు చేసిన తేది | మంజూరు చేసిన అంచనా వ్యయం |
|---|---|---|
| జానంపేట | 29-5-1977 | రూ. 2.79 లక్షలు |
| వాలేరుపాడు | 13-10-1977 | రూ. 2.79 లక్షలు |

ప్రశ్నలో బి. సి. కి. సమాధానం :

రోడ్లు భవనాలశాఖ చీఫ్ ఇంజనీరు నిర్మించిన భవనాలు పూర్తి అయినాయి. వాటిలో విద్యుచ్ఛక్తి నీటి సౌకర్యాలు కలుగజేయవలసిందిగా అధికారులను కోరడం జరిగింది. ఆ పని పూర్తి అయిన తరువాత ఆ ఆసుపత్రులను ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ పి. అబ్బయ్య :— ఖమ్మం జిల్లా ఏలూరుపాడు, మణుగూరు ఆసుపత్రి భవనములు పూర్తి అయి 3 సంవత్సరాలు అయింది. భూర్గంపాడు ఆసుపత్రి విషయం మంత్రిగారు చెప్పలేదు. మంత్రిగారు ఆసుపత్రులను 1984 లో ప్రారంభిస్తామంటున్నారు. అవి ఎప్పుడు ప్రారంభిస్తారో స్పెసిఫిక్‌గా డేట్స్ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— ఏప్రిల్, మే నెల ప్రాంతంలో ప్రారంభిస్తాము.

శ్రీ జలగం ప్రసాదరావు (సత్తుపల్లి) నేను మంత్రిగారికి లెటరు వ్రాస్తే లాస్ట్ ఇయర్ ప్రారంభిస్తామని అన్నారు. ఆసుపత్రి భవనాలు కట్టడం పూర్తి అయి 4, 5 సంవత్సరాలు గడిచిపోయింది. వాటర్ సప్లయి కూడా ఉంది. వాటికి ఎలక్ట్రిసిటీ యివ్వాలి. ఈ విధంగా అసంపూర్తిగా ఉన్న హాస్పటల్స్ ఖమ్మం జిల్లాలో ఎన్ని ఉన్నాయి ?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— 1983 లో పూర్తి అయినాయి. విద్యుచ్ఛక్తి సౌకర్యాల విషయంలో ఆలస్యం అవుతోంది. ఖమ్మం జిల్లాలోని పెనుబల్లిలో ఆసుపత్రిలో ఒక వార్డు కట్టాలి. అది పెండింగులో ఉంది. అది కూడా త్వరలోనే ప్రారంభిస్తాము.

శ్రీ బి. భూపతిరావు (భూర్గంపాడు) :— ఏలేరుపాడు దాదాపు 80 కి. మీ. దూరం ఉంది. మధ్యలో ఎటువంటి ప్రయాణ సౌకర్యాలు లేవు. దానంపేట హాస్పటల్ వరంగల్‌కు 120 కి. మీ. దూరంలో ఉంది. అక్కడికి పోవాలి. ఈ హాస్పటల్స్ ఓపెన్సు తరువాత అత్యవసర సర్వీసులుగా గుర్తించాలి. ఇది ప్రజల ప్రాణాలకు సంబంధించినది. డాక్టర్ల పోస్టింగుకూడా ఆలస్యం జరుగుతున్నది. అందువల్ల ప్రజలు బాధపడుతున్నారు.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— ఈ హాస్పటల్స్‌ను తప్పకుండా ఏప్రిల్ మే నెలలో ప్రారంభిస్తాము.

శ్రీ బి. భూపతిరావు :— మంత్రిగారు ఏప్రిల్, మే నెలలో అంటున్నారు. అపుడు వర్షాలు పడి ఆ గిరిజన ఏరియాలకు పోవడానికి కూడా సౌకర్యాలు ఉండవు. మంత్రిగారు హెలికాప్టర్‌లో వెళ్లాలి. ఇవి ట్రయిబల్ ఏరియాస్ కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పుడు ప్రారంభిస్తారనేదానికి డేట్ కావాలి.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— ఏప్రిల్ మా సొంతంలోగా ప్రారంభము చేస్తాము.

శ్రీ బి. భూపతిరావు :— ఏప్రెల్‌లో ఏ తేదీనో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— ఏప్రెల్ అఖరుకల్లా చేస్తాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాత్‌నగర్) :— హాస్పటల్ నిర్మాణమై మూడు సంవత్సరాలు అయింది. డిపార్టుమెంటువారు సరెండర్ చేసే దానికన్నా మంత్రిగారే ఇనిసియేట్ చేసి, మంచినీటి వసతి కల్పించి, ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— మూడు సంవత్సరాలు కాలేదు. 1983 లో పూర్తి అయింది. సంబంధిత అధికారులకు మేము ఆదేశాలు ఇచ్చి త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తాము.

## Supply of Water to Certain Cinema Theatres in Hyderabad and Secunderabad by Government

72—

*2839 Q :— Sri Y. S. Rajashekhar Reddy, (Pullivendla :— Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) the number of A. C. Cinema theatres in Hyderabad and Secunderabad Cities ;

(b) the number of theatres among them to which water is supplied by the Government ;

(c) whether it is a fact that the City Water Works supplies 1200 litres of water per hour to the Rama Krishna theatres for 14 hours continuosly without interruption ; and

(d) if so, the reasons therefor ?

న్యాయ, మున్సిపల్ పరిపాలన శాఖామంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—

| | | |
|---|---|---|
| (ఎ) | ఎయిర్ కూల్డ్ సినిమా థియేటర్లు | 54 |
| | ఎయిర్ కండిషన్డ్ థియేటర్లు | 16 |
| | మొత్తం | 70 |

(బి) 58 సినిమా హాళ్లు

(సి) లేదండి.

(డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, రామకృష్ణా థియేటరుకు గంటకు 1200 లీటర్ల నీరు వాటర్‌వర్క్స్ సప్లయి చేస్తూందనే విషయం మాకు తెలుసు. మంత్రిగారు కాదు అంటున్నారు. తప్పు సమాచారం అందచేస్తున్నారు. రామకృష్ణా థియేటర్‌కు నీరు ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు కానీ వేరే థియేటర్లకు కూడా అంత క్వాంటిటీ సప్లయి చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— రామకృష్ణా థియేటరుకు కంటిన్యుయస్‌గా నీరు 14 గంటల పాటు ఇస్తున్నారా అంటే లేదు అన్నాను. ఏ ఏరియాకు కూడా ఆ రకంగా ఇవ్వడం లేదు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకూ ఇవ్వడం జరుగుతోంది. ఈ టైములోనే గృహ అవసరాలకు కానీ, వ్యాపార అవసరాలకు కానీ ఇవ్వడం జరుగుతుంది. ప్రత్యేకంగా రామకృష్ణా థియేటర్లకు ఇంత అని సప్లయి చేయడం అంటూ లేదు.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :— రామకృష్ణా థియేటర్లకు కాకుండా మిగతా థియేటర్లకు కూడా 1200 లీటర్ల చొప్పున ఇస్తున్నారా? రామకృష్ణా థియేటర్లకు ఇప్పుడే ఇస్తున్నారా? గతం నుంచి కూడా ఇవ్వడం జరుగుతోందా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ థియేటర్ల కంటే కూడా ఎక్కువ నీరు ఇచ్చే థియేటర్లు ఇంకా వున్నాయి. 1983 లో జనవరి తరువాత ఈ థియేటర్లకు నీరు ఎక్కువ ఇవ్వడం కాదు ఇంకా రెడ్యూస్ చేయడం జరిగింది. వాటర్ రేట్లు, ఇంకా తదితర వివరాలు కావాలంటే గౌరవ సభ్యులకు అభ్యంతరం లేకపోతే ఇవ్వగలను.

కుమారి టి. వెంకటరత్నం :— క్రొత్తగా 1983 లో ప్రత్యేకంగా ఈ థియేటర్లకు నీరు అధికంగా ఇస్తున్నారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధికం చేయడం కాదు. ఇంకా తగ్గించడమే జరిగింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నగరంలో ఉన్న స్టూడియోలకు కానీ థియేటరులకు కానీ నీరు సరఫరాచేసే విషయంలో రామకృష్ణా థియేటర్లకు జనవరి 1983 తరువాత ఏమైనా అధిక ప్రాధాన్యత ఇవ్వబడిందా ? అన్నిటికి ఒకే రకంగా ఇస్తున్నారా ? 1200 లీటర్లు 14 గంటలపాటు నిరంతరాయంగా ఇస్తున్నారనే అభియోగం ఉంది. ఇంత మొత్తం నీరు అందచేయబడే థియేటర్లు ఇంకా ఉన్నాయా ? ఇంకా ఎక్కువ నీరు ఏటి కయినా ఇస్తున్నారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— 1983 జనవరి తరువాత అంతకు ముందు ఇచ్చిన దానికంటే తక్కువే ఇవ్వడం జరుగుతోంది. ఇంతకంటే ఎక్కువ నీరు ఇస్తున్న థియేటర్లు కూడా ఉన్నాయి.

కుమారి కె. ప్రసూన (సనత్‌నగర్) :— అధ్యక్షా, నా ప్రశ్నకు ఆన్సర్ వచ్చింది. దాని గురించి కాదు. మీరు నా మీద వివక్షత చూపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— నాకు అదేమీ లేదు. ఎవరు ముందు చేయిచూపిస్తే వారికి అవకాశం ఇస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారు మూడవ ప్రశ్నలో గల నిరంతరాయంగా 14 గంటల నీటి సరఫరా అనే దానికి లేదుఅని జవాబు చెప్పారు. అనుబంధ ప్రశ్నకు 1983 తరువాత అన్నిటికీ కూడా తగ్గించడం జరిగిందని జవాబు చెప్పారు. ఏమైనా కాపీ, మిగతా థియేటర్లతో పోలిస్తే, ఈ రామకృష్ణా థియేటర్‌కు తగ్గించడం అనేది తక్కువగా ఉంది. మిగతా వాటికి ఎక్కువ మొత్తంలో నీటి సరఫరా తగ్గించారు. వాస్తవమా ? ఆ వివరాలు సభకు ఇస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— అన్ని థియేటర్లకూ ఒకేరేటు ప్రకారం తగ్గించడం జరిగింది. ఆ డిటైల్స్ ఇవ్వడానికి అభ్యంతరంలేదు.

### Establishment of a Bench of Supreme Court in A. P.

73—

*3959 Q.— Sarvasri M. Venkaiah (Udayagiri), and Vasanta Nageswara Rao :— Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) whether any proposal has been sent to the centre to establish a bench of Supreme Court in Andhra Pradesh ; and

(b) if so, the efforts made in that Direction ?

శ్రీ వై. రామకృష్ణుడు :— (ఎ) అవునండీ.

(బి) దక్షిణాదిలో ముఖ్యంగా హైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచిని ఏర్పాటుచేయడానికై కేంద్రప్రభుత్వాన్ని కోరవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 22-9-78 తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఒక అనధికార తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది. సుప్రీంకోర్టు బెంచిని హైదరాబాదులో ఏర్పాటు చేయడానికి గల అనుకూలతను గురించి వివరిస్తూ రాష్ట్రప్రభుత్వం భారత ప్రధాన న్యాయమూర్తికి 1981 సెప్టెంబరులో ఒక లేఖ వ్రాసింది. ఇందుకు అవసరమైన సౌకర్యాలు అన్నిటినీ కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం తన సంసిద్ధతను తెలియజేసింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఢిల్లీలో ఉన్న సుప్రీంకోర్టుకు వెళ్ళడానికి దక్షిణాదిరాష్ట్రాల వారికి ఇబ్బంది కనుక హైదరాబాదులో సుప్రీంకోర్టు బెంచీని పెట్టడానికి గాను ఆనాటి న్యాయశాఖమంత్రి శివశంకర్ గారు ఏమైనా ఆదేశాలిచ్చారా? అయితే యిప్పటివరకూ పెట్టకపోవడానికి కారణాలు ఏమిటి? మన రాష్ట్రంలో కాకుండా తమిళనాడులో పెట్టడానికి ఆ ప్రభుత్వంవారు ఉచితాలు ఇస్తామని చెప్పడంవల్ల యీ బెంచీని అక్కడ పెట్టడానికి కేంద్రప్రభుత్వం యోచిస్తున్నట్లుగా సమాచారం యేదయినా ఉందా? వెంటనే హైదరాబాదులోనే ఈ బెంచీని పెట్టడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— తమిళనాడులో సుప్రీంకోర్టు బెంచీ పెట్టేవిషయం మాకు తెలియదు. ఇంతకుముందు 78, 81 సంవత్సరాలలో మన హైదరాబాదులో ఈ బెంచీ పెట్టే విషయంలో రికమెండ్ చేయడం జరిగింది. అయినప్పటికీ సెంట్రల్ గవర్నమెంటునుంచి కానీ, సుప్రీంకోర్టునుంచి కానీ రిప్లయి రాలేదు. ఇందుకుగాను ప్రభుత్వం గట్టి చర్య తీసుకోగలదని మనవి చేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— హైదరాబాదులో యీ బెంచీని పెట్టరు అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ వై. రామకృష్ణుడు :— అటువంటి సమాచారం ప్రభుత్వదృష్టికి రాలేదు. ఇక్కడే పెట్టడానికి ప్రభుత్వం కూడా గట్టి ప్రయత్నం చేయగలదు.

9-00 a.m. కుమారి కె. ప్రసూన :— దక్షిణాది రాష్ట్రాలలో యీ సుప్రీంకోర్టు బెంచిని ఏర్పాటు చేయాలనేటటువంటి ప్రతిపాదన, ఆనాటి న్యాయశాఖామంత్రిగా ఉన్న శివశంకర్ గారు, మీరు ఏమాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్పీడ్అప్ చేయడం లేదు. తొందరగా ఇక్కడ భవన సదుపాయం సమకూర్చుకుంటే మేము తొందరగా ఏర్పాటు చేస్తామని ఆరోజు ఇక్కడ న్యాయశాఖామంత్రిగా ఉన్న అయ్యపురెడ్డిగారిని అడిగారు. కానీ ఆ తరువాత కొన్ని వార్తాపత్రికలలో ఇది ఏమాత్రం కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం జరగబోవడం లేదనే వార్తను చూడడం జరిగింది. దానితోపాటు ఒక కమిటీని కూడా వేశామన్నారు. జాప్యం జరగడానికి కారణం ఏమిటి? ఇకవేళ కేంద్రప్రభుత్వం కనుక

ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వకుండా ఉండే పథకాలు ఏమయినా జరిగితే దానికి రాష్ట్రప్రభుత్వం ఈ సుప్రీంకోర్టు బెంచీని ఇక్కడే వుండే ఏర్పాటు చేయడంకోసం ఏమైనా ప్రతిపాదనలు చేస్తున్నారా ? అడ్మినిస్ట్రేషన్ బిల్డింగుకోసం ఓల్డు సాలార్‌జంగ్ మ్యూజియము ఇస్తామని చెప్పి ఈ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించిందా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— అంతకుముందు కూడా ఆన్సర్ చెప్పడం జరిగింది. దీనిని తరచుగా సెంట్రల్ గవర్నమెంటువారికి, ఛీఫ్ జస్టిస్ ఆఫ్ సుప్రీంకోర్టు వారికి రిమైండ్ చేయడం జరుగుతున్నది. అయితే ఇక్కడ పెట్టము. వేరేచోట పెడతాము అనే క్లియర్ ఆన్సర్ రావడంలేదు. సుప్రీంకోర్టు బెంచి హైదరాబాదులో పెట్టడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ప్రయత్నం కూడా చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు) :— అధ్యక్షా, సుప్రీంకోర్టు బెంచి మా రాష్ట్రానికి కావాలి అంటే మా రాష్ట్రానికి కావాలని అన్ని రాష్ట్రాలవారు ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఈ తమిళనాడు గవర్నమెంటువారు మరికాస్త ముందుకు వెళ్ళి మేము దానికి కావలసిన సదుపాయాలు చేస్తామని ఇన్‌సెంటివ్స్ సెంట్రల్ గవర్నమెంటుకు చూపించారు. అట్లాగే మనంకూడా ప్రయత్నం చేశామా అంటే రాసాము. రిమైండు చేసాము అంటున్నారు. కానీ అలాకాకుండా ప్రత్యేకమైన ప్రయత్నాలు, తమిళనాడు చేస్తున్న ఆఫర్స్ మనంకూడా ఏమైనా చేసామా ? ఇందుకు ఈ బిల్డింగ్ ఇస్తాము, మేము ఈ సదుపాయాలు చేస్తాము అనే సూచన ఏమన్నా చేసారా ? కేవలం కాగితాలమీద కాకుండా, చాలా సారులు మంత్రిగారు ఢిల్లీ వెళుతుంటారు మరి అక్కడ సుప్రీంకోర్టు జడ్జిగారిని గానీ, ఇతర అధికారులను గానీ కలిపి ప్రత్యేకమైన ప్రయత్నాలు చేసారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇంతకుముందు ఆన్సరులోనే చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు బెంచి పెట్టడానికి కావలసిన సదుపాయాలను కూడా సమకూర్చుకుంటామని వాళ్ళకు తెలియజేయడం జరిగింది. సెంట్రల్‌గా మినిస్టరుగారిని గానీ మరి ఎవరినీగాని ఇంతవరకు పర్సనల్‌గా కలవలేదు. ఇకముందు తప్పకుండా కలిసి ప్రయత్నాలు చేస్తాము.

కుమారి టి. వెంకటరత్నం :— అధ్యక్షా, ఇంతకుముందు గత కాంగ్రెసు ప్రభుత్వం హయాములో మరి ఇప్పుడుకూడా అదే అధికారులు ఉన్నందువల్ల సుప్రీం కోర్టు బెంచి పెడుతున్నామని లేకపోతే అప్పటి కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ శివశంకర్ గారి పేరుకోసమని ఆయన ఇదే రాష్ట్రానికి చెందినవారు కనుక పెడదామని కూడ ఆలోచన ఉండేది. మరి ఇప్పుడు వేరే పార్టీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వేరే అధికారులు వస్తున్నందుకు ఈ ప్రతిపాదన ఏమైనా విరమించుకున్నారా? అలాజరిగితే మరి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఈ సంవత్సరకాలంలో ఎటువంటి ప్రయత్నం చేసారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :— గవర్నమెంటు సుప్రీంకోర్టు బెంచి పెట్టడానికి ప్రయత్నాలు చేసింది. ఒక నెలరోజుల క్రితం ఈ పరిష్కారానికి బార్ అసోసియేషన్ ద్వారా రిజల్యూషను పాస్‌చేసి పంపించడం జరిగింది, దాన్నికూడా దృష్టిలో పెట్టుకుని ఈ సెంట్రల్ గవర్నమెంటుకు రిప్రజెంటు చేయడం కూడా జరిగింది.

## Irregularites in Registrars Office Warangal

75—

*2607-(X) Q-Smt. G. Sumana (Payaka raopet), Sarvasri K. V. Ratnam (Chintala Palli). C.S. Reddy (Kothapeta), R. Satyanarayana (Madugula), S. Sreenivasulu (Kodur), and A. J. V, B Maheshwara Rao (Allavaram) :— Will the Minister for Revenue bs pleased to state :

(a) whether it is a fact that nearly two lakhs rupees worth stamps racketeering comitted in the Registrar's Office, Warangal;

(b) the number of I.A.S. Officers in the Registration & Stamps department in our state;

(c) whether the irregulatities committed in this department have come to the notice of the Government;

(d) if so, the action taken?

రెవిన్యూ శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ (ఎ) అవునండి.

(బి) ఎవరూ లేరు.

(సి) అవునండి.

(డి) దర్యాప్తు జరిపే నిమిత్తం ఆ కేసును పోలీసువారికు అప్పగించడం జరిగింది.

శ్రీమతి జి. సుమన :— అధ్యక్షా, ఇప్పుడు స్టాంపుల కుంభకోణంలో రు, 20 లక్షలో ఎంతో వుంది. మరి దీనిలో అయిదుగురు సబ్ రిజిస్ట్రార్లను సస్పెండు చేసిన మాట వాస్తవమేనా? సస్పెండు చేసినప్పటికి నేర పరిశోధన విభాగంలో వున్నప్పటికీ మళ్ళీ వారిని పదవులలోనికి చేర్చుకున్నారు. అది నిజమేనా? రెండవది ఇప్పుడు దాదాపు రు. 70 కోట్లు ఆదాయం వస్తున్న మన ప్రభుత్వానికి ఈ స్టాంప్స్ వీటి ద్వారా మరి ఒక ఐ. ఏ. ఎస్. అధికారిని కూడా నియమించక పోవడానికి కారణం ఏమిటి? ఇప్పుడు ప్రస్తుతం ప్రమోషన్ మీద వచ్చిన ఐ. జి. అధికారంలో ఉన్నాయని దాదాపు 8 సంవత్సరాలనుంచి అదే శాఖలో పనిచేస్తున్నారు. ఇలాంటి చరిత్ర ఎప్పుడైనా మన రాష్ట్రంలో ఉన్నదా? మరి మూడవది. అవినీతి ఆరోపణలు వస్తే తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఇప్పుడు సామాన్య ప్రజానీకానికి ఒక వేయి రూపాయల స్టాంప్స్ డ్యూటీ చేసుకుంటే దానికి సరిసమానంగా ఇంకొక వేయి రూపాయలు కట్టి అక్కడ ఇస్తే కానీ ఆఫీసులో రిజిస్ట్రేషను చేయడం జరగడం లేదు, మరి దీని విషయమై మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు ఒక క్లర్కుతో సహా ఇంకా నలుగురిని సబ్ రిజిస్ట్రార్‌లను, 5 మందిని సస్పెండు చేయడం మాట వాస్తవమే. వారిని సస్పెండు చేసిన తరువాత పూర్వాపరాలు విచారించి, ప్రధాన నిందితుడిని షరాఫ్‌గా ఉన్నటువంటి ఈ క్లర్కుపైన పోలీసువారు కేసు పెట్టడం మిగతావారిని వదలివేయడం జరిగింది,

శ్రీ పి. చంద్రశేఖర్ :— అధ్యక్షా, ఈ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో స్టాంపులు పెట్టడం, తరువాత వాటి ద్వారానే అమ్మడం జరపడం అంతకుముందు చాలాసార్లు కుంభకోణాలు జరగడం జరిగింది. ఇలాంటివి నిరోధించడానికి, దానిమీద వేరే సూపర్‌విజన్ కోసం కలెక్టరుగారిని గానీ, అక్కడి ఉన్న ఆర్. డి. ఓ. గారిని కానీ, అప్పుడప్పుడు చెక్‌చేస్తే ఇలాటివి జరగకుండా ఉండడానికి వీలవుతుంది. అలాంటి ఆలోచన ఏమైనా ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, కొన్ని మార్పులు చేయాలి. అవన్నీ కూడా చట్టపరమైన మార్పులు చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :— ఇది వరంగల్లు జిల్లాలో రిజిస్ట్రారు ఆఫీసులో జరిగిన వ్యవహారం ఇది ఏ రోజుకారోజు సేల్‌చేసిన సొమ్మును మరి నెక్స్టుడే బ్యాంకులో రెమిట్ చేయాలి. అది జరగకుండా క్లర్కు మేనేజ్‌చేసిన విషయం అక్కడ ఉన్నది. దానికి ఈ రిజిస్ట్రార్ స్టాంప్స్ నుంచి ఇక్కడి ఆఫీసునుంచి దానిలోపల ఏమైనా ఆడిట్ చేసిన విషయం వాస్తవమేనా? దానిలో రు. 2 లక్షలు కంటే ఎక్కువ సొమ్ము కాజేయబడింది అన్నది వాస్తవమేనా? ఇకముందు ఏ విధమైన చర్య అవిధంగా జరగకుండా ఉంచటానికి ప్రభుత్వం తీసుకున్నది?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు అడిగిన ప్రశ్న అర్థంకాలేదు. మళ్ళీ చెప్పమనండి.

శ్రీ బి. సమ్మయ్య:—అక్కడ రు. 2 లక్షలకంటే పైనే సొమ్ము కాజేయబడ్డది. అక్కడ ఉన్న క్లర్కు స్టాంప్స్ రిజిస్ట్రేషనులో కుంభకోణం చేయబడినవిషయం ఇక్కడి నుంచి స్టాంపు ఆఫీసునుంచి కొంతమంది ఆడిటర్సును పంపించి దానిని ఆడిట్ చేయించారా? తరువాత అంత మొత్తం మిస్ అప్రాప్రియేషను జరిగిందనేటటువంటి విషయము తెలుసా? దానికి మరి ఇకముందు అ విధంగా జరగకుండా ఉండడానికి ప్రభుత్వము తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, రు. 2,37,[illegible] దుర్వినియోగం జరిగింది? ద్రవ్యాపహరణం జరిగిన దానిని దుస్తియాము. ఇకముందు ఇలా [illegible] ఉండడానికి అవసరమైన చర్యలు తీసుకోబడుతున్నాయి. [illegible] [illegible] వేరష్టులను [illegible] పరంగా [illegible]ంచాలి. అని చెప్పి [illegible] [illegible] జరిగింది. వారుకూడా విచారణ [illegible] [illegible] [illegible] [illegible]

కోర్టులద్వారా వీరికి విచారణ జరిపి మరి వారిని శాసనపరంగా ఎలా శిక్షించాలో అలా శిక్షించడం కూడా జరుగుతుంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— అధ్యక్షా, గుట్టను తవ్వి ఎలుకను పట్టినట్లుగా సబ్ రిజిస్ట్రార్లను పక్కకు నెట్టివేసి కేవలం క్లర్కును ప్రధాన నిందుతుడుగా చూపించే ప్రయత్నం జరిగినట్లుగా మాకు స్పష్టమయింది. ఎవరి ద్వారా దర్యాప్తు చేసినందువల్ల ఈ క్లర్కు ప్రధాన నిందుతుడని తెలిసినది. పోలీసు శాఖకు మీరు ఎప్పుడు అప్పచెప్పారు ? పోలీసుశాఖ విచారణ ఏదశలో ఉంది?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడు మనవిచేసాను. విచారణ వరంగల్లు జిల్లా రిజిస్ట్రారుగారు చేసారు. ఐ. జి. ఆఫ్ స్టాంప్సు అండ్ రిజిస్ట్రేషను వారుకూడా చేశారు. వారి ఆర్డరును అనుసరించి ఇతర అధికారులు కూడా చేశారు. వారు ఇంకా నేర పరిశోధన నుంచి విముక్తులు కాలేదు. వీరిపైన సూపర్‌విజన్ కంట్రోలు బాధ్యత ఏదయితే పేరుపేరుగా ఉన్నాయో అవి పరిశీలించడానికి డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేయాలని వస్తే అదికూడా ఇవ్వడం జరిగింది. పోలీసు ఎంక్వయిరీ పూర్తి అయినది, వారు రిపోర్టు ఇప్పుడు అందజేసారు.

శ్రీ కె. వి. రత్నం :— వారు రూ. 2,37,000 ల పైచిలుకు తినివేసినట్లుగా మంత్రిగారు ఒప్పుకున్నారు. ఎన్‌క్వయిరీకి పోలీసువారిని పెట్టడం, ఆ డిపార్టుమెంటును పెట్టడం, ఈ డిపార్టుమెంటును పెట్టడం, అవుతుందని చెప్పడం జరుగుతోంది. ఎన్ని సంవత్సరాలలో, ఎన్ని నెలలలో అవుతుంది ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— దేశంలో తప్పు చేసిన వాడిని శిక్షించడానికి వున్న శాసనాన్ని ప్రయోగించాము. ఇంక దేశంలో ఇంత కంటే వేరే శాసనాలు లేవు.

శ్రీ ఎ. జె. వి. బి. మహేశ్వరరావు :— సొమ్ము ఏమైనా రికవరీ చేయడం జరిగిందా ? సొమ్ము రికవరీచేస్తే అది ఎక్కడ వున్నది ? ప్రభుత్వానికి చెందిందా, లేక పోతే కోర్టులో వుందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కె. సూర్యప్రకాష్‌రావు, షరాఫ్ అనే అతనిని జూనియర్ అసిస్టెంటుగా ప్రమోట్ చేశారు. అతడు దీనికి బాధ్యుడని విచారణలో తేల్చారు. కేసు పెట్టారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఇందులో రెండున్నర లక్షల కుంభకోణం జరిగిందన్నారు. రు. 2 1/2 లక్షలు తినడమంటే ఒక రోజుతో, ఒకరితో జరిగేవవి కాదు. అసలు ఈ దుర్వినియోగం ఎప్పుడు ప్రారంభమయింది. వాళ్లమీద ఎన్‌క్వయిరీ పెట్టాము, ఫలానా వాళ్ళ మీద ప్రూవ్ అయిందన్నారు. మరి ఆ డబ్బు ఒకరి దగ్గరి నుంచి కాపీ, వలుగురు దగ్గర నుంచి కాపీ [illegible]కోడానికి తిరిగి ప్రయత్నాలు జరుగుతున్నాయా ? 'పి'కి సమాధానంగా ఈ శా[illegible] జరి[illegible] [illegible]క్రమాలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవి అన్నారు. ఈ అక్రమాలు ఏమిటి ? అవి [illegible]కు సంబంధించినవి కావా ? ఏవేవి మన దృష్టికి వచ్చినవి ? ఏమి చర్య తీసుకుంటున్నా[illegible] ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 26-7-1982 నాడు వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ తన ఆఫీసులోని స్టాంప్ కౌంటర్ తనిఖీ చేసినప్పుడు బైట పడింది. అప్పుడే వారు పోలీసులకు రిపోర్టు యివ్వడం, పై అధికారికి తెలియపరచడం, మిగతా చర్యలన్నీ తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ధనాపహరణ ఎప్పటినుంచి జరుగుతున్నది? 1982 లో కనుగొన్నామన్నారు. ఎంతకాలం నుంచి జరుగుతున్నది?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఎప్పటినుంచి, ఎంత కాలం నుంచి జరుగుతున్నదో వివరాలు నాదగ్గరలేవు. కానీ ఇది 26-7-82 నాడు జిల్లా ఆఫీసర్ సమక్షంలో కనుగొని అప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరిగింది.

కుమారి టి. వెంకటరత్నం :— ఈ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు కుంభకోణం గురించి, ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి సెషన్‌లోనే నేను అడగడం సంభవించింది. రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో ఒక సపరేట్ నిఘా విభాగం వుందన్నారు. అసలు ఈ అసెంబ్లీలో రెయిజ్ చేసేంతవరకు ఇటువంటి విభాగం ఒకటి వుందని కూడా ఎవరికి తెలియదు. ఇప్పుడు పోలీసులు ఎట్లా రంగంలోకి వచ్చారు? ఈ నిఘా విభాగం ఏమైనా కేసులను పట్టుకుందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ శాఖకు సంబంధించిన నిఘా విభాగం ఏమీ లేదు.

కుమారి కె. వెంకటరత్నం :— నేను 1983 లో ఫస్ట్ సెషన్ అసెంబ్లీలో ఈ పాయింట్ రెయిజ్ చేశాను. తరువాత ఆ విజిలెన్స్ ఆఫీసర్, రీజనల్ ఆఫీస్ విశాఖ పట్టణంలో వుంది. The Vigilance Officer from the Regional Office came to me personally. విజిలెన్స్ సెల్ వుందని, ఏమయినా కంప్లయింట్ వుంటే తెలుపమన్నారు. మరి ఇప్పుడేమో లేదంటున్నారు. Because he came to me personally.

Mr. Speaker :— When the Minister says that there is no Vigilance Officer, do you think that you are more authenticated?

Kum. T. Venkataratnam :— Sir, of course, when the Officer came to me – do you think that he is a fake Officer?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ కేసులో నిఘా విభాగం వారికి సంబంధం లేదు. ఎవరు పట్టుకోలేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— 'సి' కి సమాధానం చెబుతూ ఈ డిపార్టుమెంట్ లో జరిగేటటువంటి అక్రమాలు మా దృష్టికి వచ్చినాయని చెబుతున్నారు. ఆ అక్రమాలు ఏమిటి? దానిమీద తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నా దృష్టికి వచ్చిన విషయాలు ఇంచుమించు గౌరవ సభ్యుల దృష్టికి కూడా వచ్చినవి. పత్రికలలో కూడా వచ్చినవి. అనేక కార్యాలయాలలో అక్కడక్కడ ఇలాంటి దుర్వినియోగాలు జరిగాయనీ, కొంత మందిని ట్రాప్ చేయడం, వారిని పోలీసులకు అప్పగించడం జరిగినవి. ఇది జరిగిన తరువాతనే ప్రభుత్వ స్థాయిలో పరిశీలించి వ్యవస్థపరమైన మార్పులను ఏమైనా తెచ్చి దానిని అరికడితే బాగుంటుందన్న విషయాన్ని గురించి చాలా తీవ్రంగా పరిశీలన జరుగుతున్నది. కొద్ది కాలంలోనే ఇవి అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య (వుయ్యూరు) :— ఈ డిపార్టుమెంట్ అంతా కరప్షన్ చార్జెస్‌తో నిండిపోయింది. ఈ స్టేట్‌లో ప్రతి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌లో కూడా ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసర్‌ను నియమించడం అనే విషయం మంత్రిగారికి తెలుసు. ఈ డిపార్టుమెంట్‌కు కూడా ఒక కాంపిటెంట్ ఐ. ఎ. ఎస్. అధికారిని కానీ, ఐ. పి. ఎస్. అధికారిని కానీ నియమించేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి వుందా? లేదా ఇంకా వేరే విధంగా విజిలెన్స్ డిపార్టుమెంట్ అనే దానికి పవర్స్ ఇచ్చి దీనిని సామూలాగ్రంగా కరప్షన్ రూపుమాపే పద్ధతి ఏమైనా ఆలోచిస్తున్నదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఐ. ఎ. ఎస్. అధికారిని నియమించే ఆలోచన ఏమి లేదు, కానీ ఇప్పుడున్నటువంటి భూమిశిస్తు, కమీషనర్ ఆధ్వర్యంలో వుంచి దీని అజమాయిషీ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో. రెవిన్యూ డివిజనల్ ఆధీనంలో డివిజనల్ స్థాయిలో పెడితే బాగుంటుందన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఆ పరిశీలన పూర్తి అయిన తరువాత అవసరమైన నిర్ణయాలు తీసుకుంటాము.

## Surplus Lands acquired under Land Ceiling act in Srikakulam District

76—

*2608-(P) Q.— Sri T. Seetharam (Amadalavalasa), Kum. T. Venkataratnam, Sri K. Yerranna Naidu (Harichandrapuram) :— Will the Minister for Revenue be pleased to state :

(a) The surplus land acquired under the land ceiling Act proposed by the Government in Srikakulam District ;

(b) the extent of lands acquired under the Act in anasthaam, Amadalavalasa, Palasa, taluk of this district ;

(c) whether it is a fact that some landlords of this taluk escaped from the perview of this Act ;

(d) whether the Government are having the particulars of the lands owned the landlords Sri Gorle.Sriramulu Naidu, S. Boddipalli Raja Gopala Rao, Venkata Rao Chowdary, Parasuram Chowdary ;

(e) If so, whether the particulars will be furnished to the house ;

(f) whether there is any proposal with the Government to conduct resurvey of those lands, in case they are escaped ; and

(g) if so, by what time the resurvey will be conducted ?

రెవిన్యూశాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ :— (ఎ) 4451.00 ఎకరాలు.

(బి) 525.25 1/2 ఎకరాలు.

(సి) పై తాలూకాలలో ఇంతవరకు అట్టి కేసులు వున్నట్లు నివేదించడం జరుగలేదు.

(డి) అవునండి.

(ఇ) వివరణ సభాసమక్షంలో వుంచడమయింది.

(ఎఫ్) వారు గుప్తంగా వుంచినట్లు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్లయితే అవసరమైన దర్యాప్తులు జరిపించడమౌతుంది.

(జి) అలా తప్పించుకున్నట్లు రుజువు అయి. రీసర్వే అవసరం అయితే తక్షణమే చెప్పడం జరుగుతుంది.

To answer (e)

1. Gorle Sreeramulu Naidu :

| | Wet | Dry |
|---|---|---|
| Kotapalem Village<br>Ranasthalam taluk | | |
| S. No. 238/P | 10.61 | — |
| 221/1 | — | 20.00 |
| 234 | — | 6.05 |
| 264/1 | — | 2.13 |
| 229/1 | — | 1.88 |
| | 10.61 | 30.06 |

2. Boddepall Rajagopala Rao :

| | |
|---|---|
| Kasimvalasapeta S. No. 79/2 | 0.03 |
| 79/4 | 0.01 |
| 79/6 | 0.03 |
| 79/7 | 0.04 |
| 78/1 | 0.03 |
| 79/5 | 0.09 |
| 79/8 | 0.02 |
| 78/7 | 0.03 |

| | | | |
|---|---|---|---|
| Akkivalasa | 154/1 | | 0.37 |
| | 155/1 | | 0.61 |
| | 161/10 | 0.05 | — |
| | 155/1 | 0.07 | — |
| Ramachandrapuram | 49 | — | 5.94 |
| | 51 | — | 6.33 |
| | 39/2 | — | 0.21 |
| | 126/2B | 0.20 | — |
| | 126/3 | 0.46 | — |
| | 48/2 | 1.19 | — |
| | 38/3 | 0.24 | — |
| | 38/4 | 0.20 | — |
| | 48/1 | 0.14 | — |
| | Total : | 2.65 | 13.74 |

3. Sri Duvvada Nandesam Chowdary (died), Venkatrama Chowdary, Parasuram Chowdary :

Palasa Taluk, formerly Tekkali Taluk :

| | Wet | Dry | Coconut | Total |
|---|---|---|---|---|
| 1. Kambrigam | 233.75 | 97.25 | 0.45 | 331.45 |
| 2. Veeraramachandra-puram | — | 0.26 | — | 0.26 |
| 3. Edurapalli | 1.94 | — | — | 1.94 |
| | — | 3.75 | — | 1.94 |
| 4. Parasamba | — | 5.59 | — | 5.59 |
| 5. Kesipuram | — | 34.45 | — | 34.45 |
| 6. Jagannadhapuram | — | 1.12 | — | 1.12 |
| | 3.24 | — | — | 3.24 |
| 7. Rajagopalapurm | — | 3.87 | — | 3.87 |
| | 238.93 | 146.29 | 0.45 | 385.6[illegible] |
| Pathapatnam Taluk : Murukuntibadra | 107.84 | 78.84 | — | 186.68 |
| | 346.77 | 225.13 | 0.45 | 572.35 |

Self acquired by Sri Duvvada Nandesam Chowdary :

| | Wet | Dry | Total |
|---|---|---|---|
| Tekkali Taluk | 0.93 | — | 0.93 |
| Udayapuram | — | 3.61 | 3.61 |
| Gullapadu | — | 4.66 | 4.66 |
| Pathapatnam Taluk : | | | |
| Murukuntibhadra | — | 1.00 | 1.00 |
| | 0.93 | 9.27 | 10.20 |

As tenant Tekkali Taluk :

| | Wet | Dry | Total |
|---|---|---|---|
| 1. Rajagopalapuram | — | 6.88 | 6.88 |
| 2. Pandasasanam | — | 1.44 | 1.44 |
| 3. Bhrahmanatharla | 6.28 | — | 6.28 |
| | 6.28 | 8.32 | 14.60 |

శ్రీ టి. సీతారాం :— సికి సమాధానమిస్తూ లాండ్ సీలింగ్ చట్టం పరిధిలో నుంచి ఎవరూ తప్పించుకొనలేదని చెప్పారు. అది వాస్తవం కాదు. ఇవాల్టికి శ్రీకాకుళం జిల్లా రణస్థలం, ఆముదాలవలస, పలాసా తాలూకాలలో వెంకటరావుచౌదరి, పరశురాం చౌదరి వంటి పేరు పొందిన భూస్వాములకు శ్రామిక వర్గానికి జరుగుతున్న పోరాటం గురించి తెలుసు. కాని లేదనిచెప్పడంలో వాస్తవంలేదు. వెంకటరావుచౌదరి, పరశురాం చౌదరి ఆసాములకు కొన్ని వందల ఎకరాలు వున్నాయి. వాటిని ప్రభుత్వం సర్వే చేయించాలి. కనీసం లాండ్ టాక్స్ కూడ కట్టించలేని పరిస్థితిలో వున్నారు. ఇంత వరకు లాండ్ సర్వే జరగలేదు. జరిపిస్తారా? లాండ్ టాక్స్ కట్టలేదు. దానికి సంబంధించిన వివరాలు వుంటే సభకు అందచేస్తారా? బినామీ ట్రాన్సాక్షన్స్ పేరుతో గొర్లె శ్రీరాములునాయుడుగారికి 1200 ఎకరాలు భూమి వుంది. దానిపైన దర్యాప్తు జరిపించటానికి నిర్ణయిస్తారా? రాజగోపాలరావుగారు రాఘచంద్రాపురం గ్రామములో వారికి ఎదురు తిరిగిన అమాయక రైతులను పిలిపించి హెరాస్ చేసిన పరిస్థితిని ఋజువు చేయడానికి సిద్ధముగా వున్నాం. వీటిపైన ప్రత్యేకముగా దర్యాప్తు జరిపించి ఆ భూమిని అక్కడున్న రైతులకు అప్పగించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు కోరిన విధంగా సమాచారం సభా సమక్షములో వుంచడమైంది. సికి జవాబులేదు అని అనడం లేదు. అలాంటి సమాచారం ప్రభుత్వానికి అందలేదన్నాను. వారి దృష్టిలో కాని, మరొక సభ్యుల దృష్టిలో కాని అటువంటి సమాచారం వుంటే, నాకు అందచేస్తే అవసరమైన చర్యలు తీసుకొని చేయవలసిన విచారణ చేయిస్తాను.

శ్రీ టి. సీతారాం :— ఈ ప్రశ్న వేసి 4, 5 నెలలు కావస్తున్నది. గతసారి ఈ ప్రశ్న వేశాను. ఆ రోజున వివరాలు వారికి రాలేదని వ్రాత పూర్వకముగా చెప్పడం

వల్ల రెయిజ్ చేయలేదు. ఇప్పుడు కూడా వివరాలు అందలేదని చెప్పడంలో అంతర్యము ఏమిటి? సంబంధిత అధికారులు మంత్రిగారిని మిస్‌లీడ్ చేస్తున్నారని నా అభిప్రాయం అలాంటిది ఎందుకు జరుగుతున్నది? కఠినమైన చర్యలను తీసుకొనడానికి సిద్ధముగా వున్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ప్రత్యేకముగా వున్నాముకాని ఈ చట్టం పరిధిలోకి రాకుండా ఈ తాలూకాలోని కొంతమంది భూస్వాములు తప్పించుకొన్న విషయం వాస్తవమేనా అని సి ప్రశ్నలో అడిగారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదన్నాను. ఆ ఇన్ఫర్మేషన్‌ని వారు అంతచేస్తే యిదివరకు ట్రిబ్యునల్ విచారించకపోయివుంటే తప్పని సరిగా శాసన పరముగా అవసరమైన చర్య తీసుకొంటాము.

కుమారి టి. వెంకటరత్నం :— ఇంతకు ముందు ఈ సభలో ప్రశ్నలో పేర్కొన్న వ్యక్తులమీద ఆరోపణలు చేయడం జరిగింది. గొర్లె శ్రీరాములునాయుడు గారు ఎం. ఎల్. సి.గా మంత్రిగా, జిల్లా పరిషత్తు చైర్మన్‌గా అనేక పదవులను అధిష్టించారు. బినామీ పేరుతో వారికి కొన్ని వందలు ఎకరాలు వున్నమాట వాస్తవం అని ఇక్కడ ఆరోపణ చేస్తున్నాం. వ్రాత పూర్వకముగా కూడ యివ్వడానికి సిద్ధముగా వున్నాం. ఇక్కడ చేస్తున్న ఆరోపణ దృష్ట్యా రిసర్వే చేయించి విచారణ చేయిస్తారా? కంబ్రిగాం భూస్వామి చౌదరిగారి వ్యవహారంలో 2, 3 సంవత్సరాల క్రితం ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించడం జరిగింది. అప్పుడు శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగావున్న గిర్‌గ్లానిగారు చట్టపరమైన చర్యలను తీసుకొంటున్నప్పుడు అధికారములోవున్న పెద్దల ద్వారా ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయన్స్ చేసి కలెక్టరు చర్య తీసుకొనకుండా అడ్డుపడడం జరిగింది. ఈ వార్త కూడ పత్రికలో వచ్చింది. ఈమధ్య కూడ వారు వచ్చి మాకు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన మీకు ప్రత్యేకముగా చెప్పనక్కర్లేదు. వీటన్నింటిపైన మంత్రిగారు సమగ్రమైన దర్యాప్తు జరిపిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— తప్పక జరిపిస్తాను. గౌరవసభ్యులు ఏదైతే అదనపు సమాచారం యిస్తున్నారో అది కూడ మాకు అంతచేస్తే ఉపయోగంగా వుంటుంది.

కుమారి టి. వెంకటరత్నం :— కంబ్రిగాం చౌదరిగారి గురించి ముఖ్యమంత్రి గారు అక్కడకు పర్యటనకు వచ్చినపుడు స్వయముగా పిటిషన్ యివ్వడం జరిగింది. అది వచ్చినదా? దానిపైన ఏమి విచారణ చేయించారు? గిర్‌గ్లానిగారు కలెక్టరుగా వున్నపుడు పంపిన రిపోర్టుపైన ఏమి చర్య తీసుకొన్నారు? ఎంక్వయిరీ ప్రారంభించారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు చెబుతున్న విషయం నాకు పాస్ ఆన్ చేయాలంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఎఫ్. జి. లలో చెబుతున్నట్లు ఒకవేళ తప్పించుకొన్నట్లు భావించితే ఆ భూములను రీసర్వే చేయించాలనే ప్రతిపాదన ఏదైనా

ప్రభుత్వానికి వున్నదా అని అడగడం జరిగింది. అయితే ఎంత కాలములో రీసర్వే చేయించబడుతుందంటే తక్షణమే అన్నారు. రీసర్వే అంటే లాండ్ సీలింగ్ చట్టములో రెవ్యూ క్రిందకు వస్తుంది. చట్టములో రెవ్యూ చేయటానికి ప్రొవిజన్ లేదు. ఆర్డినెన్స్ రూపములో అమెండ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదా? రెవ్యూ ప్రొవిజన్‌ని ఇన్‌క్లూడ్ చేస్తూ సవరణను ఎప్పుడు ప్రవేశపెడతారు? అది లేకుండా రీ సర్వే చేయడానికి అవకాశం వుందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రాష్ట్ర ప్రజలకు న్యాయము చేయటానికి, అవసరమైతే శాసనాలు చేయటానికి శాసనసభ వుంది. గౌరవ సభ్యుల సలహా, శాసనసభ అస్థిత్వం రెండూ దీనికి ఉపయోగ పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— శాసనసభా హక్కు గురించి మంత్రిగారు చెప్పవలసిన అవసరం లేదు. అందరికి తెలుసు. ఆ చట్టమును తొమ్మిదవ షెడ్యూల్‌లో ఇన్‌క్లూడ్ చేసిన విషయం తెలుసు. రెవ్యూ ప్రొవిజన్ చట్టములో లేనపుడు ఏ చట్టం క్రింద చేస్తారు? రెవ్యూ కావాలి అని చట్టములో లేకుండా చేస్తామంటే ఎట్లా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు అడ్వకేట్. శాసనాల గురించి తెలిసినవారు. ఒకవేళ ఒక భూస్వామి లాండ్ రిఫారమ్స్ చట్టం క్రింద ఎక్సెస్ లాండ్‌కి డిక్లరేషన్ యివ్వకపోతే ఏమిచేయాలనేది శాసనములోనే పొందుపరచబడింది. ఆ అధికారాన్ని ప్రభుత్వం వినియోగిస్తుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :— కోటాగొమ్మాలలో సీలింగ్ చట్టము క్రింద మిగులు భూమికి డిక్లరేషన్ యిచ్చేటప్పుడు చాలామంది భూస్వాములు తమవద్ద భూమిని కాకుండా వందల సంవత్సరాలుగా రైతుల స్వాధీనములోవున్న భూములను గురించి లెక్కలు యివ్వడం జరిగింది. సొంత భూమికి డిక్లరేషన్ యివ్వలేదు. మిగులు భూమిగా చూపించినదానికి పేదవారికి పట్టాలిస్తే సాగుచేస్తున్న రైతులు, వీరు కొట్లాడుకొనే పరిస్థితి లా అండ్ ఆర్డర్ సమస్యగా తయారైనది. భూస్వాముల సొంత భూమిని తీసుకొనడానికి చర్య తీసుకొంటారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పరిశీలిస్తాం.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి :— మాకు యిచ్చిన సమాచారం ప్రకారం శ్రీరాములు నాయుడుగారికి 10.61 ఎకరాల వెట్, 30.06 ఎకరాలు డ్రై, రాజగోపాలరావుగారికి 2.85 ఎకరాలు వెట్, 13.74 ఎకరాలు డ్రై వున్నట్లు వుంది. వీరిద్దరూ ఏ పార్టీకి చెందినవారో తెలియదుకాని వీరిద్దరూ పెద్ద భూస్వాములని అందరికి తెలుసు. స్టేటుమెంటులో చూపించినది సర్‌ప్లస్ లాండా? లేక వారి అసలు భూమియా? వెంకట్రామచౌదరి, పరశురామచౌదరి అనే వారికి వెట్ 340, డ్రై 225 మొత్తం 571 ఎకరాల భూమివుంది. ఇంత విస్తారము గల భూస్వాముల నుండి ఎంత మిగులు భూమి పొందగలరు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సమాచారం అంతా సభాపేటికమీద వుంచబడింది. 9-30 a.m.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— వారు అందచేసిన సమాచారం ఆధారంగానే నేను ఈ ఉప ప్రశ్న వేశాను. 500 ఎకరాలు వుంటే ఎంత భూమి మిగిలిందో సమాధానం చెప్పాలి కదా. రాజగోపాలరావుగారికి రెండు ఎకరాల భూమి మాత్రమే వున్నదా? మంత్రిగారివద్ద సమగ్రమైన సమాధానం లేకపోతే ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను సభ్యుల అభిప్రాయంలో ఏకీభవిస్తున్నాను సమగ్రమైన సమాచారం తెప్పించటానికి దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

### Arrest of Teachers of Elementry School in Pedada Village, Bhogapuram Taluq for offence of Untouchability

77—

*2527-(C) Q.— Sri D. Munu Swamy (Kolumur) :— Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that two teachers of Elementary School in Pedada Village of Bhogapuram Taluq were arrested for the offence of untouchability in discharging Midday-Meals-duty

(b) whether they are in Service still and what is the stage of the case registered by the Police of Bhogapuram againt him; and

(c) whether it is also a fact thaf S.P. of Police Vijayanagaram has created vigilance Committees to remove untouchability in the District ?

Minister for Education (Sri P. Ananda Gajapthi Raju) :— Yes, Sir.

(b) Yes, Sir, they have been reinstated pending final disposal of the case in the Court.

(c) No, Sir.

Sri D. Munuswamy:— I want a specific answer from the Hon. Minister. As you are aware that this Government had introduced the mid-day meals and this type of untouchability is taking place frequently. This incident came to notice six months back, Whether the Government has taken any action against those teachers ornot What is the stage? Why they have besn reinstated?

Sri P. Ananda Gajapathi Raju :— Definitely, it is a very serious matter. Untouchability is a crime according to the Constitution of India and law. Action was taken against those teachers the headmaster and the teacher. The criminal case was registered on 11-3-1983 and they were arrested on 12-3-1983 and charge-sheeted on 31-3-1983. Presently, they have been reinstated and they have joined duty. Definitely, I will take serious action against them

because it is a serious matter, We will see that either they are transferred or suspended again, That is one thing Secondly, regard ing untouchability in schools and all that, we will appoint a Commitee to go the schools and see what steps, the Government should take in this regard.

శ్రీ డి. మునుస్వామి :— మంత్రిగారిచ్చిన సమాధానం ఆశ్చర్యంగా వుంది. కేసు రిజిష్టరు చేశామన్నారు. ఇంకా విచారణలో వుందన్నారు. రిజల్ట్ రియిన్‌స్టేట్ చేశారన్నారు. అన్‌టచిబిలిటి యాక్టు క్రింద ఏమి పనిష్‌మెంట్ ఇచ్చారు?

Sri P. Ananda Gajapathi Raju :— They were charge-sheeted and the matter is lying before the First Class Magistrate, Vijayanagaram. Nevertheless. either we will suspend them or see that they are transferred. Maximum punishment will be inflicted on that for what they have done.

Sri M. Venkaiah Naidu :—Is transfer a punishment?

Mr. Speaker :— The Minister says that the case is pending before the Magistrate.

Sri M. Venkaiah Naidu :— What is the departmental action taken ?

Sri P. Ananda Gajapthi Raju :— That is why I am saying that either we will suspend themagain or we will transfer them to another place.

(Interruptions)

Let me make my submission

(Interruptions)

Mr. Speaker :— What is the action you have taken.

Sri P. Ananda Gajapthi Raju — I will take action. I would also like to bring to your kind notice that the matter is subjudice and hence departmental action becomes difficult. Nevertheless, we will take action either by suspending or transferring them.

శ్రీ బి. సమ్మయ్య :— సివిల్ ప్రొటెక్షన్స్ యాక్టు క్రింద యీ కేసు బుక్ చేసినారా? అయితే దీనిలో వైస్రిమాభేసీ కేసు ఉన్నప్పుడు సస్పెన్షన్ చేసినతరువాత కోర్టులో కేసు పెండింగులో ఉండగా రీ యిన్‌స్టేట్ చేయవలసిన అవసరం యెందుకు కలిగింది? కొందవది యీ కేసులోపల ఆనాడు ఉన్నటువంటి విజయనగరం ఎస్. పి. గారు హరిజనుడు అయివుండడంవల్ల దానిపైన యింట్రెస్టు తీసుకొని యీ కేసు బుక్ చేసినారనే నెపముతో ఆయనను అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చేసిన విషయం వాస్తవమేనా? అవి స్పష్టంగా అడిగితే మీ రెందుకు చెప్పరు?

Sri P. Ananda Gajapathi Raju :— Under the Untouchability Act a case was registered before the First Class Magistrate. Regarding the reinstatement of these two teachers, I was not aware of the

development. Now, because it has been brought to my notice definitely we will either suspend them or transfer them from that place and see......

(Interruptions)

Whatever action we taken.....

(Interruptions)

Sri B. Sammaiah :— When there is prima facie cause, they should be suspended, sir.

Mr. Speaker :— వారు సస్పెండ్ చేస్తామని చెప్పినారు కదా.

Sri P. Ananda Gajapathi Raju :— Whatever is the maximum punishment that can be inflicted on them, it will be done. About ths transfer of the Superintendent of Police, I have no knowledge. I have known it to-day. I am in the Education department and that is in the Police Department.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు (తాడికొండ) :— అస్పృశ్యత అన్నది అందరూ ఏకకంఠంతో ఖండించవలసినదే. ఇద్దరు ఉపాధ్యాయులమీద యీ నేరం మోపబడినది. తర్వాత వారిని రీ యినిస్టేట్ చేయడానికి దారితీసిన పరిస్థితులు యేమిటి ?

Sri P. Ananda Gajapathi Raju :— What these two teachers have done is a grave crime. But they have been reinstated. Even though they have been reinstated, and since it has come to my personal notice, definitely I will see that maximum punishment is inflicted on these two teachers.

## Shortage of Teachers in Primary and Upper Primary Schools in Nalgonda District

78—

*2443 Q.— Sri N. Raghava Reddy, Smt. M. Swarajyam (Tunga Turthy) :— Will the Minister for Education be pleased to state :

(a) whether representations are in receipts of the Government regarding the shortage of teachers in Primary and Upper Primary School (according to the teacher student ratio of 1 : 40) in Nalgonda District ;

(b) the steps taken by the Government to meet the requirement ; and

(c) In view of the fact that some Upper Primary Schools are running without the required number of teachers even after 3 or 4 years of their establishment, whether the teachers will be appointed immediately ?

Sri P. Ananda Gajapathi Raju :— (a) Yes, Sir.

(b) and (c) 635 Special Teachersr and 178 Special Language ʾandıts posts have been allotted to Nalgonda district for conver-.ion of Sıngle Teachers Schools ınto Plural Teacher Schools and ılso to ımprove the teachıng of Languages. Steps will be taken to neet the remaining requirements of teachers subject to availability ›f funds.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కడుపులో నొప్పి వచ్చిందంటే కళ్లలో మందు వేసి నట్లుగా ఉంది. ఇప్పుడు నేను అడిగింది అప్పర్ ప్రైమరీ స్కూలుకు, ప్రైమరీ స్కూలుకు టీచర్సు లేరని అంటే సింగిల్ టీచరు స్కూల్సుకు టీచర్సును యిచ్చినామని అంటున్నారు. అప్పర్ ప్రైమరీ స్కూలులో 7వ తరగతి వరకు రన్ అవుతున్నాయి. 300 మంది పిల్లలు ఉన్నారు. ముగ్గురు టీచర్సు మాత్రమే ఉన్నారు. వారు క్లాసులో యెట్లా చెబుతారు ? ఒకచోట 400 మంది పిల్లలు ఉంటే ఇద్దరు టీచర్సే ఉన్న ఉదాహరణలు ఉన్నాయి. అసలు అది బడికాదు. బందిల దొడ్డిగా ఉంది. ఇటువంటివాటికి టీచర్సును యివ్వాలంటే సింగిల్ స్కూల్సుకు స్పెషల్ టీచర్సును యిచ్చినట్లు సమాధానం యిస్తే యెట్లా ? ఈ లెక్క ప్రకారం యెంతమంది ఎన్ని జిల్లాలకు కావాలి ? మీరు యెంతమందిని యిస్తారు ? అటువంటి ప్రపోజల్ మీ దగ్గర ఉన్నదా ?

Srı P. Ananda Gajapathi Raju :— 1 : 40 ıs the ideal teacher pupıl ratio. But then because of the non-availability of funds and various financial constraints, it is not possible to meet the ratio and see the classes are fully equıpped and filled with teachers, I would like to mention that in Nalgonda there are still eight posts of Lans guage Pandits to be filled, 153 B.Eds. and 152 S. G. B. T. if all the requırements are to met, But it is impossible to meet because of the financial constraints Therefore, whenever funds are available and whenever facilities are available, we wıll see that these post-are filled up.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 1 : 40 ప్రకారం యివ్వమని కాదు. కాని అది మీరు యిచ్చిననాడు యిస్తారు. ఇప్పుడు 300 మంది స్ట్రెంగ్త్ ఉంటే 7 తరగతులు ఉన్న చోట ముగ్గురు టీచర్సు ఉంటే అసలు అది బడి అంటారా ? అట్లాగే 400 మంది విద్యార్థులు ఉండి అప్పర్ ప్రైమరీకానిచోట ఇద్దరు ముగ్గురు టీచర్సు ఉంటే యిది ఐడియల్ అనే సూత్రంపెట్టి ఇటువంటివాటికి యీ స్పెషల్ గ్రేడ్ టీచర్సును వేయండి. లేకపోతే అది బడికాదు. బందిలదొడ్డిగా మారుతుంది.

Sri P. Ananda Gajapathi Raju .— In 1983-84 we appointed a number of S. G. B. T. teachers and also Special Language Pandits. Still, there is further requirement. There is shortage and these will be filled up as and when financial resources are available.

## Irregularities in A. P. Agricultural University

79—

*2614 (Y) Q.— Sarvasri G. Narsimlu Naidu (Makthal), M. Narayana Rao, V. Venkateswara Rao (Metpalli), K. Gangaram (Buggaram), B. Sammaiah and M. Jagannadham (Wardhannapet).— Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

Whether it is fact that there are irregularities during the period of the present vice-Chancellor in the A. P. Agricultural University, and Administration has come to stands till effecting the law and order situation as the roaster methods and the rules of Reservation are not followed in the appointments made and money is being spent more luxuriously ?

వ్యవసాయ, సహకారశాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డి :— లేదండి.

శ్రీ జి. నర్సింహులునాయుడు :— ఈ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గురించి అవకతవకలు అందరికీ తెలిసినదే. గౌరవ మంత్రివర్యులు యేదీ లేదని చెప్పడం సమంజసం కాదు. ఆ విషయంలో నాకువచ్చిన ఇన్ఫర్మేషను కొంత నేను చెబుతాను. ప్రస్తుతం ఉన్నటువంటి మన వైస్ ఛాన్సలర్ హయాంలో 400 పోస్టులు అప్పాయింట్ చేయడం జరిగింది. ఇనస్ట్రక్టర్స్ 280, అసిస్టెంటు ప్రొఫెసర్స్ 85, అసోసియేటెడ్ ప్రొఫెసర్స్ 20 యీ విధంగా అప్పాయింట్ చేసి అందులో బి. సి. కి ఎటువంటి రిజర్వేషను చేయలేదు, అందులో అపోహ యేమి ఉందంటే ఆ పోస్టులు ఒకే కమ్యూనిటీకి మోర్ దేన్ 40 పర్సెంటు యివ్వడం జరిగిందని ఉంది. అదేకాకుండా యీ రోస్టర్ పద్ధతిని కూడా వారు అనుసరించడంలేదు. నాన్ టీచింగు సిబ్బందికి కూడా వారు రిజర్వేషను పద్ధతిని అమలుజరపడం లేదు. అక్కడ యీ రిటైర్డు పర్సన్స్ యెవరయితే ఉన్నారో వారికి యీ వైస్ ఛాన్సెలర్‌గారు పునరావాసం కల్పించిన విషయం కూడా తెలుస్తున్నది. మన షేక్ మౌలా అనే రిటైర్డు పర్సన్‌ను రిజిస్ట్రారుగా అప్పాయింట్ చేసినారు. ఆదేవిధంగా మైత్రే అనే ఆయనను మహారాష్ట్రనుంచి వచ్చిన వారిని లేబర్ ఆఫీసరుగా అప్పాయింటు చేసినారు. అదేవిధంగా మాదూర్ ఆయనను ఇన్ఫర్మేషన్ ఆఫీసరుగా అప్పాయింటు చేసినారు. అంతేకాకుండా యే చిన్న పోస్టులయినా అప్పాయింట్ చేయాలన్నప్పుడు గవర్నమెంటు ప్రయర్ పర్మిషన్ కావాలి. అటువంటిది చేయకుండా కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గవర్నమెంటు పర్మిషను లేకుండా అప్పాయింటు చేసినారు. ఈ విధంగా జరుగుతుంది. అక్కడ విద్యార్థులలో స్ట్రైకింగు కూడా జరిగింది. స్ట్రైకు ఒక నెలవరకు ఉంది. ఈ విధంగా అడ్మినిస్ట్రేషను పేరలైజ్ అయిపోయింది. అది కాకుండా లగ్జరీస్ ఖర్చుకూడా ఉన్నాయి. దాదాపు ఆయనకు ఒక లక్ష రూపాయలుపైగా ఖర్చుపెట్టిన విషయాలు కూడా ఉన్నాయి. రెండు కార్లు, ఫ్యాన్స్ జీతం యీవిధంగా మొత్తం లెక్కవేసి చూస్తే ఒక లక్ష రూపాయలకు

పైగా వుంది. ఫొటోగ్రాఫిక్‌కు వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇన్వెస్టి వెరిఫైచేసి సమగ్రమైన జవాబు యిస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— అక్కడ యేదయితే రోస్టర్ పద్ధతి ఉందో అది సక్రమంగా అవలంభిస్తున్నారు. టీచర్స్‌వరకే రిజర్వేషను పద్ధతి ఉంది. ఆపైన కేడర్ యేదైయితే ఉందో అసోసియేటెడ్ ప్రొఫెసర్స్‌కు ఎ. పి. ఎ. యు. స్టేట్యూట్‌లో రిజర్వేషను అన్నది లేదు. కాని 1982 నవంబరులో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి యీ అసోసియేటెడ్ ప్రొఫెసర్స్‌కు, ప్రొఫెషర్స్‌కు రిజర్వేషను పద్ధతి అవలంబించాలని వారికి తెలపడం జరిగింది, ఈ ఎ. పి. ఎ. యు. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డిపార్టుమెంటు క్రింద ఉంది, కాబట్టి ఎడ్యుకేషన్‌నుంచి వచ్చిన ఆదేశం ప్రకారం కొన్ని క్లేరిఫికేషన్స్ అడిగితే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డిపార్టుమెంటు పంపడం జరిగింది. 1982 నుంచి వారికి ఎటువంటి పోస్టింగులు ఇవ్వలేదు. ఆ విధంగా ఎవరినీ ఇప్పటి వరకు తీసుకోలేదు. 1982 కు ముందు అప్పాయింట్‌మెంట్సు జరిగివుంటే జరిగివుండ వచ్చు. వారికున్న బలాన్నిబట్టి, రోస్టరు పద్ధతి ప్రకారమే జరుగుచున్నది. లేదని స్పెసిఫిక్‌గా అలిగేషన్ వుంటే చర్య తీసుకొంటాను. ఎక్కువ ఖర్చులు పెడుతున్నారని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఎపాయింట్ చేస్తున్నారని గత 3-4 మాసాల క్రితం ప్రభుత్వానికి కంప్లయింట్ వచ్చింది. దానిప్రకారం వైస్ ఛాన్సెలర్‌ను ఎక్స్‌ప్లనేషన్ అడిగాము. వారు రిప్లయి ఇచ్చారు. దానిపైన ఫర్‌దర్‌గా రిపోర్టు కావాలని అడిగాము. అది పరిశీలనలో వుంది.

లా అండ్ ఆర్డర్ విషయం చూస్తే, విద్యార్థులతో అప్పుడప్పుడు వారితో తగవులు వస్తూవుంటాయి. దానివల్ల రాష్ట్రములోని అడ్మినిస్ట్రేషనుతో యిబ్బంది ఏమీ జరగలేదు. బి.ఎస్.సి. (ఎజి) చదివిన వారికి ఎం.ఎస్.సి. (ఎజి) యివ్వాలని, ఉట్టి బి.ఎస్.సి. వారికి యివ్వకూడదని విద్యార్థులు చెప్పిన విషయం మాత్రం వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆశ్చర్య మేమిటంటే రోస్టరులో తప్పులు లేవు అని అంటున్నారు. బహుశా మంత్రిగారి గద్దెమీదున్న మహత్మ్యమేమో అని అనిపిస్తుంది. వారిని బి. సి. కమిటీ ఇష్యూచేసిన 10 వ రిపోర్టును చదవమనండి. దానిలో ఎంత సీరియస్‌గా వుందో చూడమనండి. రోస్టర్సు తప్పారని ఆ రిపోర్టులో క్లియర్‌గా వుంది. రాజు తప్పుచేయడని మంత్రిగారు చెప్పడం మమ్ములను బాధపెట్టడం జరుగుచున్నది. డబ్బుల విషయంలో దుర్వినియోగం జరగలేదని అన్నారు. అటువంటప్పుడు ఈ గొడవ ఎందుకు వచ్చింది? ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారితో ఎంక్వయిరీ చేయించ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి :— టీచర్ల వరకు రోస్టర్ రిజర్వేషను అవలంబించాలనేది....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అంటే క్లార్కులకు లేదనియా ?

శ్రీ కె. జానారెడ్డి :— ఒక్కొక్క కాటొగరీలో వీలునుబట్టి తక్కువ రిజర్వేషను జరిగితే, ఇంకొక కాటొగరీలో వున్నదానికంటే ఎక్కువ రిజర్వేషను జరిగినా మొత్తము మీద రిజర్వేషన్ సరిచేయడం జరిగిందని చెప్పారు. సభ్యులు చెప్పిన ప్రకారం, ఆ రిపోర్టును కాల్‌ఫార్ చేసి, ఎక్కడెక్కడా లోపాలున్నాయో ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ జి. నరశింహులునాయుడు :— మొట్టమొదట మంత్రివర్యులు ఏమీ లేదని అన్నారు. తగినంత సమాచారము వారిదగ్గర లేనట్లుంది, రు. 400 కోట్లు వీరి హయాంలో ఖర్చుచేశారు. ఈ ప్రశ్నకు సరియైన సమాధానము రాలేదు. కాబట్టి దీన్ని పోస్టుపోన్ చేసి, సమగ్రమైన సమాచారము తెప్పిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (పెనుకొండ):— బి.పి. కమిటీ అగ్రికల్చర్ యూని వర్సిటీకి వెళ్ళడం. అక్కడ రిజర్వేషన్సు గురించి పరిశీలించడం జరిగింది. పరిశీలన సందర్భములో రిజర్వేషన్‌లో అవకతవకలు జరిగినట్లు కమిటీ రిపోర్టు చేసింది. దాని ప్రకారం మంత్రిగారు ఏమి చర్య తీసుకొంటారు ?

శ్రీ కె. జానారెడ్డి :— లోపాలు చేసినట్లు వుంటే తప్పకుండా రిపోర్టు తెప్పించి చర్య తీసుకొంటాము.

గౌరవ సభ్యుడు :— ఆడిట్ రిపోర్టు ఎన్ని సంవత్సరాలనుండి లేదు ? పి.హెచ్.డి. చేసి, 20-30 సంవత్సరాలు పనిచేసినా, వారిని వదలి, జూనియర్సుకు ప్రమోషన్సు యిస్తున్నారు. ఇది వాస్తవమా ?

(ఇంటరప్షన్సు)

Sri K. Narayanaswamy :— Sir, let the Question Hour be extended.

(Interruptions)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేస్తున్నాను. దీనిమీద చర్చచేయడం అవసరంగా కనబడుతున్నది. సభ్యుల ఆందోళనపరంగా, సమగ్రమైన సమాచారము మంత్రిగారికి లేనట్లు కనబడుతున్నది. మరియూ బి.పి. కమిటీ స్ట్రిక్చర్సు పాస్ చేసినట్లుగా అంటున్నారు. The only course left is to have a separate discussion on this matter.

శ్రీ కె. జానారెడ్డి :— నాకు అభ్యంతరము లేదు.

Mr. Speaker :— What about the time factor ? It is alright. Let us see.

శ్రీ బి. భూపతిరావు :— ఇపుడు మంత్రిగారు తరువాత వచ్చే సపరేట్ డిస్ కషన్‌కు సమాధానం యిచ్చేముందు వారికి కొన్ని వాస్తవ విషయాలు యూ అగ్రికల్చరల్ యూనివర్సిటీ గురించి తెలియజేయాలి. అక్కడ వైస్ చాన్సలర్ ఒక కోటి 50 లక్షల

రూపాయలు బ్యాంకునుంచి ఓవర్ డ్రాఫ్ట్ తీసుకున్నారు. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :—అన్ని విషయాలు తరువాత అర్ధగంటచర్చలో చెప్పవచ్చును.

### Leasing out the Ponds and Tanks in Telangana Area to Telangana Fishermen Central Co-operative Society

-80—

*2612-(J) Q— Sarvasri Vasanta Negeswara Rao and T. S L. Naicker (Sampara) :— Will the Minister for Agriculture and Co-operation be pleased to state :

(a) whether it is a fact that a proposal is under consideration of the Government to auction the ponds, big tanks in Andhra State without giving them on lease to the fishermen;

(b) if so, whether it is a fact that a representation was submitted to the Government to lease out the ponds and the tanks in the Telangana area to the Telangana Fishermen Central Co-oprative Society; and

(c) the steps taken by the Government in this regard ?

శ్రీ కె. జానారెడ్డి :— (ఎ, బి) కాదండి.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— చేపలు వృత్తి చేసుకునేవారికి చెరువులు, కుంటలు వేలం వేయకుండా యీ సొసైటీలవారికి యిచ్చేట్లు చూస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— ఇప్పటికే అది జరిగింది. పంచాయితీ టాంకులను, ప్రభుత్వ టాంకులను ఫిషర్‌మెన్ సొసైటీలవారికి యివ్వాలని గవర్నమెంటు నిర్ణయించింది ఆ విధంగా ఆర్డర్సు ఉన్నాయి. లోకల్‌గా ఎక్కడయినా తగవులు వచ్చిన పరిస్థితులలో యీ ఆర్డర్సు ఇంప్లిమెంటు కావడంలేదు. గ్రామాలలో అవి ఇంప్లిమెంటు కావడానికి ఏర్పాట్లు చేస్తున్నది.

శ్రీ జె. ఆర్ పుష్పరాజు :— తెలంగాణా ప్రాంతంలోనే కాకుండా రాష్ట్ర మొత్తంగా అనేకమైన ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలకు చెరువులు యివ్వకుండా యింకా గ్రామ పంచాయతీల ఆధీనంలో ఉన్నమాట వాస్తవమా? కో-ఆపరేటివ్ సొసైటీం వారికి యిప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కె. జనారెడ్డి :— ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలకు యివ్వాలనే గవర్నమెంటు ఆదేశము. ఏ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అయినా ముందుకు రాకపోతే అప్పుడు గ్రామ పంచాయితీలకు గాని, మునిసిపాలిటీలకు గానీ, ఆ చెరువులు యివ్వవచ్చును. కాని గ్రామ పంచాయితీలకు యిచ్చి, ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్

సొసైటీలకు యివ్వకపోవాలని లేదు, మా దృష్టికి ఏమైనా ఇండివిడ్యువల్ కేసులు తీసుకు వస్తే పరిశీలన చేస్తాను.

శ్రీ ఏ. మదన్‌మోహన్ :— నా నియోజక వర్గంలోని రెండు గ్రామాలలో రాజ గోపాల్‌పేట, పాలమాకులలో యీ చెరువులు ఎవరికి యివ్వాలని డిస్ప్యూట్ వచ్చి హైకోర్టుకు వెళ్ళినప్పుడు తీర్పుయిచ్చిన ప్రకారంగా కాకుండా డిప్యూటీ డైరెక్టరుగారు అక్కడకు వెళ్ళి కులప్రాతిపదికపై అవి వయబుల్ సొసైటీలు కావని చెప్పడం జరిగింది. ఏ గ్రామంలో చెరువులు ఉంటే ఆ గ్రామంలోనే సహకార సంఘాలుగా పెట్టుకోవడానికి ఆదేశాలు యిస్తారా?

శ్రీ ఏ. మదన్‌మోహన్ :— మంత్రిగారు చెప్పింది బాగానే వుంది. కాని వాస్త వంగా మా గ్రామాలలో అట్లాగ జరగడంలేదు. అందువల్లనే మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇప్పుడైన సక్రమమైన ఆదేశాలు యిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— వెంటనే ఆదేశాలు యిస్తాము. వృత్తి చేసుకునేవారు అయితే వాకబుల్ డెస్టెన్సులో ఉన్నారంటే పాలమాకుల, రాజగోపాల్‌పేట మొదలైన గ్రామాలలో రెండు గ్రామాలలో చెరువులు ఉంటే ఎవరికి వారు సొసైటీలుగా ఏర్పడి రిజిష్టరు చేసుకోవచ్చును.

శ్రీ ఎం.ఎం.జె. ఛాపస్ చౌదరి (డిచ్‌పల్లి):— నిజామాబాదు జిల్లాలో హరిజనులు గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు చేపల వృత్తి చేసుకుంటూ ఉండి సొసైటీలక్రింద ఏర్పడినపుడు వారికికూడా ఆ చెరువులు చేపలకొరకు యివ్వడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి:— ట్రయిబల్ ఏరియాలలో గిరిజనులకు ఏ వృత్తిచేసుకుంటే దానికి అవకాశం కల్పించాలని ఆదేశాలు ఉన్నాయి. మిగతా ఏరియాలలో కూడా హరి జనులు గానీ, యితర జాతులవారు గాని ఏమైనా చేపలు వృత్తి చేబడితే వారు సొసైటీ లుగా ఏర్పడినపుడు వారికి కూడా అవకాశం యివ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ కొత్త రాజిరెడ్డి (హుజూరాబాదు) :— ఇంతకుముందు ప్రభుత్వం గ్రామా లలో చెరువులు తెలంగాణా ప్రాంతంలో 200 ఎకరాలు లోపు ఉన్నవాటిని గ్రామ పంచా యతీలకు స్వాధీనం చేసారు. ఇపుడు యీ సొసైటీలవారికి కుంటలు, చెరువులు అప్ప జెప్పడంవల్ల గ్రామపంచాయితీలకు ఆదాయం రావడంలేదనేది ప్రభుత్వందృష్టికి వచ్చిందా? ఇపుడు ఫిషర్‌మెన్ డిపార్టుమెంటువారికి యిస్తే యిది చిన్న చేపను, పెద్దచేప తిన్నమాది రిగా ఉందిగాని అధికోత్పత్తి జరగడంలేదు. అందువల్ల పంచాయితీలకు వచ్చే ఇన్‌కం దెబ్బతింటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. నాగభూషణం (దూవనపూడి) :—ఇప్పుడు రాష్ట్రంలో 40 లక్షల: ఫిషర్‌మెన్ ఉన్నారు. ప్రభుత్వం వారికొరకు ఫిష్ సీడ్ కలకత్తానుంచి తెప్పించుకుంటు న్నది. అట్లాకాకుండా మన రాష్ట్రంలోనే ఆ సీడ్ ఉత్పత్తి జరిగితే ఫిషర్‌మెన్‌కు చాలా లాభం ఉంటుంది కాబట్టి ఆ విషయం ఆలోచన చేస్తారా?

శ్రీ టి. ఎస్.ఎల్. నాయకర్:— గత ప్రభుత్వంలో యీ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీలను 15, 30 మైళ్ళలోపున ఉన్న సొసైటీలను కలపడం జరిగింది. దాని విషయంలో రిప్రజెంటేషన్ చేస్తే గవర్నమెంటు ఒక ఆర్డరు యిష్యూ చేసింది. ఈ యిష్యూ పైన కేబినెట్‌లో సబ్ కమిటీకి అప్పుడు రిఫర్ చేయడం జరిగింది. బైలాస్ ఎమెండు చేసి పంచాయతీ వైజ్‌గా ఫిషర్‌మెన్‌కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేయమని రిఫర్ చేసిన విషయంమీద సబ్‌కమిటీవారు తరువాత ఏమి చేసినది తెలియలేదు. అది నిజమేనా? గ్రామ పంచాయతీ ట్యాంకులు ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలకు లీజుకు ఇవ్వడానికి సొసైటీలను ఇబ్బంది పెడుతున్నారు. కనుక గ్రామ పంచాయతీలకు ఆదేశాలిచ్చి తొందరగా లీజులకు ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— గతంలో కాబినెట్ డెసిషన్ కానీ సబ్ కమిటీ ఏర్పాటైన డెసిషన్ కాని నా దృష్టికి రాలేదు. అయినప్పటికీ నేనుగా డిపార్టుమెంటుతో ఆలోచించి. ఏ గ్రామానికి ఆ గ్రామంగా ఏర్పాటు చేయడానికి ఆదేశాలిచ్చాము. ఇప్పుడు ఆ రిపోర్టులు తెప్పించి పరిశీలిస్తాను. సీడ్ విషయంలో ఏదైతే ఉందో, అది ఇప్పుడు తక్కువగా ఉంది. కలకత్తా నుంచి, ఇతరచోట్ల నుంచి ఎక్కువగా తీసుకువస్తున్న ఉదంతం ఉంది. దీనికోసం సీడ్ ఎక్కువగా ఉత్పత్తి చేయాలనే ఉద్దేశం ఉంది. తెలంగాణాలో ఏదో కుంటలు ఇవ్వడంవల్ల పంచాయతీ ఆదాయం తగ్గిపోతుందనే విషయం గౌరవ సభ్యులు కొందరు చెబుతున్నారు. తెలంగాణాలోనే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోనే ఈ విధానం అవలంభిస్తున్నారు. పంచాయతీ బోర్డులకు దీనివల్ల నష్టం వస్తుందనే వాదమూ, ఉత్పత్తిదారులకు ఉపాధి కావాలనే వాదమూ కూడా ఉన్నాయి. ఇది మొదటి నుంచి వస్తున్నదే. ఈ విషయంలో సమగ్ర పరిశీలనకుగాను అఖిలపక్ష కమిటీ వేసి ఎవరికి ఎంత ఉండాలనేదానిపై నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పిస్తామనీ, వారందరినీ పిలిపించి నా చేంబర్‌లో మాట్లాడే ఏర్పాటు చేస్తానని మనవి చేస్తున్నాను. లీజుకు ఇచ్చే దానిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోందనీ, పంచాయతీల నుంచి సరిగ్గా ఇవ్వడం లేదనే విషయం గురించి నేనుగా ప్రభుత్వం తరఫున పరిశీలన చేస్తున్నాను. మొత్తం లీజువల్ల వచ్చే డబ్బంతా కలిపితే రు. 14 లక్షల 70 వేలు మాత్రమే. దీనికి ఇంతపెద్ద రికార్డు, సిబ్బంది పెట్టుకునేకంటే ఈ మొత్తమును మాఫీ చేయడం బాగుంటుందేమోననే విషయం నేను వ్యక్తిగతంగా ఆలోచించి, ప్రభుత్వంతో సంప్రదించగలను. తరువాత ప్రభుత్వ నిర్ణయాన్ని సభకు తెలియచేస్తాను.

L. A. Q. Postpond from 5–9–1983

**Upgradation of Upper Primary School into High Schools in Tribal Areas.**

180—

*1845 -Q :— Sri Jalagam prasada Rao :— Will the Minister for Education be pleased to state :

(a) whether there is any proposal to upgrade the Upper Primary Schools functioning in Tribal Areas into High Schools (without donation system);

(b) whether there is any possibillity to upgrade similarly the High Schools in to Junior Colleges;

(c) whether there is any proposal to upgrade the High School at Aswaraopet into a Junior College ; and

(d) whether there is any proposal to upgrade Schools at Patwarigudem and Tirumalakunta of the Tribal Taluk of Aswarao pet into High Schools ?

Sri P. Ananda Gajapathi Raju :— (a) and (b) No, Sir.

(c) There was a proposal. But it was not considered as it is not in consonance with the Policy of the Government.

(d) No, Sir,

Sri Jalagam Prasada Rao :— In radio it was announced that you are going to start a Junior College at Aswaraopet ? If so, when are you going to start ?

Sri P. Ananda Gajapathi Raju :— I am not aware of this development that it was announced on the radio. I only know that this college was not sanctioned

Sri M. Omkar :— There are two types of schools functioning in the agency areas. One type of schools are under the control of I. T. D. A. and another type of schools are under the Panchayati Raj department. For thise two types of schools if any upgradation is required all conditions must be fulfilled i. e. donation and other things. So, in this particular instance, I would like to know the mind of the Government. Whether the Govrnment is prepared to waive the donation and also all other conditions and accord permission for upgradation from primary school to upper primary school or primary school to high school wherever such requirement is needed.

Sri P. Ananda Gajapathi Raju :— In area which are not backward an amount of Rs. 36,000 is required for opening 8th, 9th and 10th class. Where a School has to be located in a backward area a guarantee or undertaking given by zilla parishad is enough that it will meet the additional contribution. Therefore there is already a concession and in view of the financial circumstances it is not possible at this juncture.

Sri M. Omkar :— This is not pertaining to backward areas but it is about tribal areas. I am referring to backward and tribal areas. So far as backward areas are concerned certain concessions have been given but for the tribal areas these concessions will not be effective. Unless donations are completely waived nothing can be achieved. Will the Government consider this ?

Sri P. Ananda Gajapathi Raju :— That is why Zilla Parishad guarantee is called for. They don't have to pay any money, it is only guarantee.

Sri A. Madan Mohan (Siddipet) :— Strange are the ways of the functioning of this Government. A member has alleged that an announcement was made on behalf of Government of Andhra Pradesh about opening of a Junior College in Aswaraopet. The minister says that he is not aware of it. May I ask him as to who is the Government and whom he is representing?

Sri P. Ananda Gajapathi Raju :— As the Hon'ble leader of the opposition has raised this point that there has been a radio announcement, I will verify this fact and pass on the information.

Sri A. Madan Mohan :— This is a matter of great responsibility. You have created fond hope in the people living in agency area that a Junior College is going to be opened. Either you should be able to fix the responsibility for this irresponsible action whomsoever it is concerned but at the same time the Government is under obligation to fulfil the fond hope which it has created by its announcement in that area.

Sri P. Ananda Gajapathi Raju :—Let me bring to your notice that previously also on a grave matter there was a radio announcement. It was regarding the the demise of Sri Jaiprakash Narayan. It was an erroneous announcement. Similarly, this announcement also may be erroneous. I will find out. I have no objection to start a college at Aswaraopet if they fulfil the conditions.

Sri Jalagam Prasada Rao :— Government itself said that they are going to open.

Sri P. Ananda Gajapathi Raju :— I will verify.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

80—A

### Functioning of S. K. University Anantapur Without a Syndicate and Senate

S. N. Q. No. 4317—N : Sarvasri Kandula Nagarjuna Reddy (Cumbum), K. Venkateswara Rao, M. Jagannadham, P. Rajam (Narella), S. Santosh Reddy (Arumur), D. L. Ravindra Reddy (Mydukur), D. Sripadarao (Mantham) :— Will the Minister for Education be pleased to state .

(a) whether it is a fact that S. K. University Anantapur functioning for the past 2 1/2 years without a Syndicate and Senate

(b) if so, how are the affairs of the University being managed in the absence of the Governing bodies ;

(c) whether there is any propsoal before the Government to conduct elections for to management bodies in near future ; and

(d) if so. when?

Sri P. Ananda Gajapathi Raju :— (a) The Syndicate and Senate for Sri Krishnadevaraya University have not yet been fully constituted. Since the University has to be recognised by University Grants Commission to receive grants from them the Amendments suggested by the University Grants Commission to the Statutes / Act of the University in 1981, after due examination, were carried out through Legislation in April, 1983. In pursuances of this Amended Act, Nomination of certain category of persons were made by Governor/Chancellor to serve on the Syndicate. However, the draft Statutes prescribing the election procedure for giving representation to Teachers/Students/legislators to serve on the above bodies have been submitted by the University to the Chancellor for his approval. Hence, the full Senate and Syndicate could not be formed.

(b) According to the provisions under Section 10 (3) of the Sri Krishnadevaraya University Act, the Vice-Chancellor is empowered to exercise powers on any authority. In pursuance of this, the Vice-Chancellor is managing the affairs of the University.

(c) & (d) On receipt of approval from the Chancellor to the draft Statutes prescribing election procedure, Elections will be conducted by the University to give full representation on the Senate/Syndicate.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా ఈ యూనివర్శిటి పేరు షార్టు ఫారమ్‌లో అందరూ పిలిచేది కె. డి. యూనివర్శిటీ అని. అ షార్టు ఫారమ్‌లో పిలిచేదానికి తగిన విధంగా ఈ యూనివర్శిటీ ఎడ్మినిస్ట్రేషను నడుస్తున్నమాట మినిష్టరుగారికి తెలుసు, అందరికి తెలుసు. 2 1/2 సంవత్సరాలుగా ఈ యూనివర్శిటిలో మొత్తము తనమాటకు ఎదురు లేకుండా యూనివర్శిటి వైస్ చాన్సలర్ నడుపుతున్న మాట వాస్తవమేనా? దాని గురించి వారియొక్క పరిపాలనా పద్ధతి కానీ, అక్కడ జరుగుతున్న మిస్అప్రాప్రియేషన్ ఈ మధ్యన యు. డి. సి. ఇచ్చిన ఒక కోటి రూపాయలు తీసుకున్న లోన్ను గురించి నెంబర్ ఆఫ్ రిప్రజెంటేషన్సు వచ్చిన మాట వాస్తవమేనా? ఈ మిస్ అప్రాప్రియేషను జరిగిందని తెలిసి తీసుకున్న చర్యలు ఏమిటి? ఏ చర్య తీసుకుంటున్నారు?

Sri P. Ananda Gajapathi Raju:—Rcgarding alleged whimsica attitude of the Vice Chancellor and regarding other charges levelled against him by the Member, I want to inform that it does not from part of this question. This relates only to the other aspect A separate question may be put and I will get the facts.

Sri D. K. Samarasimha Reddy :— It is very easy for the Minister to escape saying that it does not from part of this question

Our question has been very specific. There is mis-management. I have brought it to his notice now through you that such things are taking place in the university, What action does he proposes to take?

Sri P. Ananda Gajapathi Raju :— I don't have the information with me. You put a separate question and I will get the facts.

Mr. Speaker .— He will take note of what you have said This question has nothing to do with the Vice Chancellor.

Sri D. K. Samarasimha Reddy :— Let the question be postponed, మళ్ళీ ప్రశ్న వేయడం జవాబు రాబట్టు కోవడం అంటే మాటలేనా? మా బాధలు మీకు తెలియనివా?

Sri S. Jaipal Reddy : I also faced the same problem Whether it is a fact that a memorandum signed by 76 legislators has been submitted to the Governor against the goings on in this University. If this is within the knowledge of the Minister would the Minister be kind enough to throw light on the subject to the extent that he know it presently. According to the information available to me U. G. C. was good enough to release a fund of Rs, 1 crore for a number of appointments. Since the allegations against appointments are already made will the Government take steps to see that these appointments are not made until the University's democratic bodies such as senate or syndicate are constituted.

Sri P. Ananda Gajapathi Raju :— Since the universities are autonomous bodies, they are handled by the Vice Chancellor himself. Therefore we will further examine the whole issue and I am also aware that petition signed by 76 legislators was presented. Whatever steps we can take in this regard in consultation with the Vice Chancellor who is in-charge of the University, we will take.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇప్పుడు ఇక్కడ మనకు సిండికేట్ గానీ సెనేట్ గానీ లేకుంటే మరి ఎవరి గురించి ఉంటుంది? మీ గురించి నాగురించి ఉంటుందా భగవంతుని గురించి ఉంటుందా? మంత్రిగారి గురించి ఉంటుందా? లేక సి. ఎమ్. గురించి ఉంటుందా? Who is the head of the institution? That is the Vice Chancellor who is running the entire show. He is behaving as the sole monarch.

Mr. Speaker :— What do you want?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఈ రిప్రజంటేషను మీద నెంబర్ ఆఫ్ కంప్లయింట్సు ఇచ్చిన మాట వాస్తవమేనా? మరి దీని మీద చర్యలు ఏమి తీసుకుంటున్నారు. దానికి జవాబు లేదు.

Sri P. Ananda Gajapathi Raju :— It has been brought to my notice to day. Regarding the charges and other things, it my be a logical extension of the question. but it is not part and parcel of this question. That is my I asked him to put a separate question. He is welcome to come to my chambers and discuss.

Mr. Speaker :— You send your representation.

Sri S. Jaipal Reddy :— We find ourselfes in a strange situation where a University functioned already for a period of 2 1/2 years without any democratic body. Apart from going into the reasons for the inordinate delay in the constitution of these democratic bodies, will the Government be able to assure us right now that now steps in regard to the appointments or in regard to regularisation of services, will be taken until these bodies are constituted.

Sri P. Ananda Gajapathi Raju :— We can defenitely recommend this aspect to the Chancellor who is in-charge of the affairs. That is one aspect. Regarding constitution of these democratic bodies, it will be done expeditiously.

Sri D. K. Samarasimha Reddy :— This is very important matter. This is a matter touching the entire Rayalaseema.

Sri P. Ananda Gajapathi Raju : I have no objection for a discussion.

Mr. Speaker :— Alright.

10-30 a.m శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— అధ్యక్షా, మంత్రిగారి దృష్టికి ఒక విషయం తేదలచుకున్నాను. ఏ పోస్టుకైనా యూనివర్శిటీలో సెలెక్షన్ జరగాలంటే ఒక సెలెక్షన్ కమిటీ వుండాలి. అది సెలెక్ట్ చేసిన తరువాత సిండికేట్‌లో పెట్టి అప్రూవల్ తీసుకోవాలి. మరి ఈ యూనివర్శిటీకి సిండికేట్ లేనందువల్ల సెలక్షన్లు ఏక పక్షంగా జరుగుతున్నాయనేది ఆరోపణ. ఈ సెలెక్షన్స్ సిండికేట్ వచ్చేవరకు జరుగకుండా. ఆపుచేస్తారా? ఇంతవరకు జరిగినటువంటి సెలెక్షన్స్‌లో ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి. దానిమీద సమగ్రమైన విచారణ జరిపి, చర్య తీసుకుంటారా? ఇంటర్వ్యూలు అనంతపూర్‌లో జరగకుండా హైదరాబాద్‌లో జరిగినమాట వాస్తవమా? అలా జరిపించ వచ్చునా?

Sri P. Ananda Gajapathi Raju :— Sir, in all the three aspects as the Hon'ble Member has raised (regarding selection to B. Ed., - democratic bodies are constituted - and the irregularities in the appointment-) all that, we will definitely recommended to the Chancellor to take some action. Universities are autonomous bodies and we cannot take action directly on them. So, we have to recommend to the Chancellor to take action against it.

80—B

## Allotment of House Sites in Vizag Urban Development Authority on Priority basis to Legislators

S. N. Q. No. 4317-P :— Sarvasri Attada Janardhanarao (Tekkli), T. Jayaprakash (Therlam), S. V. Ch. Appala Naidu (Bobbili), Kolla Appala Naidu (Chttarapalli), P. Narayanaswamy Naidu (Bhagapuram), J. Satyanarayanaraju (Gajapathinagaram) :— Will the Minister for Law & Municipalities be pleased to State :

Whether Government are in receipt of a representation dated 7-9-1983 from the Legislators of Srikakulam, Vizianagaram and Vizag requesting for allotment of the House sites in V. U. D. A. on priority basis ; if so whether the Legislators have been alloted house sites and if not the reasons therefor ?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు :— అవునండీ. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, 27 మంది లెజిస్లేటర్లనుంచి రిప్రజెం టేషన్సు రావడం జరిగింది, దానిని పరిశీలించి వాళ్ళకు ఆక్ట్రా ఏవిధంగా సైట్స్‌గానీ, ఇళ్లుగానీ యివ్వాలని గవర్నమెంటు పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జనార్ధన్‌రావు :— శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం యీ మూడు జిల్లాలు కలిపి ఒక తెలుగుదేశం కాకుండా, మంత్రిని, స్పీకరుగారిని మినహా యించి మిగత అన్ని పార్టీలవారు కలిపి యిచ్చిన రిప్రజెంటేషన్ 7-9-1983 న ముఖ్య మంత్రిగారికి, మంత్రిగారికి అందజేశాము. ఇంతవరకు దానిమీద ఏవిధమైన చర్య లేకుండా మేమంతా కోరేది, మూడు జిల్లాలు కలిపి ఒకేచోట కావాలన్న పరిస్థితి. ప్రభుత్వం పర్మిట్ చేసినప్పుడు ఇవ్వాలన్నటువంటి సమస్యను మీ దృష్టికి తీసుకు తీసుకువచ్చాము. ఇంతవరకు ఆరుమాసాలు అయినా దానిమీద ఏమి చేస్తామన్నది లేకుండా, ఇప్పుడు ఈ సభలో పరిశీలిస్తామనే సమాధానం సమంజసంగా లేదు. ఇస్తే ఇస్తామని చెప్పండి. లేకపోతే లేదని స్పెసిఫిక్‌గా చెప్పాలి ?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, ఇంతకుముందు చెప్పడం జరిగింది. పరి శీలనలో వుందని మనవి చేస్తున్నాను. ఎప్పుడయితే ఇళ్లుగానీ, స్థలాలు కానీ వున్నాయో అప్పుడు నోటిఫికేషన్ ఇష్యూచేయడం జరుగుతుంది. దానికి అనుగుణంగా అప్లయి చేసుకుంటే, అప్పుడు రూల్స్ ప్రకారంగా వున్నట్లయితే తప్పకుండా యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎ. జనార్ధన్‌రావు :— 5 శాతం రిజర్వేషన్స్ అన్నటువంటిది గత ప్రభు త్వంలో ఇచ్చారు. 5 శాతం రిజర్వేషన్స్, ఇదివరకు వున్న మెంబర్స్. వారికి సంబం ధించిన వారు తీసుకున్నారు. మేము కోరేది ఈ తెలుగుదేశం సభ్యులే కాకుండా ఇతర సభ్యులు ఎమ్. ఎల్. ఎ. లు అందరు కలిపి ఎన్. టి. రామారావు. ఎమ్. ఎల్. ఏ లు

కాలనీ అన్నటువంటిది ఈ ప్రథమ వార్షిక సమావేశం ముందు పెట్టాలన్న మా ఉద్దేశ్యాలను నిరుత్సాహం చేసినందుకు మీరు సరైన సమాధానం చెప్పాలి ?

శ్రీ వై. రామకృష్ణుడు :— 5 శాతం రిజర్వేషన్సు వున్నమాట వాస్తవమే. ఇంతకు ముందు ఎమ్. ఎల్. ఏ. లకు కూడా యీ 5 శాతం యివ్వడం జరిగింది. ఎప్పుడయితే ఇళ్లు కానీ, స్థలాలు కానీ అవైలబిలిటీ వుంటుందో అప్పుడు కూడా వాళ్ల నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. నోటిఫికేషన్‌కు అనుగుణంగా అప్లికేషను పెట్టుకుంటే తప్పకుండా ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తాము.

శ్రీ ఎ. జనార్ధన్‌రావు :—ఇప్పుడు 5 శాతం కాదు. మాకు కావలసిన 30 మంది ఎమ్. ఎల్. ఏ. లకు మూడు జిల్లాలు కలిపి ఒకేచోట అన్నది. అది ఇస్తారా, లేదా ?

(No answer)

## MATTERS UNDER RULE 329

re : Forgery of Cheques in Vakadu Educational Institutions.

శ్రీ ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి (వెంకటగిరి) :— అధ్యక్షా, మాజీ మంత్రి ఎన్. జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వున్నటువంటి విద్యాసంస్థలలో లోగడ అనేక అక్రమాలు జరిగినా, ఆ ప్రభుత్వం త్రొక్కిపెట్టింది. అప్పుడు చెక్కులు, చెక్కులే ఉరువులేకుండా, దొంగచెక్కులు మారుస్తూ వుంటే ఈ ప్రభుత్వం కూడా కళ్లుమూసుకొని వుంది, అనే విమర్శ ప్రజలలో వుంది. చెక్కులను, వాటి వివరాలను విద్యాశాఖ మంత్రిగారు చెబితే బాగుంటుంది. ఎన్ని చెక్కులు టాంపర్ చేసారు ? ఎన్నిచెక్కులు దిద్దారు ? ఎంత డబ్బు డ్రా చేసారు ? ఆ వివరాలు సభముందు పెట్టాలని నేను విద్యాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని వాకాడులో....

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :— అధ్యక్షా, వారి పేరు నోటీసులో లేదు........

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మేము 5 రోజుల క్రిందే నోటీసు యిచ్చాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— అధ్యక్షా, మీరు ఎంతమందికైనా అవకాశం ఇవ్వండి; మాకేమీ అభ్యంతర లేదు. మీకు అలా యిచ్చే అధికారం వుంది. బి. ఎ. సి. లో ఒకరికే అవకాశం యివ్వాలని మీరు నిర్ణయించుకున్నారు. మాకు యిచ్చిన సర్క్యులర్‌లో ఒకరి పేరే వుంది. ఇప్పుడు ఉన్నదానిని బట్టి ఆఫ్టర్ థాట్‌తప్ప ముందు యివ్వలేదని తెలుస్తున్నది. ఒకవేళ వారు ముందే యిచ్చివుంటే వారి పేర్లుకూడా ..చ్చివుండేవి కదా. మాకు మీ రక్షణ కావాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— వారిని మీరు ఎలా అలౌవ్ చేస్తున్నారని వారు ప్రశ్నించడం లేదు. ఈ రోజు ఉదయం నోటీసు యిచ్చినప్పటికి దానియున్న ప్రాధాన్యతను బట్టి మీరు సభ్యులకు అవకాశం యిస్తున్నారు. ఇంతకుముందు వున్న స్పీకర్ కూడా అలాగే అవకాశం యిచ్చారు. ఇప్పుడు గౌరవసభ్యులు అడిగేది వారు ముందే పేర్లు యిచ్చివుంటే వారిపేర్లు నోటీసులో వుండేవి కదా. ఈ తప్పు ఎవరిది అని అడుగుతున్నారు.

Mr. Speaker :— I have given a direction to the Office to include all the names of the Members if the subject is the name. That we will discuss in the Business Advisory Committee and take a decision.

Sri A Madan Mohan :— Sir, there is some allegation being levelled against a person, who is not a Member of this House but happens to be a Member of the other House. Now, I would like to find out from the Hon'ble Speaker whether any such permission is given to level charges against a person who does not happen to be a Member of this House and at the same time he is the Member of this House.

Mr. Speaker :— Are any allegations made ? Please do not make any allegations......

Sri S. Jaipal Reddy :— Sri, Mr. Madhan Mohan, who is not only the leader of the opposition but is also my good friend. I am afraid Sir, he is suffering from guilty complex. I do not know why gods scared by the reference to Vakadu ? Poor man has not said anything. How did he presume so many things ?

Sri A. Madan Mohan :— Sir, my friend Mr. Jaipal Reddy is known for his vigilance, while in the House. But I do not know, this time, he has miserably failed and he must have been in his slumber...

Mr. Speaker :— I appeal to the Members to follow the Rules. Do not make any personal allegations. If you want to make any personal allegation, you have to obtain the permission of the Speaker.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎవరిమీద అయినాసరే ఆరోపణ చేయదలచుకొంటే నోటీసు యివ్వాలని రూలు ఎక్కడ వుంది? If went to make any allegations the people who are holding high office, then only a notice is necessary to the Speaker. మనము కన్వెన్షన్స్ ప్రకారం పోతున్నాం.

కుమారి కె. ప్రసూన (సనత్‌నగర్) :— మీరిచ్చిన రూలింగు తప్పు.

మిస్టర్ స్పీకర్ :— అది చెప్పే అధికారం మీకు లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 329 నోటీసుపైన ఒకరే మాట్లాడాలి అంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్ జైపాల్‌రెడ్డి :— మేము అనడం లేదు. Without a substantive motion he has already tabled a notice under 329, which is tantamount to the substantive motion.

Mr. Speaker :— I will see.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— వాకాడు విద్యా సంస్థలలో గత 2, 3 సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి వచ్చే చెక్‌లను ఫోర్జరీ చేసి రు. 2600 అని వుంటే 1 చేర్చి 12,600, అని చేసి లక్షల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నమాట వాస్తవమా ? వాకాడు విద్యాసంస్థ మాజీ రెవెన్యూ మంత్రి జనార్ధనరెడ్డిగారికి సంబంధించినదా కాదా ? లేక ఆయన సోదరునిదా ? కోట పోలీసు స్టేషనులో అనేక కేసులు పెట్టినప్పటికి డి. ఇ. ఒ. ఆందోళన చేసినా ఏరకమైన విచారణ జరిపారు ? ఎన్ని లక్షల రూపాయల కుంభకోణం జరిగింది ? అక్రమము, అవినీతి, లంచగొండితనం, ఫోర్జరీ, మోసము, కుట్ర జరుగుతున్నా ఈ విద్యా సంస్థలకు సంబంధించిన వ్యక్తులమీద ప్రభుత్వం చర్య తీసుకొనదలచినదా లేదా ? ఇంత జరుగుతున్నా ప్రభుత్వం చర్య తీసుకొనకుండా వుండటానికి గల కారణము ఏమిటి ?

శ్రీ ఏమ్. ఏమ్. జె. థామస్‌చౌదరి (డిచ్చిపల్లి) :— నెల్లూరు జిల్లా వాకాడు విద్యా సంస్థలు ప్రభుత్వ చెక్కులను తారుమారు చేసి ప్రభుత్వాధికారులతో లాలూచీపడి ప్రజల ధనాన్ని దోచుకొని తింటూవుంటే దీనిని ఎవరు చెక్ చేయాలి ? చెక్ చేయటానికి ఆలస్యం ఎందుకు జరుగుతోంది ? ప్రభుత్వాధికారులమీదగాని, ఎంక్వయిరీ ఆఫీసర్‌మీద గాని నమ్మకం పోతున్నది. ఈ కుంభకోణంపైన విచారణ చేయడానికి ఒక హౌస్ కమిటీని నియమించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— వాకాడు విద్యా సంస్థలలో జరుగుతున్న కుంభకోణం ఈనాటిది కాదు. గత ప్రభుత్వ కాలములో పదవులలో వున్నవారు దానిని అడ్డుపెట్టుకొని యితర దేశాలనుంచి మిల్క్ పౌడర్, డబ్బు అంతా తీసుకొని దుర్వినియోగం చేయడం జరిగింది. ఈనాడు చెక్‌లను ఫోర్జరీచేసి ప్రభుత్వధనాన్ని దోచుకోవడం జరిగింది. ఆనాడు నెల్లూరులోని బి. ఇడి. కాలేజీలో సీట్స్ తగ్గించి వాకాడు బి. ఇడి. కాలేజీలో సీట్స్ పెంచి సీటుకు రు. 5000/-లు చొప్పున డొనేషన్ వసూలు చేయడం, హరిజన ఉద్ధారక సంఘము పేరుతో రసీదులు యివ్వడం జరిగింది. వీటన్నింటిని విచారించడానికి హౌస్ కమిటీని వేసి చర్య తీసుకొంటే తప్ప కుంభకోణమంతా బయటకు వెలుగులోకి రాదు.

కుమారి కె. ప్రసూన :— వాకాడు విద్యా సంస్థలలో ఫోర్జరీకి సంబంధించిన విషయంలో కొన్ని చెక్కు తారుమారుచేసి రాసిన బిల్లు మొత్తానికి మించి ఎక్కువ మొత్తములో ట్రెజరీ నుంచి డబ్బు తీసుకొన్న విషయం తెలుస్తున్నది. ఏదో రు. 5/-ల కోసం ఫోర్జరీ చేసి ఉన్న నేరం చేస్తే ఎంతో శిక్ష వేస్తాం. వేల రూపాయల అక్రమాలకు పాల్పడినన్న వ్యక్తులమీద యింతవరకు ఎందుకు చర్య తీసుకొనలేదు? వాకాడు విద్యా సంస్థలకు అంతకుముందు ప్రభుత్వంలో పని చేసిన వ్యక్తులకు సంబంధం వుంది. ఇక్కడ అక్రమాలకు పాల్పడడానికి ప్రభుత్వ యంత్రాంగం దోహదకారి అయినది. ఇక్కడ చెక్కుల విషయమే కాకుండా ఇంతకు ముందు కె. ఆర్. వేణుగోపాల్, రాజగోపాల్ దర్యాప్తులలో బయటకు వచ్చిన అవకతవకలపైన యింతవరకు ప్రభుత్వం చర్య తీసుకొనలేదు. అక్రమాలకు పాల్పడినవారిమీద ఏమిచర్య తీసుకొంటారో చెప్పాలి.

శ్రీ వి. మస్తానయ్య (గూడూరు) :— వాకాడు విద్యా సంస్థ హరిజనుల పేరుతో హాస్టల్ ప్రారంభించి ఆ పేరుతో కొన్ని కోట్లు స్వాహాచేసి రాజకీయాలలోకి ప్రవేశించి దానిద్వారా కొన్ని కోట్లు స్వాహాచేసిన వ్యక్తి నేదురుమల్లి జనార్ధనరెడ్డి. అక్కడ ఏమి జరుగుతున్నది కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష నాయకులకు తెలియకపోవచ్చు కాని ఆ విషయాలు చెప్పడానికి వారు అడ్డుపుల్ల ఎందుకు వేస్తున్నారో అర్థము కావడం లేదు. ఈ చెక్కుల కుంభకోణం బయటకు వచ్చిన తరువాత నేను జిల్లా కలెక్టరుకు, డి. ఇ. ఒ. గారికి లెటర్ వ్రాశాను. ఎంక్వయిరీ చేస్తున్నామని వారు సమాధానమిచ్చారు. కరస్పాండెంట్‌గా యింతకుముందు జనార్ధనరెడ్డిగారు ఉన్నారు. ఇప్పుడూ వారేవున్నారా? వారి బంధువులు వున్నారా? చెక్కులకు సంబంధించిన ఫోర్జరీ ఎవరు చేశారు? మేనేజిమెంటు చేసి ఆ ఫోర్జరీని గుమాస్తా మీదకు నెట్టి ఆయనకు 50 వేలు యిప్పించినట్లుగా తెలుస్తున్నది. ఆ విధంగా కాకుండా మేనేజిమెంటు చేసినది కాబట్టి వారిపైన చర్య తీసుకొంటారా?

The Education Minister (Sri P. Ananda Gajapathi Raju):— It is ascertained from the District Educational Officer, Nellore that the issue relates to tampering of grant-in-aid Bills in respect of B. J. N. Girls High School and S.A.N.C. Boys High School, Vakadu for the months of May, 1983 and September, 1983 but not relating to forging cheques as raised in the notice.

In May, 1983 the Correspondent Sri N. Bhaskar Reddy has sent a bill through one Sri Venkataraman his clerk amounting to Rs. 488-20 in respect of the B. J. N. Girls High School, Vakadu and this bill was passed for payment by the District Educational Officer, Nellore. Before presenting the bill in the treasury it was tampered and an amount of Rs. 5,488-20 was drawn.

Again in September, 1983, a grant-in-aid bill in respect of S.A.M.C. Boys High School, Vakadu for an amount of Rs. 402-50 and another grant-in-aid bill in respect of B.J.M. Girls High School, Vakadu for an amount of Rs. 402-70 was presented and they were passed by the District Educational Officer, Nellore. Before presenting the above bills to the Treasury for payment the bill amounting to Rs. 4,402-50 was tampered and it was corrected as Rs. 14,402-50. Similarly the bill amount of Rs. 402-70 in respect of the B.J.M. Girls High School, Vakadu was also tampered and it was corrected as Rs. 2,492-70. On suspicion the Treasury Officer did not pass these tampered bills for payment. On verification from District Educational Officer he found that these two bills were tampered with. He also made a similar verification in respect of the grant-in-aid bill presented in the treasury during May, 1983 and found out that the grant-in-aid bill amounting to Rs. 488-20 was tampered and an amount of Rs. 5,488-20 was drawn. On receiving a report from the Treasury officer, the District Educational Officer got the matter enquired into by the Deputy Educational Officer, Kavali. The Collector, Nellore also is reported to have received some complaints and therefore this matter was referred to the police for enquiry in January, 1984. The matter is being investigated by the police.

శ్రీ ఎసంత నాగేశ్వరరావు :— టాంపరింగ్ చేసిన బిల్లులు 7కు పైగా వున్నట్లు చాలా డబ్బు ఇలా బిల్లు మార్చి చేసినట్లు మంత్రిగారి స్టేటుమెంటు వల్ల తెలుస్తున్నది. వాటి కరెస్పాండెంటు మాజీ రెవిన్యూమంత్రిగారి సోదరుడేనా? ఈ టాంపరింగ్‌కు కారకులు ఎవరు? పలుకుబడి గల పెద్దమనిషి ఏమి చేసినా ఫరవాలేదు. డబ్బు దోచుకు తిందాము, నాకు ఎవరు అడ్డంరారు. అనే ధైర్యంతో, అలవాటుతో చేస్తే ప్రభుత్వం ఈ రోజు తీసుకుంటున్న చర్య ఏమిటి? ఇంతకన్నా అన్యాయం, అక్రమం, మోసం, దగా, కుట్ర మరొకటి వున్నదా అని అడుగుతున్నాను. ఈ ఇన్‌స్టిట్యూషన్‌కు సంబంధించిన అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరగటానికి ఒక హౌస్ కమిటీ చేయాలని కోరుతున్నాను.

Sri P. Ananda Gajapathi Raju :–This is with regard to tampering with treasury bills which is a very grave matter. Nevertheless this matter is being investigated by the police. I suggest that this matter be completely investigated by the police.

(Shouts of "we demand House Committee from treasury benches)

Mr. Speaker :— Let him answer, what is it ?

(Interruptions)

(Shouts of we demand House Committee)

Mr. Speaker :— (Looking to the Minister) Are you going to constitute House Committee? That is what they are asking.

Sri P. Ananda Gajapathi Raju :— On this matter. if you kindly permit. I would like to discuss this matter with the Hon. Chief Minister are then decide.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— పెద్ద మొత్తంలో ఫోర్జరీ జరిగిన కుంభకోణాలు వున్నాయి. దీనిపై విచారణ జరిపించడానికి హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నది? దీనిపై హౌస్ కమిటీ వేయాలి.

శ్రీ టి. [illegible] :— హౌస్ కమిటీ తప్పనిసరిగా వేయాలి.

శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి :— ఒకరో పదిహేనురూపాయలు దొంగతనం చేస్తే పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి లాకప్‌లో పెట్టి కొడతారు ఇన్ని చెక్కులు టాంపర్ చేసి లక్షల రూపాయలు తిన్నవారిపై తీసుకున్న చర్య ఏమిటి? వారిని అరెస్టు చేయకుండా ఎస్.పి. చేతికి అప్పగించారు. అక్కడి గుమస్తాలు 50 వేల రూపాయలిచ్చి కేసు ఎవరిపై వేయడానికి, అతనిని ఒప్పించడానికి పోలీసు స్టేషనులో సర్దుబాట్లు జరుగుతున్నాయి. ఇది ఎంత ఘోరమో ఆలోచించండి,

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఈ కేసులో ఇన్‌వాల్వ్ అయినవారు చాలా ఫవర్ ఫుల్ మనుష్యులు కనుక హౌస్ కమిటీవేసి విచారణ జరిపించాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

Mr. Speaker :— I can understand if the Opposition parties demand House Comittee. But I cannot understand as two why the ruling party people are demanding constitution of a House Committee. I cannot help it.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— హౌస్ కమిటీకి అపోజిషన్‌వారు అడగడంలో అర్థం వుంది, కాని అధికారపక్షంవారు అడగటం ఏమిటని మీరు అంటున్నారు అవినీతి ఎక్కడ వున్నా దానిని ఎందుకు బలపరచాలి? ఇక్కడ చాలా ప్రజాధనం దుర్వినియోగం జరిగింది, ప్రజా ధనం దుర్వినియోగం అయినప్పుడు ప్రజాప్రతినిధులుగా మేము ఇక్కడ వుండి అక్కడ జరిగిన కుంభకోణాన్ని విచారణ చేయాలని డిమాండు చేయడంలో తప్పు ఏమిటి?

శ్రీ ఎం.ఎం.జె. థామస్ చౌదరి :— ఈ టెంపరింగ్ జరిగిన దానిమీద పోలీసు కేసు పెట్టినారు. It is under investigation, అని అన్నారు. అయితే లక్షలు లక్షల రూపాయలు దుర్వినియోగం ప్రతిరోజు మన సభ ముందుకు తీసికొని వస్తూనే ఉన్నాము. పోలీసుకు రిఫర్ చేసినాము. అంటున్నారు. ఆ ఇన్వెస్టిగేషన్‌లోనే సంవత్సరముల తర బడి గడిచిపోతుంది. రిటైర్ అయిపోతున్నారు? చచ్చిపోతున్నారు. ప్రమోషన్స్ వస్తున్నాయి: అఖరికి ప్రజా ద్రవ్యం దుర్వినియోగం అవుతోంది. కనుక దీనిని

గురించి నా సబ్‌మిషన్ యేమిటంటే హౌస్ కమిటీని వేయండి ఎందుచేతనంటే యిప్పటిదాకా పోలీసులు వారిని అరెస్టు చేసినారా? ఏమి చేసినారో తెలియదు. It is under investigation అని మినిష్టరుగారు దగ్గర నుంచి వచ్చేది అది. అందువల్ల నా సబ్‌మిషన్ యేమిటంటే ఉన్న పెద్ద వ్యక్తులు వారి యిన్‌ప్లయన్స్ ఉపయోగించి యేదైనా చేయగలుగుతారు, కాబట్టి హౌస్ కమిటీని వేయండి లేకపోతే లోకాయుక్తకు రిఫర్ చేయమనండి.

Sri P Ananda Gajapathi Raju :— I do agree that they are very grave mistakes and it is a great crime comitted by them But what I am requesting the Hon. members is because it is very sensitive and important issue, I would like the permission from the Chair and Members to consult the Hon. Chief Minister and then give my consent to a House Committee.

(Interruptions)

Mr. Speaker :— You are spoiling the image of the Government.

## RULING FROM THE CHAIR

re : Sri M. Omkar, M. L. A. to be treated as Independent Member.

Mr. Speaker :— I am giving my ruling. On 14th February, 1984 I announced in the House that I had received a letter from Sri N. Raghava Reddy, the Leader of the Communist Party of India (Marxists) in the Andhra Pradesh Legislative Assembly stating that Sri M. Omkar, M. L. A. was expelled from the Communist party of India (Marxists). On that Sri M. Omkar pleaded that he should be allowed to retain his identity in the House as a member of the Communist Party of India (Marxists) in view of the fact that he was elected as a condidate of the Communist Party of India (Marxists) in the elections and expressed his desire to continue to be a member of that party for ever, He had further stated that so far as the procedure of the Legislature was concerned he neither submitted his resignation nor informed that he would join another party.

Sri N. Raghava Reddy, the Leader of the Communist Party of India (Marxists), refuted the contention of Sri M. Omkar and stated that it would not be fair to treat him as a member of their party when he was expelled from it.

Sri A. Madan Mohan, :— the Leader of the Opposition, had while supporting the contention of Sri N. Raghava Reddy stated that when a leader of the particular political party gave a letter to

the Speaker informing that such and such member was no more a member of that party, the Speaker has to accept it.

Any change in the party affiliation of a member has to be brought to the notice of the Speaker either by the Leader of the Party which expelled him from the Party, or the Leader of the Party into which he was admitted along with the letter received from the member concerned. When such information is received, the Speaker has no option except to announce the House the contents of the letter.

In these circumstances I hold that Sri M. Omkar, should hereafter be treated to be an independent member, as he is no longer a member of the Communist Party of India (Marxists) from which Legislature Group he has been expelled.

Sri M. Omkar :— Sir, point of order. నేను యిప్పటికీ డిఫరెంట్ పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీస్తున్నాను. వినండి. తమరు రూలింగు యిచ్చినారు. తమకు నా లెటరు యిచ్చినాను. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అనేది మాది ఒక ప్రత్యేకమైన పార్టీ యేర్పడింది. దీనికి నేను రాష్ట్ర కమిటీకి సెక్రటరీగా యెన్నిక అయినాను. తర్వాత నన్ను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీగానే యిక్కడ నుంచి డ్రాప్ చేయండని, నాకు వేరే సీట్ ఎలాట్ చేయాలని నేను లెటరు యిచ్చినాను. అది కూడా తమరు యెందుకు చదవరు? యిదివరకు ప్రిసిడెంట్స్ ఉన్నాయి. ఇప్పుడు సమస్య యేమిటంటే నా లెటరు ముట్టక ముందు తమరు రూలింగు యిచ్చినారు. ఆ విషయంలో నేను ధిక్కరించడం లేదు. కాని ఆ ప్రస్తావన యేదైతే ఉందో నా వాదాన్ని సౌలభ్యం చేసే దృష్ట్యా వాడుతున్నాను. కాని తమను ధిక్కరించే ఉద్దేశ్యంతో మాత్రం చేయడం లేదు. పాయింట్ ఆఫ్ ఆర్డరు యేమిటంటే వాస్తవానికి నా లెటరు అందకముందు తమరు ఆ రకంగా అభిప్రాయపడితే ఒక తీరుగా ఉండేది. నా లెటరు తమకు మొన్న యిచ్చినాను. ఇదివరకు కూడా యీ హౌస్‌లో సాంప్రదాయం యేమిటంటే యిండిపెండెంటుగా యెన్నుకోబడిన సభ్యుడు హౌస్‌లోనికి వచ్చిన తర్వాత యేదో ఒక గ్రూపును, ఫ్రంట్‌ను ఫారమ్ చేసికొన్నారు. డెమక్రటిక్ ఫ్రంట్, డెమక్రటిక్ గ్రూప్ అని యీ రకంగా చేస్తున్నారు. తరువాత వారు ఒక లీడర్‌ను ఎన్నుకొని అది తమకు యివ్వడం తమరు హౌస్‌లో ఆ పేరుతో ప్రకటించడం జరిగింది. తమరు అంటే తమరేకాదు గతములో స్పీకర్స్ కూడా యీ రకంగా చేసినారు. కౌన్సిల్‌లో కూడా ఆ రకంగా జరిగింది. అందువల్ల యెప్పుడయితే ఆ రాష్ట్రపార్టీ యేర్పడిందో దానిని నేను వాయిదాలుగా ఉన్నాను నేను రాష్ట్ర కమిటీకి సెక్రటరీగా ఎన్నుకోబడ్డాను.

మిస్టర్ స్పీకర్ :— మీరు పార్టీ యెప్పుడు పెట్టినారు.

శ్రీ ఎం. ఓంకార్ :— నన్ను బహిష్కరించిన తరువాత, 4 రోజుల క్రిందట పెట్టినాను.

మిస్టర్ స్పీకర్ :— మీరు నాలుగు రోజులు క్రిందట పార్టీ పెట్టినారు. Shall I recognise it ? How can I recognise it unless the Election Commission recognises ?

శ్రీ ఎం. ఓంకార్ :— అదికాదు. నా పాయింట్ వినండి.

Mr. Speaker :— No, I do not recognise it.

శ్రీ ఎం. ఓంకార్ :— ఆ విధంగా చేయడానికి వీలులేదు. ఏ పార్టీ పెట్టకుండా హౌస్‌లో అప్పటికప్పుడు కూర్చుని పేరుయిస్తే తమరు ప్రకటించినారు. కనుక తమరు దీనిని ప్రకటించకుండా ఉండడానికి లేదు.

Mr. Speaker :— Please here me. Unless you party is recognised by the Election Commission......

శ్రీ ఎం. ఓంకార్ :— ఎవరు రికగ్నైజ్ చేయాలి ?

మిస్టర్ స్పీకర్ :— ఎలక్షన్ కమీషన్ చేయాలి.

శ్రీ ఎం. ఓంకార్ :— అదే కనుక అయితే పి. రామచంద్రారెడ్డిగారిని యిక్కడ యే పేరుతో నాయకుడని పిలవబడినారు ?

మిస్టర్ స్పీకర్ :— అది గ్రూపు.

శ్రీ ఎం. ఓంకార్ :— అది గ్రూపు అయినా, పార్టీ అయినా మేము యేదయితే యిస్తామో ఆ పేరుతో పిలవాలి. నా పార్టీపేరు పెట్టుకోవడానికి నాకు హక్కు ఉంది.

మిస్టర్ స్పీకర్ :— పెట్టుకోండి. నేను కాదన్నానా ?

శ్రీ ఎం. ఓంకార్ :— నా పార్టీ పేరు పెట్టడానికి హక్కు నాకుఉంది, నా పార్టీ కార్యకర్తలకు ఉంది. నా ప్రజలకు ఉంది. కాని ఫలానాపేరు పెట్టుకోవాలని చెప్పడానికి తమకు లేదు; కదా.

మిస్టర్ స్పీకర్ :— నేను గుర్తించాలనిలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— తమరు గుర్తించవలసి వస్తుంది. ఆ విధంగా తమరు గుర్తించక తప్పదు.

మిస్టర్ స్పీకర్ :— లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— నాది మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ. తమరు యిండిపెండెంటు అని చెప్పడానికి హక్కుయేమిఉంది ?

**Mr. Speaker :— You may call any name, I do not mind.**

శ్రీ ఎం. ఓంకార్ :— నా సబ్మిషన్ ఏమిటంటే ఇప్పుడు దీనిని మరల ఒకసారి పునరాలోచన చేయండి. నా కోరిక ఏమిటంటే ఇది మంచి సాంప్రదాయం కాదు. నేను ఒక పార్టీని పెట్టుకొని పెటిషన్ ఇచ్చిన తర్వాత కూడ తమరు ఈ విధంగా చేయడం మంచిది కాదు. రైటు తీసుకున్నా నాకు అభ్యంతరంలేదు. దీనిని పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— అట్లాగే ఓ. కె.

## CALLING ATTENTION MATTERS

### re : Revision of Regularisation of Services of Deputy Tahasildars in Zone V

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్):— అరు సూత్రాల పథకం క్రింద తాసిల్దారుపదవికి నియామకపు యూనిటు ఒక జోనుగా ఉన్నది. ఏవ జోనులో కరీంనగరు, అదిలాబాదు, వరంగల్లు, ఖమ్మం జిల్లాలు ఉన్నాయి. డిప్యూటీ తాసిల్దారు పదవి జిల్లా కేడరుపదవి నియమావళి ప్రకారం డిప్యూటీ తాసిల్దార్ల పదవికి కలెక్టరు నియామకపు అధికారి.

తాసిల్దార్ల ప్యానల్ జోనువారిగా తయారు చేయబడుతుంది. తాసిల్దార్ల ప్యానలు తయారు చేయడానికి జోనులోని అన్ని జిల్లాలకు చెందిన డిప్యూటీ తాసిల్దారు తమ పదవులలో సర్వీసు రెగ్యులరైజు అయిన తేదిల ప్రకారం వరుసక్రమంలో చేర్చబడతారు. నియామకపు అధికారి కలెక్టరు అయినందున ఆయనే డిప్యూటీ తాసిల్దార్ల సర్వీసు రెగ్యులరైజేషను తేదీలను నిర్ణయిస్తారు.

(మిస్టర్ డిప్యూటి స్పీకర్ ఇన్ ది చైర్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబార్డినేటు సర్వీసు నియమావళి ప్రకారం ఒక వ్యక్తి సర్వీసు లేక కేడరులోని సీనియారిటిని అట్టి సర్వీసు లేక కేడరులో ప్రథమ నియామకపు తేది ఆధారంగా నిర్ణయిస్తారు. సదరు నియమావళిలోని 23 (బి) నియమం ప్రకారం ఉద్యోగి చేర్చబడిన ప్యానలు సంవత్సరంలో రెండునెలలకు తక్కువ కాని కాలంపాటు ఆ కేదరులో నిరంతరాయంగా డ్యూటీలో ఉన్న తేదినుండి ప్రొబేషను ప్రారంభించవలసి ఉంటుంది. అందువల్ల డిప్యూటీ తాశీల్దారు క్యాటగిరికి నియమితుడైన ఉద్యోగి తాలూకు రెగ్యులరైజేషను తేదిని, ఆయనను ప్యానలులో చేర్చిన ఏడాదిలో ఆయనపై క్యాడరుతో రెండు మాసాలపాటు నిరంతరాయంగా పనిచేసిన తేదినుండి పరిగణించాలి. అయితే జోనులోని కొందరు కలెక్టర్లు, డిప్యూటి తాశీల్దార్ల ప్యానలు సంవత్సరంలో డిప్యూటి తాశీల్దార్లుగా రెండు మాసాలపాటు నిరంతరాయంగా పనిచేయనప్పటికి, ప్యానలు తేదీనుండి వారి సర్వీసులను రెగ్యులరైజు చేశారు. ఇలా చేయడం నియమావళికి విరుద్ధం.

పదవీ విరమణ వయస్సును 58 నుండి 55 సంవత్సరాలకు తగ్గించినందువల్ల 28-2-1983 నుంచి తాశీల్దారు క్యాడర్లలో అనేక ఖాళీలు ఏర్పడినాయి. కలెక్టర్లు తాము డిప్యూటీ తాశీల్దారను రెగ్యులరైజు చేసిన తేదీలను పేర్కొంటూ వారి వారి పేర్లను తాశీల్దార్ల ప్యానలులో చేర్చాలని కోరుతూ ప్రతిపాదనలు పంపారు. కొందరు ఉద్యోగులకు సంబంధించినంతమటుకు ఇవి నియమావళి ప్రకారం లేదు భూమి శిస్తు కమీషనరు, కలెక్టర్లు తెలియజేసిన రెగ్యులరైజేషను తేదీల ఆధారంగా 5వ జోనులో డిప్యూటీ తాశీల్దార్ల పేర్లను ఒక క్రమంలో రూపొందించారు. కమీషనరు పంపిన వివరాల ఆధారంతో ప్రభుత్వం తాశీలార్లు అడ్‌హాక్ ప్యానలును 1983 జూలైలో ఆమోదించింది.

డిప్యూటీ తాశీలార్లు కనీసం రెండుమాసాలపాటయినా పనిచేసి వుండాలన్న షరతును జోనులోని ఇతర కలెక్టర్లు పాటించలేదని, అందువల్ల డిప్యూటీ తాశీల్దార్ల రెగ్యులరైజేషను తేదీలలో అవకతవకలు జరిగాయనీ ఇందువల్ల తమ ప్రొమోషన్లు అవకాశాలకు భంగం వాటిల్లాయని ఆరోపిస్తూ ఖమ్మం జిల్లాలోని డిప్యూటీ తాశీల్దార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు.

మండలాలలోని డిప్యూటీ తాశీల్దార్ల సవివరమైన సర్వీసు వివరాలను కలెక్టర్లనుండి పొంది, వాటిని సమర్పించిన భూమిశిస్తు కమీషనరును సంప్రదించిన మీదట ఈ విషయాన్ని పరిశీలించడమైనది. సాధారణ నియమం 33 (ఎ) సడలింపుకు లోబడి ప్యానల్ సంవత్సరంలో డిప్యూటీ తాశీల్దారుగా పనిచేసిన, లేదా పనిచేయలేదనే విషయంతో నిమిత్త లేకుండా ప్యానల్‌లో వారిని చేర్చడం జరిగిన తేది లగాయతు కొన్ని కేసులకు సంబంధించి సర్వీసుల క్రమబద్ధీకరణకు ఉత్తరువులు జారీ చేయడం జరిగినవి కలెక్టర్లు సమర్పించిన వివరాల నుండి గమనించడమైనది. ఉదాహరణకు 1974-75 ప్యానల్‌లో చేర్చిన కొందరు వ్యక్తులు ఆ తరువాత సంవత్సరాలలో తమ ప్రొబేషను ప్రారంభించారు అయితే 1974-75 ప్యానల్ తేది అయిన 1-5-1974 తేది లగాయతు వారి సర్వీసుల క్రమబద్ధం చేయడం జరిగింది. ఇది నియమావళి ప్రకారం లేదు. కలెక్టర్లతో సంప్రదించిన మీదట నియమావళి ననుసరించి డిప్యూటీ తాశీల్దార్ల కేడరులో క్రమబద్ధకరణ తేదీలను సవరించవలసిందిగాను, తాశీల్దార్ల క్రొత్త ప్యానల్ తయారుచేయడం కోసం, ఆమోదించడం కోసం, సవరించిన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగాను, భూమిశిస్తు కమీషనరును కోరడమైనది. ఈలోగా ప్యానల్‌లో చేర్చిన డిప్యూటీ తాశీల్దార్లలో 5 గురు మినహా మిగతావారిని ఇదివరకే ప్రమోటు చేయడం జరిగింది. 9-9-1983 తేదిన రెవిన్యూ శాఖ మంత్రిగారు శాసనసభకు తెలియజేసిన రీతిగా లోగడ ప్రభుత్వం ఆమోదించిన ప్యానల్‌ను అమలుపరచడం జరగలేదు. 24-8-1983 తేది తర్వాత ప్యానల్ నుండి పోస్టింగులేవి ఇవ్వడంలేదు. ఈ విషయం భూమిశిస్తు కమీషనరు పరిశీలనలో ఉన్నది. ఆయన నుండి నివేదిక అందవలసి ఉంది. లోగడ చేసిన తాశీల్దార్ల ప్యానలు అడ్‌హాక్

ప్రాతిపదికపై మాత్రమే ఆమోదించినదని ఈ సందర్భంగా తెలియజేయడమైంది. నోటీసు ఇవ్వకుండానే నియామకాన్ని రద్దు చేయవచ్చుననే షరతుకు లోబడి, ప్రమోషన్లను కూడ 10 (ఎ)(1) అసాధారణ నియమం క్రింద తాత్కాలికంగానే ఇవ్వడం జరిగింది. తదనుసారంగా, నియమాల ప్రకారం రెగ్యులరైజేషను తేదీలలో సవరణ జరిగినందున, దరిమిలా కొత్త ప్యానలును ఆమోదించవలసి వచ్చినందున ఇదివరకే ప్రమోటు అయిన కొందరు డిప్యూటీ తాసిల్దార్లు రివర్టు కావలసి వస్తుంది.

1982-83 అడ్‌హాక్ ప్యానలులో చేర్చబడి తాసిల్దార్లుగా ప్రమోటు అయిన కరీంనగరు జిల్లాలోని కొందరు డిప్యూటీ తాసిల్దార్లు పరిపాలన ట్రిబ్యునలులో రెప్రజెంటేషను పిటీషను పైలుచేసి 1984 ఫిబ్రవరి చివరిదాకా తాసిల్దార పదవి నుండి రివర్టుచేయబడకుండా తాత్కాలిక ఉత్తర్వులను పొందారు. అంతేకాకుండా ట్రిబ్యునలు తాత్కాలిక స్టే ఉత్తర్వులను రద్దుచేయ రాదంటూ హైకోర్టు నుండి కూడ ఉత్తర్వులను పొందినారు.

భూమిశిస్తు కమీషనరు నుండి సవరించిన ప్రతిపాదనలు అందిన తరువాత ఈ విషయాన్ని పరిశీలించి, తగిన నియమాలను పాటిస్తూ సవరించిన ప్యానలును ఆమోదించడం జరుగుతుంది.

Sri K. Venkateswara Rao :— The facts as mentioned by the Minister are not entirely true.

Sri S. Jaipal Reddy :— I would like to make a submission. This question has been discussed earlier in the House. Now, the same Question has been brought in here in a different fashion. The details of the question are so cumbersome and they can neither be discussed nor a decision arrived at on the floor of the House. I, therefore, suggest that the Hon'ble Revenue Minister to call for a meeting with all such Legislators that are interested in the problem and let him also ask the Prinicipal Secretary Revenue and Land Revenue Commissioner to attend the meeting to sort out the issues.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సభ్యులకు మనవి చేశాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— జయపాల్‌రెడ్డిగారు చెప్పింది ఏమిటంటే ఇదివరకు కరీంనగరు జిల్లా విషయంలో అన్యాయం జరుగుచున్నదని ప్రశ్న వచ్చింది. ఇపుడు ఖమ్మం జిల్లాలో అన్యాయం జరుగుచున్నదని ప్రశ్న వచ్చింది. ఈ రెండు ప్రశ్నలకు సంపూర్ణమైన పరిష్కారము జరగలేదు పేర్లుగల సీనియారిటీ లిస్టుంది. తమరి ఛాంబరులో కమీషనరును, ప్రిన్సిపల్ సెక్రటరీని, రెవిన్యూ మంత్రిని, ఇతర ఇంటరెస్టెడ్ లెజిస్లేటర్సుతో కలిపి డిస్కస్ చేయటానికి ప్రభుత్వము అంగీకరించవలసిందిగా మీద్వారా కోరుతున్నాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— వారు వేయని ప్రశ్న వేస్తున్నాను. అంతకు ముందు ప్రశ్న వేసినవారు, అందరితో సూత్రప్రాయంగా, అధికారికంగా ఒక సమావేశము ఏర్పాటుచేస్తే వివరంగా చర్చించే అవకాశం వుంటుందని అంటే పరిశీలన చేస్తానని అన్నారు. అలా అనేదానికన్నా ఒప్పుకుంటున్నానని అంటే సరిపోతుంది కదా -

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సభ్యులు యిచ్చిన సలహాను నేను కాదనడంలేదు. సమావేశము ఏర్పాటుచేసే తేదీని, సమయాన్ని తరువాత తెలియజేస్తాను.

Sri K. Venkateswara Rao ;— Let the Minister give a categorical assurance that this subject will be discussed at length with all the Legislators. Let him announce the date also.

re : Examination of Part II
Final year M. B; B. S. Students

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఎం. బి. బి. ఎస్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు పార్టు-II పైనలు పరీక్ష తేదీలను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇప్పటివరకు ఖరారు చేయలేదు.

తేదీలను ఖరారు చేయటానికి ప్రస్తుతం ఈ క్రింది కార్య విధానాన్ని అనుసరిస్తున్నాను.

(ఎ) భారత వైద్యమండలి నిబంధనల ప్రకారం, ఒక కేలండరు సంవత్సరంలో విశ్వవిద్యాలయం పరీక్షలు రెండుకంటే ఎక్కువసార్లు జరపకూడదు. దీనిని ఖచ్చితంగా అమలు చేస్తున్నారు.

(బి) విద్యా విషయక పరిస్థితులను, ఒక్కొక్క బ్యాచికి చెందిన విద్యార్థుల సమస్యలను దృష్టిలో వుంచుకొని ఎన్నికైన క్లాసు రెప్రజెంటేటివ్ పరీక్ష జరపవలసిన తాత్కాలిక తేదీ సూచిస్తారు. మెడిసిన్, సర్జరీ, ఆబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ ప్రొఫెసర్లను సంప్రదించి పైనలు ఇంటర్నల్ అసస్‌మెంటు తేదీలను కూడా ఖరారు చేస్తారు. ఈ బ్యాచికి ఈ క్రింది తేదీలను నిర్ణయించడమయింది.

| | |
|---|---|
| మెడిసిన్ | 27-3-1984 |
| సర్జరీ | 23-3-1984 |
| ఆబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ | 30-3-1984 |

(డి) ఉస్మానియా, గాంధీ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు అన్ని పరిస్థితులను పరిశీలించిన తర్వాత థీరీ, ప్రాక్టికలు పరీక్షలు నిర్వహించటానికి తగిన తేదీలను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ ఆఫ్ మెడిసిన్ డీన్‌కు సిఫారసు చేస్తారు. ఆ డీను

తిన అభిప్రాయాలను విశ్వవిద్యాలయానికి తెలియజేసిన్న తర్వాత, ఆఖరున విశ్వవిద్యా లయం పరీక్షల తేదీని నిర్ణయించి ప్రకటిస్తుంది.

12-1-84, 3-2-1984 తేదీలలో క్లాసు రెప్రజెంటేటివ్ సమర్పించిన విజ్ఞాపనలను ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపాలు పరిశీలించారు. ఆయన ఈ క్రింది తేదీలు సూచిస్తూ 15-2-84న డీన్‌కు ఒక లేఖ వ్రాశారు.

| | |
|---|---|
| మెడిసిన్ | 17, 19 ఏప్రిల్ 1984 |
| సర్జరీ | 23, 25 ఏప్రిల్ 1984 |
| అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ | 27, 30 ఏప్రిల్ 1984 |

1984, ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇ. ఎన్. టి., ఎస్. పి. ఎం. ఆప్తమాలజీ పరీక్షలు నిర్వహించాలని విశ్వవిద్యాలయం నిర్ణయించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన పై తేదీలను సూచించారు. 1984, మార్చి నెలలో ప్రీ ఫైనలు పరీక్షలు కూడా జరగవలసి వుంది. ఉస్మానియా వైద్య కళాశాలకు చెందిన 57 మంది విద్యార్థులలో 25 మంది ఇ. ఎన్. టి, ఎస్..పి. ఎం., ఆప్తమాలజీలో తప్పారు. వారు ఈ పరీక్షలకు కూడా హాజరవుతున్నారు.

అక్రమ పద్ధతులకు, ప్రతీకార చర్యలకు సంబంధించి వ్రాత పూర్వకమైన విజ్ఞాపన ఏదీ ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపాలుకు అందలేదు. అయినప్పటికీ ఇది ప్రాథమికంగా విశ్వవిద్యాలయానికి సంబంధించిన విషయం.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ మెడికల్ ఎడ్యుకేషన్‌లో రెండు ముఖ్య యిష్యూలు ఉన్నాయి. మంత్రిగారు ఏప్రిల్ నెలలో మెడిసిన్ విద్యార్థుల ప్రాక్టికల్స్ జరుగుతాయంటున్నారు. మంత్రిగారు చదివింది ఏమిటో నాకు అర్థంకాలేదు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— నేను చదివింది మెడిసిన్, సర్జరీ, అబ్‌స్టెట్రిక్స్ అండ్ సైకాలజీ ప్రొఫెసర్లను సంప్రదించి పైనలు ఇంటర్నల్ అసెస్‌మెంటు పరీక్ష తేదీలను ఖరారు చేస్తారన్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— థియరీస్‌కు సంబంధించినంతవరకూ పరీక్షలు మార్చి22 నుంచి 29 తేదీలవరకూ అన్నారు. ఇవి ప్రాక్టికల్స్ పరీక్షలా, ఇంటర్నల్ ఎసెస్‌మెంటు గురించా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— 12-1-84. 3-2-1984 తేదులలో క్లాసు రిప్రజెంటేటివ్స్ సమర్పించిన విజ్ఞాపనలను ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపాలు పరిశీలించి ఆయన యీ క్రింది తేదీలు సూచిస్తూ 15-2-84న డీన్‌కు ఒక లేఖ వ్రాశారు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇలా పరీక్షల తేదీలు పొడిగించుకుంటూ పోతూ ఉంటే పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటంలాగా ఉంది. రకరకాల కారణాలు చూపిస్తూ విద్యార్థికి అనుకూలంగా యీ పరీక్షల డేట్స్ మారుస్తున్నారు. ఒకసారి మంచినీరు లేదని కొంతమందికి సిలబస్ పూర్తికాలేదని, ఎండలని, చలిఅని అనేక కారణాలతో పరీక్షలు వాయిదా వేస్తున్నారు. మెడిసిన్ ఫైనల్ స్టూడెంట్సుకు పరీక్షలు ఒకసారి మార్చిలో జరుపుతామని, మరల ఏప్రిల్‌లో అంటూ యిలా పైకిపోతున్నారు. ఇట్లా పరీక్షలు తేదీలు మరుస్తూ విద్యార్థుల గొంతుకలు కోయకూడదు. ఇపుడు యూనివర్సిటీ అటానమ బాడీ అంటున్నారు, ఈ అటానమస్ అంతా ఏవిధంగా జరుగుతుందో అందరికీ తెలుసు ఇపుడు పరీక్షలు విధానం చాలా లోపభూయిష్టంగా ఉంది. ఎగ్జామినర్స్ బయటవారు కొందరు, యూనివర్శిటీ ఎగ్జామినర్సు కొందరు ఉంటారు. వారు యీ విద్యార్థులతో పరీక్షలలో వైట్ పేపరుమీద పేరే నోట్ చేసుకుంటారు. లేకపోతే క్వశ్చన్ పేపర్లు విద్యార్థులచేత పెన్సిల్‌తో వ్రాయించి తరువాత ఎగ్జామినర్స్ ఇంకుతో వాటిమీద ఆన్సర్స్ వ్రాసి వారికి యిష్టమువచ్చినవారిని పాస్ చేసుకుంటున్నారు. అందువల్ల కష్టపడి పాస్ కావలసిన విద్యార్థులు పాస్ కాకుండా ఫెయిల్ అవుతున్నారు. ఏమీ చదువురానివారు పాస్ అవుతున్నారు. రికమెండేషన్స్ ఉన్నవారు పాస్ అవుతున్నారు. ఇట్లా మెడికల్ డిపార్టుమెంటు అంతా కసాయివారి డిపార్టుమెంటుగా వుంది. మెడిసిన్ చదువు చిన్న చదువుకాదు. కాని పిల్లలను పంపుతాము అని బెదిరించేవారిని పాస్ చేస్తూ, రాజకీయ లక్షలతో పాస్‌చేస్తూ ఉంటే యీ తెలుగుదేశం ప్రభుత్వం యీ దుర్మార్గమైన చర్యలు అరికట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— సభ్యులు చెప్పినంత ఆందోళనకరంగా యేమీ రిప్రజెంటేషన్స్ రాలేదు. స్టూడెంట్సు తరఫునుంచి కూడా రిప్రజెంటేషన్స్ రాలేదు. సభ్యులు అన్యాయాలు జరుగుతున్నాయంటున్నారు కాబట్టి స్పష్టంగా ఒకటి రెండు కేసులు పెడితే దానిమీద ఎంక్వయిరీ వేయించి తగుచర్య తీసుకుంటాను. విశ్వవిద్యాలయంవారి చేత కూడా ఎంక్వయిరీ చేయిస్తాను.

1-30 a.m శ్రీ ఎం. ఓంకార్ :— సిస్టం చాలా డిఫెక్టివ్‌గా వుంది. రీవాల్యుయేషన్‌కు కాని రీకౌంటింగు కాని వీలులేదు. మార్కులు పెన్సిల్‌తో వేసి, వైట్ పేపర్‌మీద పెట్టి వెడ తారు. ఎగ్జామినర్స్ గ్రూప్ వారిని పాస్‌చేయాలి, చేయకూడదు. అనేది వారి ఇష్టాను సారంగా పెన్సిల్‌తో వేసినవి కొట్టివేసి మార్కులు వేస్తారు. అసలు ఈ సిస్టంనే మార్చ వలసిన అవసరం వుంది. ఇది చాలా తీవ్రమయినది. తెలుగుదేశం పార్టీలో డాక్టర్లున్నారు ఆ పార్టీ సభ్యుల పిల్లలు డాక్టర్స్. ఇంకా చదువుకునేవారు కూడా ఉండే ఉంటారు. కావాలంటే వారిని అడగమనండి. మంత్రిగారు అంటున్నట్లు స్పెసిఫిక్‌గా కంప్లయింట్ ఇస్తే, ఆ పిల్లలు తప్పకుండా ఫెయిల్ అవుతారు. ప్రొఫెసర్ల చుట్టూ తిరిగినవారే పాసవుతారు. ఈ విధానాన్ని సరిచేస్తారా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అటువంటిదేమీ లేదు. ఏమైనా సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొంటాను. విశ్వవిద్యాలయ అధికారులను ఈ విషయాలు చెప్పగలదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— అసలు ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ సిస్టమే మన దేశ విధానాలకు పనికిరాదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దీనిని అబాలిస్ చేస్తే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— పరిశీలిస్తాను.

re : Acute Shortage of X-Ray Films in Government Hospitals in the State

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— రాష్ట్రంలోని క్రింది ఆసుపత్రులలో ఎక్స్‌రే యంత్రాలు ఉన్నాయి.

| | | |
|---|---|---|
| 1. విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలుపుకొని బోధనా ఆసుపత్రులు | .... | 9 |
| 2. హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలోని ఆసుపత్రులు | .... | 16 |
| 3. హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రులు | .... | 17 |
| 4. జిల్లా క్షయ కేంద్రాలు | .... | 22 |
| 5. ప్రభుత్వ తాలూకా ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | .... | 136 |
| 6. క్షయ ఆసుపత్రులు | .... | 5 |
| | | 205 |

ఈ ఆసుపత్రులకు ఎక్స్‌రే ఫిల్ములు సరఫరా చేస్తున్న పరిస్థితిని గురించి హైదరాబాదులోని మెసర్సు హిందూస్తాన్ ఫోటో ఫిల్ముల తయారీకంపెనీని విచారించడం జరిగింది. ఆసుపత్రులు ఆర్డరుచేసిన మేరకు కంపెనీ సకాలంలో వెనువెంటనే సరఫరా చేస్తున్నదని, ప్రస్తుతానికి సరఫరాలో కొరత ఏమీ లేదని వారు తెలియజేసారు.

బిల్లులపై ఎక్స్‌రే ఫిల్ములు కొనుగోలు చేయటానికి కావలసిన మొత్తాన్ని అబ్‌స్ట్రాక్టు కంటింజెంటు బిల్లులపై డ్రా చేసి, ఎక్స్‌రే ఫిల్ములు సేకరించేందుకు ఆ కంపెనీకి నగదు చెల్లించడానికిగాను ప్రభుత్వం డైరెక్టు డిమాండింగు అధికార్లు అందరికీ అనుమతి ఇచ్చింది. ఇందువల్ల సరఫరాకు ఎట్టి ఇబ్బంది ఏర్పడదు. హైదరాబాదులోని మెసర్సు

హింధూస్థాన్ ఫోటో ఫిల్ముల తయారి కంపెనీ తమకు ఎక్స్‌రేఫిల్ములు సరఫరా చేయటం లేదని ఏ ఆసుపత్రు నుండి పిర్యాదు అందలేదు. ఎక్స్‌రే ఫిల్ముల నిల్వ పరిస్థితిని, వాటిని పొందటంలో ఏవైనా కష్టాలు ఎదుర్కొంటున్నయితే వాటి వివరాలు గురించి తెలియ జేయవలసిందని ఆరోగ్య వైద్యశాఖ డైరెక్టరుచే ఆసుపత్రులకు ఒక సర్క్యులరు జారీ చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారు ఎక్స్‌రే ఫిల్మ్ కొరతలేదు అంటున్నారు. ఉస్మానియా వైద్యశాలలో ఫిల్మ్ లేదనడం నా ప్రత్యక్ష అనుభవం. నల్గొండ డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్స్‌లో గల ఒకే ఆసుపత్రిలో ఇ. సి. జి. సౌకర్యం ఉంది. కానీ కేవలం నాలుగయిదు రూపాయల ఖరీదుచేసే గ్రాఫ్ కాగితం మాత్రం లేదు. పరిస్థితి ఈరకంగా ఉంది. మంత్రిగారిని ఒక ఆర్డర్ వేయమని కోరుతున్నాను. ఏమంటే ఎక్కడైనా ఫిల్మ్ లేదని కంప్లయింట్ వస్తే చర్యతీసుకుంటామని ఆదేశమిస్తారా ? ప్రతి పేషెంటూ వచ్చి కంప్లయింట్ చేసే అవకాశం ఉండదు కదా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— గత వేసవి కాలంలో విద్యుత్ లోపంవల్ల కొంత ఆలస్యం జరిగినమాట వాస్తవమే. దీనిని దృష్టిలో పెట్టుకుని హాస్పటల్ అధికార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదీ కాక కంపెనీల నుండి వచ్చే బిల్లులకు పేమెంట్ చేయడం డిలే కావడంతో కూడా ఈ రకంగా జరిగింది. కంప్లయింట్స్ ఉంటే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— డిలే ఏ కారణంతో జరిగినా అది పేషెంట్స్‌కు అనవసరం. కనీసం అయిదారు రూపాయల ఖరీదుచేసే ఇ. సి. జి. గ్రాఫ్ కూడా లేని పరిస్థితి ఉంటే ఎట్లా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ప్రస్తుతం దానికి, పేమెంటుకు సంబంధంలేదు. ఇంతకు విషయం చెప్పాను. పేమెంటు సక్రమంగా జరగడానికి గాను అవసరమైతే కంటింజెంట్ పేమెంటుకు కూడా వీలు కల్పించబడింది.

## PAPERS LAID ON THE TABLE

**re : Amendments issued to the A. A. Municipalities Election of Members of Committees.**

Sri Y. Ramakrishnudu :— Sir, I beg to lay on the Table a copy of certain amendments issued to the Andhra Pradesh Municipalities Election of Members of Committees (under sections 43 and 74 of the Andhra Pradesh Municipalities Act, 1965) Rules issued in G.O.Ms. No, 617, HMA & UD (M.A.) Department dated 30-9-1983 and published at pages 1-2 of the Rules Supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette No. 32 dated 4-10-1983

as required under sub-section (4) of section 326 of the Andhra Pradesh Municipalities Act, 1965.

re : Urban Development Authority (Tirupathi) Rules 1983.

Sri I beg to lay on the Table a copy of the Urban Development Authority (Tirupati) Rules, 1983 issued in G. O. Ms. No. 713, M. A. dated 11-11-1983 and published at pages 1-2 of the Rules Supplement to Part-I Extraordinary of the Andhra Pradesh Gazette No. 36, dated 18-11-1983, as required under sub-section (3) of section 58 of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

Mr. Deputy Speaker :— Papers laid

## GOVERNMENT BILL

### The Andhra Pradesh District (Formation) Amendment Bill 1984

Sri P. Mahendranath :— Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh District (Formation) Amendment 1984.

Mr. Deputy Speaker :— Motion moved. The question is :

That leave be granted to introduce the Andhra Pradesh Districts (Formation) Amendment Bill 1984.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

### Annul Financial Statement (Budget) for 1984-85 (General Discussion)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఈ నెల 16వ తేదీన రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ ఈ బడ్జెటు, ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకూ, అదే రకంగా రాష్ట్ర సమగ్ర ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగలదని చెప్పడానికి సంతోషిస్తున్నాను. జనవరి 83, 9వ తేదీన ఈ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేటప్పటికి రు. 26 కోట్ల లోటును ఈ రోజు ప్రతిపక్షంలో కూర్చున్న కాంగ్రెస్ పెద్దలు అప్పచెప్పారు. అప్పటి నుంచి నేటివరకూ ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చాలా సక్రమంగా అదుపులో పెట్టుకుంటూ వచ్చిందనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. రు. 26 కోట్ల లోటును ఓవర్ డ్రాఫ్టును తీసివేయడమే కాక, అనేక అభివృద్ధి పథకాలు చేపట్టడమే కాక, ఫైనాన్షియల్ మానేజ్‌మెంటును సక్రమంగా చేసిందని చెబుతున్నాము. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాకుండా

ప్రపంచంలోనూ, మన దేశంలోనూ పెరిగిన ఇన్‌ఫ్లేషన్ స్థితి రాకుండా, ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సక్రమంగా నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోగల ప్రణాళిక శాఖమంత్రి చవాన్‌గారుకానీ, ఇతరులుకానీ కేంద్రంలోగల వారు చాలామంది మనను ప్రశంసించారు. ఈ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్భంలో ప్రభుత్వం చేసిన, చేయదలచుకున్న పనులను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు రాజశేఖరరెడ్డిగారు అన్నగారి సంవత్సర పరిపాలన గురించీ గవర్నరు ప్రసంగంలో మాట్లాడుతూ "సంవత్సరీకం" అనీ, జరిగిన హత్యా ప్రయత్నం గురించి "థమ్స్ అప్" అడ్వర్టయిజ్ మెంటు అనీ వ్యాఖ్యానించారు. వారికి తెలుగు దేశం చరిత్ర తెలియకపోవచ్చును. వారు కాంగ్రెస్ తరపున మాట్లాడుతారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారు తమ పరిపాలనలో సంవత్సరం పూర్తి కాకుండానే రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో తాలూకా స్థాయిలో, పంచాయితీ స్థాయిలో సంవత్సరం పూర్తికాగానే ఉత్సవం జరిపించండి అని అధికారుల ద్వారా ఇచ్చిన ఉత్తర్వులు రాజశేఖరరెడ్డిగారికి తెలియదా? అప్పుడు రాజకీయాలలో లేరు కనుక మరచిపోయి ఉండవచ్చును. లేకపోతే నేను ఆ కాంగ్రెసువాదు అమ్మ కాంగ్రెసు అని చెప్పి అనవచ్చు. ఎన్ని కాంగ్రెసులు ఉన్నాయో మనకు తెలియదు. జలగం వెంగళరావుది ఒక కాంగ్రెసు అయి ఉండవచ్చు. మర్రి చెన్నారెడ్డిది ఒక కాంగ్రెసు అయి ఉండవచ్చు. రాజశేఖరరెడ్డిగారు సంవత్సరీకం మీద మాట్లాడుతూ, అన్నగారి సంవత్సరం గురించి మాట్లాడే పరిస్థితులు మీకు మనవి చేస్తాను. ఇక్కడ ఎన్. టి. రామారావుగారు జనవరి 9న సంవత్సరం పూర్తి అయిన తరువాత ఉత్సవాలు జరిపితే, అక్కడ ఇందిరా కాంగ్రెసు 4 సంవత్సరాలు పరిపాలన పూర్తి అయిన తరువాత జరుపుకున్న ఉత్సవాల గురించి రాజశేఖరరెడ్డిగారు ఏమి మాట్లాడతారు? నేను మనవిచేసేది ఏమంటే ఇవ్వాళ మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ఆలోచించాలి, ఈ రాష్ట్ర గౌరవ ప్రతిష్ఠల గురించి, అవి ఇనుమడింపచేసే దాని గురించి తీసుకున్న చర్యలను హర్షించాలి. అంతేగానీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడం కాదు ఇవ్వాళ మనని ఈ శాసనసభకు పంపించిన సందర్భంలో మన బాధ్యత ఏమిటి మన వ్యవహారం ఏమిటి అని ఆలోచించాలి. భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఈ బడ్జెటు ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయడానికి సంకల్పించింది. కిలో బియ్యం రెండు రూపాయల చొప్పున రు. 120 కోట్లు ఖర్చుపెట్టి ఒక కోటి పదిలక్షల కుటుంబాలకు, పేద ప్రజలకు భారతదేశం ఏ రాష్ట్రంలో కూడా చేయని పథకం, కాంగ్రెసు పరిపాలిస్తున్న ఏ రాష్ట్రం కూడా ఈ పద్ధతిని, ఈ ఆలోచన చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం చేస్తున్నారా? నిన్నటివరకు రు. 7 కోట్ల రూపాయలు గృహ నిర్మాణం కోసం, ఏదయితే పేద ప్రజలు, శ్రమజీవులు, కష్టజీవులకు తీసుకున్నామో, ఇళ్ళు కట్టించామో, వాళ్ళు [illegible]లేనప్పుడు తిరిగి ప్రభుత్వం

రు. 7 కోట్లు ఖర్చు పెట్టడానికి ఒప్పుకుని నష్టపోయింది. ఈ సంవత్సరం ఈ బడ్జెటు ద్వారా విద్యుచ్ఛక్తి, ఇరిగేషను ఈ రెండు రంగాలకు పెరిగినమాట రాజశేఖరరెడ్డిగారు, మదన్‌మోహన్‌గారు విస్మరిస్తున్నారు. బడ్జెటులో 47 శాతం ఇరిగేషను, విద్యుచ్ఛక్తి రంగాలపైన పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఫైనాన్స్ పెంచడానికి ప్రయత్నం చేసున్నాం.

ఆరవ ప్రణాళికలో రు. 3,400 కోట్లు ఖర్చు పెట్టవలసివుంటే 6వ ప్రణాళిక మొత్తం 3 సంవత్సరాలలో ప్రభుత్వాన్ని ఏలిన కాంగ్రెసు పెద్దలు కేవలం రు. 15 కోట్లు కూడా ఖర్చు పెట్టలేక పోయారు. అంటే రు. 18 కోట్లు ఖర్చుకు ఇంకా 2 సంవత్సరాలలో మాత్రమే 2 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వుంది. వాళ్లకు చీటికీ మాటికీ ఢిల్లీ పరుగెడుతూ మంత్రులను ముఖ్యమంత్రులను మార్చుకునే కార్యక్రమంలో ఉండడమే సరిపోయింది. ఈ రాష్ట్రంయొక్క ప్రయత్నాలు 3 సంవత్సరాల్లో 6వ ప్రణాళికను విస్మరించి, వాళ్ళ మంత్రుల మార్చుకునే లిస్టుకోసం ఢిల్లీ పరుగెట్టడం, ఆ లిస్ట్ ఖరారు అయిన తరువాత, దించడం కోసం మళ్ళీ ఢిల్లీ పోవడానికే నెంబరు 1 రోడ్డులో వున్న సఫ్దర్‌గంజ్‌లో పడిగాపులు పడడం తప్పితే ఈరోజు 6వ ప్రణాళికలో ఖర్చుపెట్టవలసిన నిధుల గురించి మర్చిపోతున్నారు. ఇష్టం వచ్చినట్లు వాళ్లను తిట్టుకునే కార్యక్రమాల్లో మర్చిపోయారా? 6వ ప్రణాళిక చివరి 2 సంవత్సరాలలో 1983-84, 84-85 సంవత్సరాలలో ఖర్చుపెట్టిన రు. 2 వేల కోట్ల రూపాయలను కూడా ఈ తెలుగు దేశం ఖర్చు పెడుతున్నదీ అంటే దీనిలో ఇప్పుడు పనిచేసే ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉందనిచెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇవ్వాళ హై కమాండ్ కోసం, లో కమాండ్ కోసం తంటాలు పడవలసిన ప్రస్తావన ఇక్కడ లేదు. ఇక్కడ ఉన్నది సెల్ఫ్ కమాండ్. ఇవ్వాళ ఇక్కడ ఉన్న ప్రభుత్వం ఈ రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితిని కాపాడడానికి కష్టపడుతున్నది. ప్రణాళికల విధులను ఖర్చుపెట్టవలసిన స్థితిలో ఉన్నది. ఇన్‌ఫ్లేషన్ దేశంలో, ప్రపంచంలో పెరుగుతున్నది. రెండుసార్లు తుఫానులు వచ్చాయి. అయినా కూడా న్యూ టాక్స్ లేకుండా ఈ ప్రభుత్వం బడ్జెటు ప్రవేశపెట్టింది. కొందరు రు. 113 కోట్లు అంటున్నారు. నిజం కాదు. కేవలం రు. 40 కోట్లు మాత్రమేనని మనవి చేస్తున్నాను. బ్రాట్ ఓవర్ విరుదు రు. 76 కోట్లు కూడా కలిపిన తరువాత రు. 113 కోట్లు అయినది. అయితే ఇది టాక్స్ వేయకుండా ఉన్నది. రైతాంగం మీద కానీ, శ్రమజీవులమీద కానీ, కష్టజీవులమీద కానీ, అధికమైన భారాలు పెంచకుండా ఈ ప్రభుత్వం చూసిందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఆర్. టి. సి. రేట్లు పెంచమని దానిపైన వేసిన ఒక కమిటీ సిఫార్సు చేస్తే. ఇవ్వాళ తెలుగుదేశం పార్టీ ఆర్. టి. సి. రేట్లు పెంచకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తోంది. అదే కాకుండా సామాన్య ప్రజలందరి మీద పడే భారం హోటళ్ల రేట్లు. పెరిగిపోతున్న రేట్లు తగ్గించడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. మొత్తం ప్రైస్ ఇండెక్సు చూస్తుంటే మొత్తం

భారతదేశంలో 12.7 శాతం. ఇక్కడ మన రాష్ట్రంలో 8.2 శాతం మాత్రమే. ఇక్కడ పెరుగుదల కనపడదు. అంతేకాదు ఇక్కడ పెరుగుతున్న ప్రైస్ ఆలోచిద్దాము. నిన్నటి శాసన సభలో కేశవరావుగారు, మదన్ మోహన్‌గారు చెప్పినారు. కిలో బియ్యం మీద 20 పైసలు పెంచింది కేంద్ర ప్రభుత్వం అని. అంతేకాదు పంచదార మీద కిలోకి 25 పైసలు పెంచింది. కిరోసిను, బొగ్గుమీద పెంచింది. 25 శాతం చొప్పున పెంచుకుంటూపోతే దాని ప్రభావం రాష్ట్రాలమీద ఉన్నవాటికి డైవర్ట్ చేసి దానికోసం రాష్ట్రంలో అప్పుడప్పుడు పంచాయతీరాజ్ సదస్సులు పెట్టుకుంటున్నారు తప్ప, వైఫల్యాలు, దాని ప్రభావం ఫెడరల్ సిస్టాలు ఉన్నటువంటి రాష్ట్రాలమీద పడుతుంది.

1983-84 లో అన్నగారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టినతరువాత పబ్లిక్ రంగాలపైన నష్టాలుపైన నష్టం వచ్చిందని చెప్పి అన్నారు. అది కండెమ్న్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ సంవత్సరకాలంలో రు. 260 కోట్లు ప్రభుత్వ సంస్థలలో మన వాటాలలో లాభాలు వస్తున్నాయని చెప్పి ఆలోచిస్తే రు, 546 కోట్లు మన వాటాలకు రెండు సంవత్సరాల లోపల లాభాలు వస్తాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఆర్. టి. సి. తీసుకుంటే, ఆల్విన్ తీసుకుంటే. రిపబ్లిక్ ఫోర్జ్ తీసుకుంటే అనేక సంస్థలలో యీ సంవత్సరం గణనీయమైన అభివృద్ధి సాధించిందని చెప్పి నేను చెబుతున్నాను, 1980-81 లో, 1981-82 లో ఆర్. టి. సి. రు. 20 కోట్లు నష్టపోయిన పరిస్థితి ఉంటే ఈ సంవత్సరం తుపాను వచ్చినా, స్ట్రయిక్‌లను ఎదుర్కొన్నా, ఇవ్వాళ కేవలం 3 1/2 లేక 4 కోట్ల రూపాయలు మాత్రమే ఆర్. టి. సి. ఎదుర్కొంది. అంతేకాదు ఇవాళ ఆల్విన్ తీసుకుంటే విపరీతమైన లాభాలు యీ సంవత్సరం మనకు వస్తున్నాయి. రిపబ్లిక్ ఫోర్జ్ కూడా అదేవిధంగా అనేక రకాలుగా పబ్లిక్ సంస్థలలో హితోధిక పరిస్థితులలో లాభాలను సాధించకలుగుతున్నాయి. ఈ పరిస్థితులలో మరి తమకు నేను మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ వర్క్సు, ప్రాజెక్టు, ఎలక్ట్రిసిటీ పెంచడంతో పాటు, వీకర్ సెక్షన్సుకు వాటి అభివృద్ధి కార్యక్రమాలకు కూడా హితోధికమైన చర్యలు తీసుకున్నది. నివేశన స్థలాలకు గానీ. ఇళ్లు కట్టడానికిగానీ లేకపోతే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు అనేకమైనటువంటివాటికి బ్రహ్మాండమైన కేటాయింపులు చేసివదానిని నేను విశదీకరించ దలచుకోలేదు. ఏమి చేసిందని చెప్పి అడుగుతున్నారు. నేను బాధ్యతగా ఆలోచించమని చెబుతున్నాను. ఈ సంవత్సర కాలంలో ఈ రాష్ట్రి ప్రాజెక్టులయొక్క అవసరాలను తీర్చడమే కాకుండా ఇవ్వాళ రాయలసీమకు అన్యాయం జరిగిందని చెబుతున్నారు; విజయభాస్కరరెడ్డి. లేకపోతే పెండేకంటి వెంకటసుబ్బయ్య మొదలగు పెద్దలు అనేకం చెబుతున్నారు. కేంద్రంలో 35 సంవత్సరాలుగా కేంద్రంలో ఉంటూ రాయలసీమనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దలు, రాయలసీమ అభివృద్ధి గురించి ఏమన్నా ప్రయత్నం చేసారా? అని నేను అడుగుతున్నాను. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఉంది, కె. సి. కెనాల్ ఉంది. ఈ రెండు బ్రిటిష్ ప్రభుత్వం కాలంలో ప్రారంభించి నేటివరకు పూర్తి అయినాయా? ఒక్క ఎకరానికి ఇరిగేషనుకు

తెస్తే ఉద్దేశ్య మేమి ప్రయోజనం ఉంటుంది అని నేను ప్రశ్న. ఎన్. టి. రామారావు ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5,70,000 తెలుగుగంగ ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వడమే కాకుండా, మద్రాసుకు ఇవ్వడానికి మనం ఒప్పందం చేయడం దేనికి అని అడుగుతున్నాను. శ్రీశైలం ప్రాజెక్టు హైడల్ ప్రాజెక్టు. దానికి ఇరిగేషన్ ప్రాజెక్టుగా ఒక ఎకరానికి కూడా ఆధారం లేదు. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల మధ్య వైరుధ్యాలు రావడానికి కారణం 35 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనే. వారు తమ రాజకీయ స్వార్థాల కోసం, తమ స్వలాభం కోసం ఆలోచన చేశారే కాని వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి గురించి ఆలోచన చేయలేదు. కృష్ణా, గోదావరి, వంశధార, నాగావళి అనేక నదులు వున్న ఈ రాష్ట్రంలో కేవలం 42 శాతానికి మాత్రమే ఇరిగేషన్ సౌకర్యం వుంది. ఇంకా 58 శాతం భూమి మెట్టభూమిగానే వున్నది. దానికి బాధ్యులు ఎవరు ? ఈ సంవత్సరం మన రాష్ట్ర బడ్జెట్ లో 47.6 శాతం ఈవేళ ఇరిగేషన్ కోసం కేటాయించడం జరిగింది. నీటిపారుదల అవకాశాలు కలుగచేయాలనడమే కాకుండా ఎన్ని సంవత్సరాలనుంచో పరిష్కారం కానటువంటి ఇచ్చంపల్లి సమస్యను ఈ వేళ మన ముఖ్యమంత్రి బొంబాయి వెళ్లి మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడినారు. పోలవరం ప్రాజెక్టు, కేంద్రం తీసుకోవాలని చెప్పటం కూడా జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 1985 లో పూర్తిచేస్తామని ఆర్థికమంత్రి భాస్కరరావుగారు చెప్పడం జరిగింది.

మొత్తం 3,046 గ్రామాలలో ఈవేళ మంచినీటి సమస్య ఏర్పడింది. 1983-84 లోనే 1,478 గ్రామాలకు గొట్టాలబావుల ద్వారా నీటిసరఫరా జరిగింది. 1984-85 లో 1,568 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలుగజేసి, ఈమొత్తం గ్రామాల్లో నీటిసమస్య లేకుండా చేయాలని యీ ప్రభుత్వం భావిస్తోంది. ఈవేళ వున్నటువంటిది లోటు బడ్జెట్. ఈ లోటుబడ్జెట్ ను తీర్చడం, పన్నులు వేయకుండా చేయడం సాధ్యం అవుతుందా అని అడుగుతున్నాను. ప్రభుత్వ భవనాలపైన, మనకున్న నిజ సంపదలపైన రాయల్టీ పెంచుకోవలసి వుంది. ఇక్కడ ఎ. పి. గార్డ్సులో హోలీ మేరీ స్కూలు వుంది.' ఇది ప్రభుత్వ ఆస్తికి సంబంధించినది. 6,600 గజాల విస్తీర్ణంగల యీ భవనానికి కేవలం నెలకు 86 పైసలు మాత్రమే చెల్లించడం జరుగుతున్నది. ఆ విధంగానే బేగంపేటలో పబ్లిక్ స్కూల్ 1,18,000 గజాల విస్తీర్ణం వుండగా 2-00 మాత్రమే చెల్లిస్తూ వున్నారు. ఇక్కడ మనకు ఎగ్జిబిషన్ సొసైటీ వుంది. అది 20 ఎకరాల 26 సెంట్లు విస్తీర్ణంలో వుండగా కేవల రెండువేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులపైన ఈవేళ ఇంత ఎక్కువగా నామినల్ గా వున్నదా, లేదా అనే పద్ధతిలో వసూలు చేస్తూవుంటే ఏ రకంగా మన లోటుబడ్జెట్ పూర్తి అవుతుంది. అదే సందర్భంలో మనం సంవత్సరానికి 5 కోట్ల రూపాయలు ఇక్కడ భవనాల అద్దెక్రింద చెల్లిస్తున్నాము. కాబట్టి యీ పరిస్థితులలో మన ప్రభుత్వ భవనాలకు, ప్రభుత్వ స్థలాలకు ఎక్కువ రేటు నిర్ణయించి రావలసినటువంటిదానిని పగడ్బందీగా వసూలు చేయాలని మనవి చేస్తున్నాను.

అంతేకాదు, ఖనిజసంపద వుంది. బొగ్గు, బెరైట్స్, మాంగనీస్, సిమెంటు, సున్నపురాయి వీటిపైన వున్నటువంటి రాయల్టీ ఎంతని అడుగుతున్నాను. రావలసిన బకాయిలు ఎంత? మనకున్న ఖనిజ సంపదలో యీరోజు పేరుమోసిన పెద్దల చేతులలో బెరైట్స్ గనులున్నాయి. వాళ్ల ఇష్టంవచ్చినట్లు లీజుకు తీసుకోవడం జరిగింది వాళ్ల ఇష్టంవచ్చినట్లు రేటు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎ. పి. కార్బైట్స్‌లో కొంత మంది నాయకులు, ఉపనాయకుల భాగస్వామ్యం ఉన్నదో, లేదో నాకు తెలియదుకానీ, విద్యుత్ బోర్డుకు నాలుగు కోట్లు బకాయి వున్నమాట వాస్తవంకాదా అని అడుగుతున్నాను.

ఎక్సైజ్, సేల్స్‌టాక్సు, మోటార్ వెహికల్స్, ఖనిజ సంపద, వీటన్నిటిమీద గవర్నమెంటుకు రావలసినటువంటి ఆదాయం తగ్గుతున్నది. ఈ లీకేజెస్‌ను అరికట్టాలని అడుగుతున్నాను. మనకు రావలసిన బకాయిలను పగడ్బందీగా వసూలు చేయవలసిందని కోరుతున్నాను. ప్రభుత్వ యంత్రాంగంలో విపరీతమైన ఖర్చు వున్నది. 1982-83 వరకు అయినటువంటి ఖర్చులో మూడువంతు మాత్రమే యీవేళ మంత్రిమండలిమీద ఖర్చు అవుతున్నది. అదేవిధంగా ఇన్ని వ్యవస్థలలో ఖర్చులు తగ్గించి టాక్సులు పెంచకుండా లోటుబడ్జెట్‌ను పూర్తిచేయవలసి వున్నది. ప్రణాళికేతర ఖర్చులలో విపరీతంగా విదేశీ టూర్‌లపై కానీ, వివిధ రాష్ట్రాలకు జరిగే టూర్‌లపైగానీ ఆ సందర్భంగా పెట్టే ఖర్చులు తగ్గించాలి.

ఇక అటవీ సంపదను అభివృద్ధి చేసుకోవాలి. మనం అనేక కార్యక్రమాలను చేపట్టాము. దానికి కేంద్ర సహకారం కావాలి. మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీలో 18 కోట్ల రూపాయల ఖర్చుతో సాలీనా నాలుగు లక్షల టైర్లను తయారుచేయాలని ఉద్దేశించినప్పుడు ఎ.పి.ఐ.డి.సి. సుముఖత చూపినప్పుడు కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి చూపించింది. నాలుగు లక్షల టైర్లు కాదు, 10 లక్షలు టైర్లు మీరు సంవత్సరానికి తయారుచేయాలి. 60 లక్షలు ఖర్చుపెట్టాలని చెబుతున్నారు. నాలుగు లక్షల టైర్లు సాలీనా తయారుచేయడానికి డిమాండు వున్నదా. లేదా అని ఆలోచిస్తున్న సమయంలో 10 లక్షల టైర్లు కావాలని చెప్పడంలోని దురుద్దేశాన్ని అర్థం చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో టైర్ల ఫ్యాక్టరీ రాకూడదనే కేంద్రప్రభుత్వం యొక్క ఆలోచన. 'నాలుగు లక్షల టైర్లు తయారుచేసేటటువంటి ఫ్యాక్టరీ పెట్టడానికి దిక్కులేకపోతే పదిలక్షల టైర్ల ఫ్యాక్టరీ పెట్టడం అంటే నాకు ఒక సామెత గుర్తువస్తున్నది. "అమ్మకయితే అన్నము లేదుకానీ, పిన్నమ్మకు కడియాలు తొడుగుతాడట ఒకడు!' ఆవిధంగా వుంది కేంద్రప్రభుత్వ ఆలోచన. ఇక్కడ తెలుగుదేశ ప్రభుత్వం వున్నది కనుక ఆంధ్రదేశంలో ఒక్క ఇండస్ట్రీకూడా మంజూరు చేయకూడదనేదే కేంద్రప్రభుత్వ ఆలోచన. 3,500 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విశాఖలో స్టీలు ఫ్యాక్టరీ పెట్టాలని చెప్పి ఆలోచన చేస్తూ, సవంత్సరానికి 100 కోట్ల రూపాయల చొప్పున దానికి అలాట్‌మెంటు చేస్తే ఎన్నివేల సంవత్సరాలకు అది

తయారు అవుతుంది. కాంగ్రెసేతర ప్రభుత్వం ఆంధ్రప్రదేశంలో వున్నది. కాని, ఇది ప్రయోగాత్మకంగా అభివృద్ధి చెందకూడదనే ఉద్దేశ్యంతోనే పారిశ్రామికీకరణ జరగకుండా చూడాలనే ప్రయత్నం చేస్తున్నది.

అల్యూమినియమ్ ఫ్యాక్టరీ పెడతామని చెప్పి ఎ.ఎస్.ఎస్.ఆర్. కార్పొరేషనతో నాలుగు వందల కోట్లరూపాయలు ఖర్చు పెట్టమంటే దానికి కూడా మంజూరుచేయరు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏకంగా కక్ష సాధింపు చర్యతో ఈ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందకూడదనే ఆలోచన చేస్తే అది మంచిదికాదు. ఇది రాష్ట్రానికి తీవ్రమైన హెచ్చరికగా నేను గుర్తుచేస్తూ మానుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఖనిజ సంపద, ఎలక్ట్రిసిటీ బ్రహ్మాండంగా వున్నది. పారిశ్రామిక వేత్తలు ఇతర దేశాలనుంచి కూడా రావాలని ఆలోచనచేస్తూ వున్నారు. ఇతర దేశాలలోవున్న ఆంధ్రులు ఈవేళ ఈ రాష్ట్రానికి వచ్చి, పరిశ్రమలు పెట్టాలని 108 దరఖాస్తులు పెట్టుకుంటే కేవలం 10 దరఖాస్తులు మాత్రమే అప్రూవ్ చేసిన కేంద్ర ప్రభుత్వం యొక్క దమన నీతినిచూసి సిగ్గు పడుతున్నాను. ఈ రాష్ట్రంలో పరిశ్రమలు పెరిగితే కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహించదని అడుగుతున్నాను. కేంద్రానికి ఆంధ్రదేశం నుంచి ఏడుగురు మంత్రులు వున్నారు. సిగ్గు పడాలని చెబుతున్నాను. ఎందుచేతనంటే తమిళనాడు నుంచి కేంద్ర మంత్రి అయిన వెంకట్ రామన్‌గారు, తమిళనాడులో కాంగ్రేసేతర ప్రభుత్వం వున్నా ఆ రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తూ వున్నారు. ఇక్కడ మహావుద్దండులైన విదేశీ వ్యవహారాల మంత్రి, నౌకాయాన మంత్రి ఇంకా ఎందరో వున్నారు. వారిపేర్లు చెప్పడానికి నాకు సిగ్గుగా వుంది. ఈ రాష్ట్రంలో తుపాను వచ్చి బాధపడుతూ వుంటే కనీసం నోరు మెదపలేదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— వారి ప్రసంగ ధోరణిచూస్తే రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటును మరచిపోయి కేంద్రప్రభుత్వం వారి దృష్టికి వచ్చినట్లు వుంది. ఆడలేక మద్దెల ఓటుది అన్నట్లు వుంది వారి ప్రసంగము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రాష్ట్రప్రభుత్వం సాధించాలనుకొంటున్న అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కేంద్రప్రభుత్వం అడ్డుపడుతున్న వారి దమననీతిని ఖండించకతప్పదు. అడ్డుపెట్టే వ్యక్తులను మరచిపోతున్నారు. తుఫాను రిలీఫ్‌కోసం 560 కోట్ల నష్టానికి 260 కోట్లు కేంద్రాన్ని అడిగితే 56 కోట్లు కేంద్రము మంజూరు చేస్తే మన రాష్ట్రమునుంచి ప్రాతినిధ్యము వహిస్తున్న కేంద్రమంత్రులు ఎందుకు మాట్లాడరు అని అడుగుతున్నాము? మన రాష్ట్ర సమస్యల గురించి ఎందుకు అడగరు? Pat the rich and tap the poor అనేది వారి ఆశయమైతే **Pat the poor and tap the rich,** అనేది మా ప్రభుత్వ ఆశయము. పేద ప్రజలను, శ్రమ జీవులను ఉద్ధరించాలని, రైతుల శ్రేయస్సును చూడాలని మా ప్రభుత్వ ఆశయం. రాష్ట్రాభివృద్ధి

కోసము తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నది. విద్యుచ్ఛక్తి, యిర్రిగేషన్ రంగాలకు యిచ్చిన కేటాయింపులు సంతృప్తికరంగా వున్నాయి. రాష్ట్రాభివృద్ధి కేంద్ర సహకారం ఎంతైనా అవసరం. కాని కేంద్ర సహాయ నిరాకరణ రాష్ట్రాభివృద్ధికి కుంటు పడేదిగా వుంది. రాష్ట్రాభివృద్ధికి సమిష్టిగా సహకరించవలసినదిగా మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన రెండవ బడ్జెటు ఏదైతే వుందో దానిపైన యిప్పుడు మనము చర్చ జరుపుతున్నాం. గత సంవత్సరం ప్రభుత్వం కేటాయించిన కేటాయింపులు. దానిపైన జరిగిన ఖర్చు ఈ సంవత్సరం ప్రభుత్వం సూచించిన పద్దులు, దానిపై వుండే ప్రస్తుత పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక వనరులు, కేంద్రప్రభుత్వం రాష్ట్రము పట్ల అవలంబించే వైఖరి, పాత ప్రభుత్వం చేసిన పనులు, క్రొత్త ప్రభుత్వం చేసే పనులు, రాజకీయ పార్టీల పాత్ర ప్రజాజీవనము ఇవన్నీ మన దృష్టిలో ప్రసారమవుతాయి. కేవలము ఎవరిని తప్పు పట్టడానికి కాదు. తప్పు పట్టినంతమాత్రాన సమస్య పరిష్కారం కాదు. దీనిద్వారా జరుగుతున్న విషయాలు 'ప్రజలకు తెలుసు. వాటిని తెలియచేసి తప్పులను సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేయాలనే ప్రయత్నం చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీని విమర్శించినా, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించినా ప్రజలలోకి వాస్తవ విషయాలను తీసుకు వెళ్ళాలిఅనేది తప్ప వ్యక్తిగతముగా ఎవరిపైన కోపము వుండవలసిన అవసరం లేదు. మా పార్టీ పంథా అది కాదు. కూడా నాదెండ్ల భాస్కరరావుగారి బడ్జెటును చదివి, అంతకు ముందు ఆర్థిక మంత్రులుగా వున్న కోన ప్రభాకరరావుగారి. రాజారాంగారి బడ్జెటులను చదివితే, ఉపన్యాసాలను చూస్తే, తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పకుండా కొత్త వారికి ఈ బడ్జెటు ప్రసంగాలను యిస్తే ఈ బడ్జెటు ప్రసంగాలలో ఏమాత్రము తేడా లేదు అనేది స్పష్టముగా తెలుస్తుంది. భాస్కరరావుగారు కాస్త నైపుణ్యము కలవారు కనుక చేదుమాత్రలకు కాస్త షుగర్ కోటింగ్‌తో కొంచెము ఎట్రాక్టివ్‌గా మనముందు పెట్టారు. ఈ బడ్జెటు పైనపటారం, లోన లొటారం క్రింద వుంది. పైన రాష్ట్రమంతా సుభిక్షముగా వున్నట్లు కన్పిస్తుంది. లోపల పద్దులను చూస్తే కోతలు. వట్టి రాతలు, లోపల పద్దులు చూస్తే కోతలు కన్పిస్తాయి. కేటాయింపులలో కోతలు కన్పిస్తాయి. కాని ఒక్క మార్పుమాత్రం చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. గతసారి చేసిన పొరపాటును యీసారి చేయకుండా విద్యుచ్ఛక్తి, నీటిపారుదల రంగాలకు ప్రాధాన్యత యిచ్చారు. గ్రామీణార్థిక వ్యవస్థను చిన్నాభిన్నము చేస్తున్నారని హెచ్చరించాము. ఆర్థికమంత్రిగారి అనుభవమో లేక మా సలహాల ప్రకారమో గాని సవరించడానికి ప్రయత్నం చేశారు. చేసిన కేటాయింపు సక్రమముగా వుంది. కాని అది సరిపోతుందని చెప్పడంలేదు. ఇవాళ యిరిగేషన్ రంగానికి యిచ్చినది చూస్తే వివిధ ప్రాంతాలలో డిమాండును చూసినప్పుడు సంతృప్తికరంగా లేదు. జరిగిన పొరపాటును ప్రభుత్వం

గుర్తించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆర్థికమంత్రిగారి ప్రసంగము చూస్తే సంకల్పాలకు రూపులేదు. అనేక కోరికలు వున్నాయి. అనేక విషయాలు చెప్పారు. అనేక శంకుస్థాపనలు చేస్తున్నారు. అవి కాంగ్రెస్ మిత్రులు అడిగితే మేము అమలునా చేస్తున్నాం, సంతోషించకూడదా అంటున్నారు, ప్రారంభం చేయబడినది. ఈమధ్య దేవాంతకుడు సినిమా వచ్చింది. దానిలో వారి నాయకుడే ప్రధాన పాత్ర పోషించినట్లుగా వుంది. ఒక ముసలమ్మ చచ్చిపోతే ఆమెను నరకానికి తీసుకుపోయారు. అక్కడ యమధర్మరాజు చిత్రగుప్తుని పిలిచి ఈమే ఏమి పొరపాటు చేసింది, ఏమి శిక్ష వేయాలి అంటే ముసలమ్మ నేను ఏమి పొరపాటు చేయలేదు అంటుంది. కాదు, చేశావు అని యమధర్మరాజు అంటాడు. శివరాత్రినాడు ఒక పొద్దు వుంటాను అనుకొని జామకాయ నోటివరకు పెట్టుకొని వదలివేసినది. అందుచేత ఈమెకు ఒకరోజు శిక్ష వేయాలి' అన్నారు. తరువాత ఈయనను నరకానికి తీసుకువెడతారు. యమధర్మరాజు చిత్రగుప్తుని పిలిచి ఈయనకు ఏమి శిక్ష వేయాలి, ఏమి పొరపాట్లు చేశాడు అంటే నాది అంతా పుణ్యమే, నన్ను స్వర్గానికి పంపించండి' అంటాడు. నీవు పుణ్యం చేయలేదు' అంటారు ముసలమ్మకు ఎందుకు శిక్ష వేస్తున్నారు, ఆమె ఏమి పొరపాటు చేసినది అంటాడు. ఆమె శివరాత్రినాడు ఒక పొద్దు వుంటాను అనుకొని జామకాయ తినాలని మనస్సులో సంకల్పించుకొంది అందుచేత ఒకరోజు శిక్ష వేస్తున్నాము అని యమధర్మరాజు అంటాడు. కాని నేను క్రింది నుంచి పైకి వచ్చేటప్పుడు దారిపొడవునా సత్రములు కడతాను, మంచి కళాశాలలు పెడతాను ఆ పని చేస్తాను. ఈ పని చేస్తాను అని అనేక మంచి కోరికలను మనస్సులో వున్నవి బయటపెట్టాను. మీ భటులుకూడ విన్నారు అంటాడు. నీవు అనుకొన్నావు కాని చేయలేదు కదా అని అంటాడు. వారి బడ్జెటుకూడ అలా వుంది. ఇవాళ మనము చూపించే కేటాయింపులకు, చేసే పనులకు ఎంతవరకు పొంతన కుదురుతుంది? వారికి ఒక చక్కని అవకాశము వచ్చింది. ఒక్క సంవత్సరంలోనే మార్పు వస్తుందనుకోవడం లేదు. కాంగ్రెస్ మిత్రులు చెబుతున్నారు 35 సంవత్సరాలుగా వారు తప్పులు చేసి జనతాపార్టీ 3 సంవత్సరాలలో చేసిన రికార్డు వదలకుండా వేస్తున్నారు. 3 సంవత్సరాలలో చేసిన పనికోసము మరల వారు 35 సంవత్సరాలు అడుగుతారేమో అని అనిపిస్తున్నది. తెలుగుదేశ ప్రభుత్వ చిత్తశుద్ధి, వారుచేసే విధానాలు, పన్నులు వేసే పద్ధతి, భాస్కరరావుగారు పెట్టే ఖర్చులు, ఉత్పత్తిని పెంచేపద్ధతి వారి డిపార్టుమెంటులు క్రింద పెట్టె ఖర్చు ఏ పంథాలో పోతున్నదో ఒక నిర్ణయానికి రావడానికి ఉపయోగపడుతుంది. ఈ కేటాయింపులు దోరణిలో ప్రభుత్వం ఆలోచించాలి. మరల మరల చెబుతున్నాము. **Do not try to compare yourselves wiih Congressmen. Nobody can compete with them in corruption, in misuse and functioning.** ఎలక్షన్స్‌లో ఏమి చెప్పారు. ఏమి చేస్తున్నారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన అనేక విషయాలను మరచిపోయారు. ఆర్థికమంత్రిగారు మరచిపోయారు. వారి వ్యవస్థ మరచిపోవుటవల్ల అవస్థపడ్డారు. వారు సంస్థ గురించి ఎందుకు "[illegible] పరిస్థితి

అంటే వారు ఏ స్థితిలో వున్నారో అర్థము చేసుకోవాలి. వారికి అవసరం వచ్చినపుడు వారికి యిబ్బంది కలిగినపుడు, ఎవరిమీద అయినా రాయి వేసినప్పుడు విషయాలు గుర్తు వస్తే ప్రజలు ఏవిధంగా అర్ధము చేసుకొంటారో ఆలోచించండి. అధికారములో వున్న వారి తప్పులు బ్రతికివున్నంతకాలము వుంటాయి. నిన్న ఒక పెద్దమనిషి కలిశాడు. ఏమయా సస్పెండ్ అయిన మంత్రిపట్ల సానుభూతి వుందే అని అన్నాడు. చనిపోయిన ప్రతి వ్యక్తిపట్ల సానుభూతి వుంటుంది. దానిని గురించి పట్టించుకోవద్దు అని చెప్పాను.

అవినీతిమీద యుద్ధం ప్రకటిస్తున్నాను, అవినీతి భరతం పడతాను, రాజకీయ స్థాయిలో, అధికార స్థాయిలో అవినీతిని తొలగిస్తాను అని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఈ సంవత్సర కాలంలో వారు తీసుకున్న చర్య ఏమిటి? క్యాబినెట్‌లో ఒక మంత్రిపై చర్య తీసుకున్నారు. మేము సంతోషించాము. కాని ఈ సంవత్సర కాలంలో అవినీతి తగ్గిందని మీ ఎమ్. ఎల్. ఏ.ల నుండి గుండెలమీద చేయివేసుకుని చెప్పమనండి. తాలూకా ఆఫీసులో, రెవిన్యూ ఆఫీసులో, హాస్పిటల్సులో రిజిస్ట్రేషన్ ఆఫీసులో, ఆర్. టి. వో.లో, ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఏ విధమైన మార్పు లేదు. మార్పు ఏమిటంటే రిస్కు వుంది. పట్టుకుంటారేమో, కనుక ఎక్కువ కావాలి, రిస్కు ఎలవెన్సు అంటూ ఇంకా ఎక్కువ తీసుకుంటున్నారు. ఇదివరకు 400 రూపాయలు తీసుకుంటే ఇప్పుడు అయిదు వందలు తీసుకుంటున్నారు. These are the basic differences we are finding. హాస్పిటల్సులో లంచం లేనిదే మంచంలేదు. పోలీసు స్టేషనులో బరువుపెట్టందే కాగితం కదలదు. రిజిస్ట్రారు ఆఫీసులో పరిస్థితి ఎలావున్నదో తెలుసా అని అడుగుతున్నాను. ఆరోపణలు వచ్చాయి కనుక రామచంద్రరావుగారిని తీసేశామన్నారు. న్యాయస్థానం ముందు వుంచండి, పూర్తి విచారణ జరిపించండి. కేవలం దీనివల్ల సమస్య పరిష్కారం అవుతుందనుకుంటే పొరబాటు. కేవలం అది చెప్పుకోటానికి మాత్రమే పనికివస్తుందని మనవిచేస్తున్నాను. You have to pursue this activity. You have to continue this activity. ఏ రోజుకారోజు దాని పట్ల విజిలెన్సు చూపించండి. లోకాయుక్తను పెట్టారు. ముఖ్యమంత్రిగారిని దాని పరిధి లోనికి తీసుకురావడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఏమిటో ఆర్థిక మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. వారు తమ కలక్షన్ మానిఫెస్టోలో చెప్పిన విషయాలు చూస్తుంటే ఒక విషయం గుర్తుకు వస్తున్నది. ముందుగా ఆలోచనారహితంగా వాగ్దానాలు చేయడం తీరా అమలుచేసే సమయానికి తగ్గిపోవడం జరుగుతున్నది. మిడ్ డే మిల్సుకు మొదట చేసిన కేటాయింపు ఎంత, ఇప్పుడు చేసిన కేటాయింపు ఎంత? కిలో రెండు రూపాయల బియ్యం గురించి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? చిత్తూరు జిల్లాలో 64116 కార్డులు ఇనెలిజిబుల్ అని తీసేశారు. అలా ఆంధ్రప్రదేశ్‌లోని 22 జిల్లాలో పదిహేను లక్షల పైచిలుకు కార్డులు రద్దు చేయడం జరిగింది. కావలసిన టోటల్ రిక్వైర్‌మెంట్ 11 వేల

మెట్రిక్ టన్నులు. 1983 నవంబరులో మీరు 7 వేల టన్నులు ఇచ్చారు. నెల్లూరు కేవలం 60, 70 పర్సెంటు కన్నా మిగిలిన కోటా ఇవ్వలేదు. గుమాస్తాను అడిగితే హోల్‌సేల్ డీలర్‌ను, హోల్‌సేల్ డీలర్‌ను అడిగితే తహసిల్దారును, తహసిల్దారును అడిగితే డి. ఎస్. వో.ను డి. ఎస్. వో.ను అడిగితే కలెక్టరును కలెక్టరును అడిగితే కమీషనర్‌ను, కమీషనర్‌ను అడిగితే ఎఫ్. సి. ఐ. ని ఇట్లా కాదని ఇంకొకరిని అడగవలసిందని సమాధానం చెప్పుతున్నారు. పరిపాలన సక్రమముగా జరగాలి, అందుకు కన్సల్టేటివ్ కమిటీలు వేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అవి వేయటానికి వచ్చిన కష్టమేమిటి అని అడుగుతున్నాను. ప్రతిపక్షాలతో చర్చించవలసిన అవసరంవుందన్న సంగతి ఈరోజు మీకు గుర్తుకు వచ్చింది. సమాచార శాఖామంత్రి శ్రీ హరిరామ జోగయ్యగారు ఒంగోలులో ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ప్రతిపక్షాల వారు మాకంటే తెలివైన వారా, వారినెందుకు అడగాలి అని అక్కడ అన్నారు. ఆ వార్త పత్రికల్లో వచ్చింది. దానిని వారు ఖండించలేదు. హరిరామ జోగయ్యగారికి వున్నతెలివే మాకువుంటే మేము ఇటుప్రక్క ఎందుకు కూర్చుంటాము? ఏ పార్టి గెలుస్తుందో గమనించి ఆ పార్టీలో చేరిపోయి వుండేవాళ్లమే. Don't you think that it is a insult to the democracy? ప్రజాస్వామ్య సాంప్రదాయాల ప్రకారం, మనకున్న ప్రమాణాల ప్రకారం ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అంటే మీకంటే మేమే తెలివిగలవారం అని చెప్పడమా? పదిమంది కలిసినప్పుడు ఒక కామన్ అభిప్రాయం ఏర్పడుతుంది. మంచో, చెడో ఒక నిర్ణయం కోసుకోటానికి అవకాశం వుంటుంది. అలాంటి అవకాశాన్ని వినియోగించుకోండి అని చెబితే ఇలాంటి అహంభావ పూరితమైన సమాధానం చెప్పడం ప్రజాస్వామ్యానికి, వారి పార్టీకి క్షేమంకాదని, ఇది ఎంత త్వరగా వారు గుర్తిస్తే అంత మంచిదని మనవిచేస్తున్నాను.

రోశయ్యగారూ, భవనం వెంకట్రాంగారు ఇది ఆర్డినెన్సులరాజ్యమా అంటున్నారు. నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడంలేదు. వారు జారీ చేసినప్పుడు న్యాయం, వీరు జారీచేస్తే అది అన్యాయం. ఇది న్యాయమా అని అడిగే హక్కు వారికి లేదని మనవి చేస్తున్నాను. అలాంటి హక్కు వుంటే మాకువుంది. మేము అడగాలి, మేము విమర్శించాలి. ఇక్కడ ఒక విషయం మనవి చేస్తాను. రవీంద్రనాయక్‌గారి మీద వ్యక్తిగతంగా నాకు కోపంలేదు, ద్వేషంలేదు. ఈ బడ్జెటులో గిరిజన సంక్షేమానికి నిధులు లేవు కనుక బడ్జెటును చింపేస్తున్నానని బడ్జెటు ప్రసంగం కాపీని ఇక్కడ చింపివేశారు. వారి పార్టి అధికారంలో వున్నప్పుడు కేటాయింపులు ఒక్కసారి వారిని చూడమనండి. 81-82 సంవత్సరంలో 21.68 కోట్లు వుంటే, 82-83 వ సంవత్సరంలో....

శ్రీ డి. రవీంద్రనాయక్ (దేవరకొండ) :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, గిరిజన సంక్షేమానికి సంబంధించి ఏమైనా ఆ ప్రసంగంలో వున్నదేమో వారిని క్లారిఫై చేయమనండి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— 1982-83 సంవత్సరంలో 23.51 కోట్లు అయితే 1984-85 లో ఎస్టిమేషన్ 35.30 కోట్లు, 78 నుండి 82 వరకూ కాంగ్రెసువారు పరిపాలిస్తున్నప్పుడు ప్రతి సంవత్సరం జరిగిన సంక్షేమానికి రెండు కోట్లు పెంచితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంవత్సరం ఆరు కోట్లు, రెండవ సంవత్సరం ఆరు కోట్లు పెంచారు. అది గిరిజన సంక్షేమానికి సరిపోతుందని నో ఫూల్ కెన్ సె దట్. కాని వారు అధికారంలో వున్నప్పుడు వారు ఇచ్చిన కేటాయింపు వారికి తక్కువగా కన్పించలేదు. ఇప్పుడు వారి కేటాయింపుకన్నా ఎక్కువ కేటాయించినా అది తక్కువగా కన్పిస్తోంది. నేను గిరిజన దుస్తులలో వస్తున్నానన్నారు, చూడముచ్చటగా వున్నారు, కలర్‌ఫుల్‌గా వున్నారు. వారు మంత్రిగా వున్నప్పుడు ఆ విధంగా ఎందుకు రాలేదు? వారు ఆ సుందర ముఖారవిందాన్ని వారు మంత్రిగా వున్నప్పుడు ఆ విధంగా చూపించి వుంటే ఎంత బాగుండేదని అడుగుతున్నాను.

శ్రీ డి. రవీంద్రనాయక్ :— ఎన్. టి. రామారావుగారు సన్యాసి దుస్తులు వేసుకుంటున్నప్పుడు నేను మా సాంప్రదాయం ప్రకారం మా దుస్తులు వేసుకోవడం తప్పు కాదు. నేను చెప్పింది బడ్జెటు ప్రసంగంతో గిరిజన సంక్షేమం గురించి ప్రస్తావించ లేదని చెప్పాను. దానిని వారు అర్థం చేసుకోవాలి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—నేను అడిగే పాయింట్ ఒక్కటే మీకు ప్రస్తావించడం కావాలా లేక డబ్బు కావాలా? ఇప్పుడు ఆర్థిక మంత్రిగారు సుగర్ కోటెడ్ పిల్స్ వేసి మాటలలో మాత్రం పెద్దవి చెప్పి ఎలాట్‌మెంటులో తగ్గించినారనేది నా పాయింటు. ఈనాడు వారి ఆర్గ్యుమెంటు యేమిటంటే అది కేవలం బడ్జెటులో చెబితేచాలునని No. You have to go into details as to how many has been allotted how much, etc. You must go into details. అని వాదమే ముఖ్యం అయితే రవీంద్రనాయక్‌గారు యిచ్చిన ఉపన్యాసం మనము సభలో గమనిస్తే గిరిజన ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాలలో, చీకట్లో తేళ్ళు, పాములతో గిరిజనులు యెంత కాలం యీ విధంగా కరెంటు లేకుండా బాధపడవలసి ఉంటుందని అడుగుతున్నాను. If you are not responsible, I am asking that for the Tribals what is that you are doing for the last 35 years? తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపల యీ కార్యక్రమాలు యుద్ధప్రాతిపదిక మీద ఎస్.టి.ఎస్.సి లకు చేయవలసినంత వారు చేయలేదు. దీనికి తప్పు పట్టవలసింది యెంతో ఉ మనందరం కలిపి వారిపైన వత్తిడి తేవలసిన అవసరం యెంతో ఉంది. We must see the Budget is enhanced for S.Cs., S.Ts., Weaker Sections and Down-trodden. కాని యీనాడు మనము చేసినప్పుడు దీనిని వదలివేసి యీనాడు మీరు యీ విధంగాచేసి అదియేమిటంటే సభలో వారు మాట్లాడుతున్నారు, మీరు మాట్లాడుతున్నారు. రాఘవరెడ్డిగారు చెక్కభజన చేస్తున్నారని అంటే యెవరి యిష్టం వచ్చినట్లు

వారి పంథా చెప్పుకోవడం కోసం యిక్కడ మనము కాని, ఢిల్లీలో కూర్చుని ఉన్నవారు కాని లేకపోతే బయట కూర్చున్నవారు మాట్లాడుకొన్నట్లుగా వారిష్టం వచ్చినట్లు మాట్లాడి మాట్లాడవానికి యిక్కడ సభకు రాలేదు. మాకు పిల్ల ఇవ్వదలిస్తే మేము తీసు కుంటాము. మీకు పిల్ల ఇవ్వదలచితే మీరు తీసుకోండి. కాని ప్రతిపక్షాల, కాంగ్రెసేతర ప్రతిపక్షాలపై యీ విధమైన అనవసరపు ఆరోపణలు, అపహాస్య విమర్శలు చేసే అధి కారం యెవరికి లేదు. రాజకీయ సూత్రాలకోసం పోరాడేటువంటి రాజకీయ పార్టీలపైన రాజకీయ వ్యక్తులపైన యీ విధమైన అనవసర విమర్శలు చేయడం ద్వారా యెవరు చేస్తు న్నది కరెక్ట్ అనే విషయం కొంతకాలం తరువాత తెలుస్తుంది. ఆ రోజు ప్రతిపక్షంలో ఉండి యెట్లా మాట్లాడినారో, ప్రభుత్వ పక్షంలో ఉండి యెట్లా మాట్లాడినారో అందరికీ తెలుసు. ఒక ప్రెసిడెంట్ కన్నా, ఒక మాజీ కన్నా, ఒకనాటి కన్నా ప్రతిపక్ష నాయకుడు ఎప్పుడుకూడా ఎఫెక్టివ్‌గా ఉండలేదు. పోయిందనే బాధవానిది, వచ్చిందనే సంతోషం వీరిది. మూడవ వాడు యెవరయితే నిష్పక్షపాతంగా విషయాన్ని గమనిస్తున్నారో వారు యీవిషయంపైన అభిప్రాయాన్ని యివ్వవలసి ఉంది. కాంగ్రెసేతర ప్రతిపక్షంగా ఒక బాధ్యగికల్గిన భారతీయజనతా పార్టీగా యీ శాసనసభలో యీనాడు చేస్తున్న పనిఅదే అని చెబుతున్నాను. నాకు వ్యక్తిగతంగా కోపంలేదు. రవీంద్రనాయక్‌గారు పేరు నేను యెందుకు చెప్పినానో కానీ పాపం ఆయన దొరికినారు. ఆయనకు బాధ ఉండవచ్చును. పెద్ద చేపలు ఉండగా చిన్న చేపలు యెందుకు పట్టుకున్నారని ఆయనకు కోపం ఉండ వచ్చును. నిజమే.

Sri D. Ravindra Naik :— What he says is not correct, Sir.

(యింటరప్షన్)

Sri M. Venkaiah Naidu :— He says that he is a big fish, Sir. I will agree.

(Laughters)

(Interruptions)

ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే యీ కులాన్ని రాజకీయం నుంచి తొలగించి వేస్తాము, యీ కులం ప్రసక్తి రాకూడదు అని చెప్పినారు. ఈనాడు శాసనసభలో సంవత్సరం తర్వాత జరుగుతున్నటువంటి సంఘటనలు పరిశీలిస్తే బాధ కలుగుతోంది. ఇక్కడ కులం, వర్గం, ప్రాంతం, వర్ణం, యేరియా గురించి చర్చించే దౌర్భాగ్య పరిస్థితి యేర్పడింది. దీనికి యెవరు బాధ్యులని వ్యక్తిగతంగా విమర్శించ దలచుకోలేదు. కాని మనందరం దీనిని తిరిగి ఆత్మపరిశీలన చేసుకోవాలి. అదేవిధంగా యీ ప్రభుత్వం యొక్క మోరల్ రెస్పాన్‌సిబిలిటీ కూడా యిందులో వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో కులాలు పోవాలి అని అప్లికేషన్ ఫారమ్స్‌లో చిన్నపిల్లలకులం ఉండకూడదని

తీసివేసిన ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్‌లో కాయస్త మహాసభ పెడితే ఆ కాయస్త మహాసభకు కాంగ్రెస్ మంత్రి శివశంకర్‌గారు హాజరయితే మీ ముఖ్యమంత్రిగారు కూడ వెళ్ళినారు. అమితాబచన్ కాయస్తుడు, జయప్రకాష్ నారాయణ్ కాయస్తుడు, జయప్రకాశ్ నారాయణ్ కాయస్థుడు అనే పేరుతో మనమెంత కాలం గౌరవించినామని అడుగుతున్నాను. జయప్రకాశ్‌నారాయణ్ కాయస్త కులానికి చెందిన, రాజేంద్రప్రసాద్ కాయస్తు వర్ణానికి చెందినవారు అని మనము గౌరవించినామా? జయప్రకాశ్ నారాయణ్ యీ దేశంకోసం, యీ యిండిపెండెన్స్ కోసం, యీ స్వాతంత్ర్యం కోసం, సామాన్య ప్రజానీకం కోసం, సోషలిజం స్థాపించడం కోసం తన ప్రాణాన్ని అయినా యివ్వడానికి సిద్ధమయిన జయప్రకాశ్ నారాయణ్‌గారికి ప్రసిడెంటు పదవి, ఉపాధ్యక్ష పదవి, డిప్యూటీ ప్రైమ్ మినిష్టరు పదవి యిస్తామని అన్నా కాని వద్దు అనిన జయప్రకాశ్ నారాయణగారిని ఆయకి త్యాగాల పేరుతో మనము ఆయనను గుర్తిస్తున్నాము తప్ప కులం పేరుతోకాదు. ముఖ్యమంత్రిగారికి తెలిసో తెలియకనో లేకపోతే కాంగ్రెసు కేంద్ర మంత్రికూడా వెడుతున్నారు. కాబట్టి వెడితే తప్పులేదని అనుకున్నారో, యెందుకు వెళ్ళవలసి వచ్చింది? ఒక కాయస్తు మహాసభకే కాదు, ఒక కమ్మ సభకే కాదు, ఒక హరిజన, ఒక గిరిజన సభకే కాదు, ఎస్.సి., బి.సి. కులాలు వారియొక్క డిమాండ్స్ కోసకు జరిగే పోరాటం వేరు. కులలపేరుతో మీటింగు పెట్టుకోవడం వేరు, వాటికి పెద్ద నాయకులు రాజకీయంగా గవర్నరు, ముఖ్యమంత్రి వెడితే చదువుకోనే ప్రజలలో క్రింది స్థాయిలోఉన్న వారిలో కులతత్వం యేవిధంగా పోతోందనేది యీ దౌర్భాగ్య పరిస్థితి మన జయప్రకాశ్ నారాయణగారి కులాన్ని గురించి మనము చర్చించుకోవడం గత అసంబ్లీలో చెప్పినాను. రామచంద్రరావుగారు ఒక మీటింగుకు వెళ్ళినారు. అది తప్పు అని చెప్పినాను. అంతే కాదు మన సోదరీమణి గ్రంధిమాధవిగారు యీ సభలో కూర్చుని ఉన్నారు. ఆమెకు ఆ అభిప్రాయం లేకపోతే నేను చెప్పేది తప్పు అయితే క్లెరిఫికేషను యివ్వవచ్చును. సవరించవచ్చును. సంతోషిస్తాను. పత్రికలో ప్రకటన చదువుతాను. అదేమిటంటే ఇక్కడ శాసన సభ్యులలో నలుగు వైశ్యులు ఉన్నారు. ఆ నలుగురిలో ఒకిరికి మంత్రి పదవి యివ్వాలని డిమాండు చేసినట్లుగా పత్రికలో వచ్చిందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్టణం-1) :— పత్రికలో వచ్చినవి అన్ని వాస్తవాలుకావు. దీనికి కౌంటర్‌కూడా యిచ్చినాను. కావాలంటే స్పీకర్‌గారికి చదివి వినిపిస్తాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మీరు డిబేట్‌లో మాట్లాడవచ్చును.

శ్రీమతి గ్రంధి మాధవి :— పర్సనల్‌గా పేరుపెట్టి నేను ప్రకటన యిచ్చినాను అన్నారు. కాబట్టి ఆ కౌంటర్‌కూడా చదివితే బాగుంటుంది.

Sri M. Venkaiah Naidu :— I am not making this comment with malice. I am really happy if the Hon'ble Members, my sister, Grandhi Madhavi has come with an open statement. I am very happy for giving that counter. I want to tell the House that this is not good for anybody whether he is Minister or Chief Minister. వారిని యేదో పేరుపెట్టి కించపరచాలని కాదు. శాసనసభలో మనము చర్చిస్తున్నప్పుడు అధికార పార్టీలో బాధ్యతాయుతమైన పార్టీలో ఉన్నప్పుడు మీరు మాట్లాడిన మాటలు ప్రజలలో యీ విధంగా భావాలు కల్గుతాయని దృష్టికి తీసుకువచ్చినాను కాని మీరు ఆ ప్రకటన యివ్వలేదని, తర్వాత ఆ ప్రకటనలో వచ్చిన ఖండింపు ఏదయితే వుందో అవి నా దృష్టికి రాలేదు. పత్రికలలో రాలేదు. కాని యిప్పుడు వారు చెప్పినారు. చాలా సంతోషపడుతున్నాను. ఇది పత్రికలకు స్వేచ్ఛ యివ్వడానికి ప్రయత్నిస్తామని మీ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పినారు. ఆ ఎలక్షన్ మేనిఫెస్టోను తీసుకొని వచ్చినాను. అది తిరిగి చదవవలసిన అవసరం లేదు. ఈనాడు పత్రికా విలేఖరిపై దాడి జరిగితే, విశాలాంధ్ర పత్రికా విలేఖరుపై దాడి జరిగితే, యీనాడు మునిసిఫ్ ఉరుదు పేపరు జర్నలిస్టు సఫీఉర్ రహమాన్, అతనిపై దాడి జరిగితే ప్రభుత్వం యీ విషయాలు కేజువల్‌గా, మామూలు ధోరణిలో తీసుకుంటే మీరు పత్రికలకు రక్షణ యిస్తారని అంటే యెట్లా నమ్మమంటారు? పత్రికలపైన మీ పార్టీలో కొంతమంది నాయకులు చేసిన విమర్శలు మరచిపోయినారా? పత్రికలకు స్వేచ్ఛ ఉంది. పత్రికలు మమ్ములను గురించి కూడా అనేక విషయాలు వ్రాస్తున్నాయి. ఒక పేపరు వ్రాసింది యేమని అంటే జయపాల్‌రెడ్డి గారు, వెంకయ్యనాయుడుగారు శాసనసభలో యెందుకు కూర్చొని ఉంటున్నారు. వీరికి వారు ఆంధ్రరాష్ట్రము అంతా యెందుకు మీటింగు పెట్టడంలేదని ఎన్. టి. ఆర్. గారు వచ్చిన 3 నెలలు తర్వాత వ్రాసింది. నేను అదిచూసి మాకుకూడా హితబోధ చేసే పత్రిక ఉందికదా అని సంతోషించినాను. కాని దానిమీద కోపపడి దానిమీద రాత్రిపూట దాడిజరిపి లేకపోతే పగటిపూట ఆ విలేఖరులను పట్టుకొని యింకొకటి చేస్తే మనము యే లక్ష్యంకోసం మాట్లాడుతున్నాము? యేమి చేస్తున్నామనేది గుర్తించుకోవాలి. కోర్టుకు వెళ్లి కోర్టులో బేంక్ రాబరీ విషయం రిపోర్టుచేస్తూ ఉంటే మీ పోలీసు ఆఫీసర్ వెళ్లి లోపలవున్న కరస్పాండెంటును బయటకు లాక్కొనివచ్చి త్రోసివేసినారని అంటే యీ ప్రభుత్వానికి బాధ్యత ఉండివుంటే, he should have been kept under suspension without waiting for any orders. It is not insult for Press but it is an insult for democratic functioning. మనము కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో జరిగిన అనేక తప్పులను అనేకసార్లు ఎత్తిచూపించినాము. ఈనాడు ప్రభుత్వం చేస్తున్నటువంటి పొరపాట్లు ఎత్తిచూపిస్తే మీకు బాధ ఎందుకు కల్గుతున్నది? అంతేకాదు ముఖ్యమంత్రిగారు రెడ్ టేపిజం విషయంలో చెప్పినారు. అక్షి యిచ్చిన తర్వాత

యెంతకాలం పెండింగ్‌లో వుంచాలి ? దానిపైన వెంటనే చర్య తీసుకోవలసిన అవసరం లేదా? ఈ జాప్యం ఎందుకు అని ముఖ్యమంత్రిగారే అన్నారు. ఈనాడు జరుగుతున్నది ఏమిటి? మీకు అందరికి సంతృప్తి ఉన్నదా? మీరు వ్రాసిన ఉత్తరాలకు సమాధానాలు వస్తున్నాయా? వస్తాయి. నాకుకూడా సమాధానాలు వస్తున్నాయి. "మీ ఉత్తరం ముట్టింది. రెవెన్యూ సెక్రటరీకి పంపినాము." అంటే యీ పోస్టుమేన్ జాబ్ ముఖ్యమంత్రిగారి ఆఫీసునుంచి యెందుకు? నేనే వేసేవానిని కదా. డబుల్ పోస్టేజి వేస్తు. డైరెక్టుగా నేనే పంపిస్తాను కదా. ఇకమీదట మీరు యే డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటుకే వ్రాయం డని అనండి. రెవిన్యూ డిపార్టుమెంటులో పనికాకపోతే ఇంకొక స్థాయిలో పనికాకపోతే the only, I will approach the Chief Minister or the concerned Minister. కాని ఈ పద్ధతి యేమిటో అర్ధం కావడంలేదు, ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో ఫైల్స్ కదలకపోవడమే కాదు, పనులు ఆలస్యంగా జరగడమే కాదు, పరిపాలనా మాంద్యం, ఆంధ్రరాష్ట్రంలో జబ్బుచేసుకొని ఉంది. తాత్కాలికంగా వచ్చేటటువంటి ఉద్రేకపూరితమైన సమస్యలు మాత్రమే అప్పటికప్పుడు మీ ముఖ్యమంత్రిగారు, మీరు ఆలోచన చేస్తున్నారే కానీ దీర్ఘకాలిక ప్రాతిపదికపై పరిపాలన గురించి యిచ్చిన వాగ్దానాలు గురించి యేమి జరుగుతున్నాయనేది ఆలోచించడం లేదు. మాకు వాగ్దానాలు మాత్రం యిస్తున్నారు. ఈ ఎస్యూరెన్స్‌కు యిన్స్యూరెన్స్ ఉంటే బాధలేదు. All these assurances, if they can be insured, we can claim for compensation. కాని ఆ విధమైన పద్ధతి మనదేశంలో లేదు. అది సాధ్యమో కాదో నాకు అర్థం కావడంలేదు. అదేవిధంగా ఆహార సలహా సంఘాలు, సంప్రదింపులు సంఘాలు జిల్లా స్థాయిలోను, తాలూకా స్థాయిలోను, ఆర్. డి. ఓ. స్థాయిలో యింతకుముందు ఉండేవి, కొన్ని జరిగేవి. కొన్ని జరిగేవి కాదు. ఈనాడు జరుగుతున్నటువంటి పరిస్థితి యేమిటి? మీరు రీకాన్‌స్టిట్యూట్ చేస్తామంటున్నారు. మీరు పరిపాలనలోనికి వచ్చినతర్వాత మీరైనా రీకాన్‌స్టిట్యూట్ చేయాలికదా. రీకాన్‌స్టిట్యూట్ చేయడానికి ఎం. ఎల్. ఏ. లు. ఎం. ఎల్. సి. లు కొత్తవారు వచ్చినారు కనుక దానివి మార్చుకొనండి. తప్పులేదు. అధికారంలో ఏపార్టీ ఉంటే ఆ పార్టీ మంత్రి, ముఖ్యమంత్రి తన అధికారాన్ని ఉపయోగించుకుంటాడనేది మనకు కనపడుతున్నది. కాని మిగతా పక్షాలు విషయం కూడా మీరు తీసుకోవాలి కదా. తీసుకుంటే తొందరగా పని జరిగేదానికి ఎందుకు ప్రయత్నం చేయరు? ప్రకృతి వైపరీత్యాల గురించి రాష్ట్రస్థాయి సంఘాన్ని వేశారు. మొదటి మీటింగు జరిగింది. మేమంతా వెళ్ళినాము. కొన్ని సూచనలు యిచ్చినాము. కొన్ని సూచనలు ఇచ్చిన తరువాత కేంద్రప్రభుత్వం ఆనాడు రూ. ౩౬౬ కోట్లు విడుదల చేసిందని చెప్పినారు.

12-30 p.m విడుదలయిన డబ్బును ఏవిధంగా ఖర్చు చేశారు? వర్క్ ప్రోగ్రెస్ ఏవిధంగా వుంది. ఇసుక మేటవేయడం తొలగించారా? గండ్లుపడిన భూములను సరిచేయడం జరిగిందా? గండ్లుపడిన చెరువులకు మరమ్మత్తులు జరిగాయా? ఇవన్నీ రివ్యూ చేయాలి

నాలుగు నెలలయిన తరువాతనయినా ముఖ్యమంత్రిగాని, ప్రభుత్వంగాని చూసారా? పశ్చిమ గోదావరి జిల్లాలో ఫ్యాక్టరీలకు నష్టం వాటిల్లటం, చెరువులు తెగిపోవటం, కాలువలు తెగిపోవటం ఇసుకమేట వేయటం జరిగింది. ప్రభుత్వము 2 వేలు ఉచితంగా సబ్సిడీ యిచ్చి, మిగతా డబ్బు లోనుగా ఇచ్చి, శాండ్‌ను తొలగించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ విధంగా ఎన్ని తాలూకాలలో ఎన్ని జిల్లాలలో యీ కార్యక్రమం కొనసాగుచున్నదో ఒకసారి మీరే ఆలోచన చేయండని మనవి చేస్తున్నాను. My information is that they have taken the figures. Work is not started. They have collected the information but the progress is very low. ప్రకృతి వైపరీత్యాలలో దెబ్బతిన్న వారి విషయంలో ఎందుకు మరచి పోతున్నారు? ఎలెక్ట్రిసిటీ 1983-84లో వెయ్యి గ్రామాలకు వెయ్యాలని వుంటే 405 గ్రామాలకు వేయడం జరిగింది. ఇంకా తక్కువగా వుంటాయని అనుకొంటున్నాను. పంపుసెట్స్ మొత్తము 45 వేలు అయితే, వేసినవి 27,450 తక్కువవుంది. అవకాశముంది మీకు ఆలోచనా వుంది; ఉత్సాహమూ వుంది. అలాంటప్పుడు ఎందుకు మధ్యలో రివ్యూ చేసి, డిపార్టుమెంటును పుల్ చేయరు? హౌసింగు టార్గెట్ 2 లక్షల 20 వేలు. మార్చికి కంప్లీట్ అవుతున్నది. As on to day your achievement has not crossed even 17,000 out of 2,20,000 houses. ఈ ప్రభుత్వము పవర్‌లోకి రాగానే 2,20,000 ఇండ్లు కడతామని, పస్టుపేజులో లక్ష 50 వేలు ఇండ్ల కార్యక్రమం కొనసాగుచున్నదని అన్నారు. భాస్కరరావుగారు ఎక్స్‌పర్ట్స్ — డబ్బు ఉంది, అవకాశ ముంది అలాంటప్పుడు ఎందుకు కేటాయించిన ప్రకారం కట్టలేక పోతున్నారని అడుగుతున్నాను. క్రిందిస్థాయి అధికారులు పనిచేయకపోతే, వారిని బాధ్యులను చేసి You have not completed your target. Whether he is a Collector or Commissioner, you must sack that fellow immediately. Come to the House. We are here to congratulate and appreciate you and give our helping hand. ఆ పని చేయకుండా తొందరపాటుగా జరిగే ఈ విధమైన పద్ధతి ఏ మాత్రం మంచిది కాదు. రైతుల గురించి చెప్పారు. ఎలెక్షన్ మానిఫెస్టో క్రింద ఒక మాట వ్రాశారు. రైతులకు చేయూత :— "పండిన పంటను నిలువ చేసుకోలేక, పంటవంతయూ పంట పొలాల్లోనే ఏదో ఒక రేటుకు తెగనమ్ముకొనే రైతులకు సహాయపడేందుకు ముఖ్యమైన గ్రామీణ కేంద్రాలలో, బ్లాక్ స్థాయిలో గోడవున్స్ ఏర్పాటుచేసి, అందులో నిల్వచేసి, దానిమీద 80 పర్సెంటు డబ్బు అప్పుగా యిప్పిస్తుందని పేజి 9లో అన్నారు. ఈ ఒక సంవత్సరములో ఎన్ని గోడవున్స్ ప్రపోజ్‌చేసి, ఎన్ని కట్టారు? ఎన్ని బ్లాకులలో కట్టడానికి ప్రయత్నించారు? సంవత్సరములో అన్నీ పూర్తికావని నాకు తెలుసు. గత నెల టొబాకో విషయంలో 'నష్టపోతున్నారు కాబట్టి రు. 2 కోట్లు ఇస్తున్నాము' అని అన్నారు ఎన్ని అడ్డంకులు వచ్చినా ముఖ్యమంత్రిగారు వ్యవసాయశాఖ మంత్రిగారు కష్టపడి తెండు

కోట్లు యిచ్చారు. దీనితో ఇది పరిష్కారము అవుతుందా? ప్రభుత్వము రైతుకు తన ధాన్యాన్ని నిలువ చేసుకొనే అవకాశము కల్పిస్తే మీ దయాదాక్షిణ్యాలమీద వుండవలసిన అవసరము వుండదు. రైతు బాగా అమ్ముకోగలడు. బాగా లాభము తెచ్చుకోగలడు. నిన్న హోటల్ యజమానులు వచ్చి, నాతో క్యాజువల్ ధోరణిలో నేనేదో అంటే "ఏమిసార్, మీరనేది, మా యిష్టమొచ్చినట్లు నడుచుకొంటాము, ఇష్టమునస్తే రండి, లేకపోతే లేదు" అని అన్నారు. ఎందుకు అన్నాడు ఆమాట? అతని దగ్గర డబ్బు వుంది కాబట్టి. ఐ. టి. డి. సి., బ్యాంకు లోను యిస్తుంది. అవసరమైతే ప్రభుత్వము ష్యూరిటీ ఇస్తుంది. అయితే నా సోదర రైతన్నకు రెక్కాడితేగాని, డొక్కాడదు. ఉదయం నుండి సాయంత్రము వరకు శ్రమించి, కష్టపడి చెమటోర్చి పనిచేస్తూ, తెల్లవారగానే నా గొడ్రు, నా పశువులు, అని బాధపడే రైతన్నను ఆదుకోవడానికి మీరు చేసిన ప్రయత్నము ఏమి? రైతుకు ఒక ప్రక్క కరువు, ఒక ప్రక్క అరువు, ఒక ప్రక్క చెరువు మరొక ప్రక్క పరువు, ఎరువు ఎటుచూచినా ఇబ్బందే. చెరువుచూస్తే నీరులేకపోయే. వర్షము రాకపోతే అసలు రాదు. వస్తే చెరువులు తెగుతాయి. బ్యాంకు వకు వెళ్ళితే రేప్పురా, మాప్పురా, అది ఏది, ఇది ఏది, పాస్‌బుక్ తీసుకొరా, ఈ అవస్థలన్నీ రైతు పడవలసి వస్తున్నది, బ్యాంకులచేత కూడా. మార్కెట్ కెపాసిటీ విషయంలో మీరు మీ బడ్జెటులో కేటాయించిన డబ్బు వుందా? ఒకసారి గుర్తుచేసుకోండి.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి విషయం చూస్తే, 500 జనాభాగల గ్రామాలు కరెంటు లేనివి 72 పర్సెంటు వున్నాయి. తెలుగు దేశం ప్రభుత్వము వచ్చిన తరువాత గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రభుత్వ లెక్కల ప్రకారం 27,220 గ్రామాలుంటే 2,100 చిల్లర ఎలెక్ట్రిఫయి అయినవి. ఈ సంవత్సరము మీ టార్గెట్ వెయ్యి గ్రామాలుంటే, మీ ఉద్దేశము ప్రకారం ఆంధ్రప్రదేశ్ అంతా బాగా వుంటే, 8 సంవత్సరాలలో గాని మారుమూల గ్రామాలకు కరెంటు రాదన్నమాట. మంత్రుల ఆస్తుల గురించి చెప్పారు. మీ ఎలెక్షన్ మ్యానిఫెస్టో పేజి 4 చూడండి. మంత్రుల ఆస్తుల వివరాలు తెలుగుదేశం పార్టీ ప్రకటిస్తుంది, శాసనసభలో అనివార్యంగా ఈ ప్రకటన చేయిస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రిగారు, రామజోగయ్యగారు ఒకసారి పేజి 4ను గుర్తు చేసుకోండి. నిన్న ఎవరో అంటున్నారు "ఇచ్చేశామండి చాలాకాలం క్రితమే" అన్నారు. సంతోషమే. ఇది నా పాలసీకాదు. మీ పాలసీ. అది ప్రకటించి వుంటే మొన్న ఈ పరిస్థితి ఆ మంత్రిగారికి వచ్చివుండేదికాదు. "అన్న మనుషుల గురించి ఏమి పట్టించుకోవడం లేదులే. ఏదో అధికారుల మీద పోతున్నాడు. అన్న భరోసా ఏదో అక్కడక్కడా మాత్రమే పోతున్నాడు, మనల గురించి ఏమి పట్టించుకోవడంలేదు. కాంగ్రెసు వాళ్లనే పట్టించుకోవడం లేదు, మనసంగతి ఏముంది, మాజీ మంత్రులనే పట్టించుకోని అన్న తన మంత్రులపైన వస్తాడని ఎవరు అనుకొంటారు? అయితే ఇది

కాలవశాత్తు.... మన రామమునిరెడ్డిగారు ఆరోగ్య శాఖామంత్రిగా వున్నారు. ఆరో గ్య ప్రాథమిక కేంద్రాలలో ఎ. ఎన్. ఎమ్. వుండరు. డాక్టర్లు వుండరు. 500 సంవత్సరాల్లో లేడీ పోస్టులు డాక్టర్ల పోస్టులు ఖాళీలున్నాయి. మరి అవసరమైన సౌక ర్యాలు వారికి ఉన్నట్లుండి కలిగితే, కావాలంటే 50-30 మైళ్ళు వెళ్లాలి. వారికి కనీ [illegible] సౌకర్యములు కోకొల్లలుగా వున్నారు. అవసరములకు మీరు ప్రాధాన్యత ఇవ్వాలని కనిపించడంలేదా? నేను సీరియస్‌గా తీసుకొని మాట్లాడుతున్నాను. వెంకయ్యనాయుడుగారు సినిమా యాక్టరయితే చాలా బాగుంటుందని అంటున్నారు. ఆ ప్రమాదం ఈ రాష్ట్రానికి పట్టకూడదని అనుకొంటున్నారు. [illegible] వాళ్లను బాధపెట్టడం ఎందుకు? ఇప్పటికే ప్రజలందరూ బాధపడుతూ వుంటే, ఇం ఆశేష ప్రజానీకాన్ని బాధపెట్టదలచుకోలేదు. "సకాలంలో ప్రాజెక్టుల పూర్తి :— పేజి. 25 ఎలెక్షన్ మ్యానిఫెస్టో" 'అసంపూర్ణ ప్రాజెక్టులపై కేంద్రంపై ఆవసరమైన ఒత్తిడి తెలుగుదేశం ప్రభుత్వము తీసుకొని వస్తుంది. రాజకీయ కారణాలచేత పునాది రాళ్ళు వేయడం వంటి ఆనాలోచిత ప్రకటనలు తెలుగుదేశం ప్రభుత్వంలో జరుగవు'' అని అన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు ఫౌండేషన్ వేసి, పోచంపాడు సెకండ్ ఫేజుకు, శ్రీరాంపాదసాగర్ సెకండు ఫేజుకు కూడా ఫౌండేషన్‌వేసి, దాన్ని ఇప్పుడు ఫస్టు ఫేజులో కలిపి అనవసరమైన కన్‌ఫ్యూజన్ ఇచ్చి, గోవర్ధనరెడ్డి ప్రశ్న వేయటానికి అవకాశమిచ్చి, ఓ పొరపాట్లను మీరే చేసుకొని, మరల వాళ్లతో 'మా గ్రహపాటు'అని ఎందుకు భావపడుతారు అని అడుగుతున్నాను? మీ ఎలెక్షన్ మ్యానిఫెస్టోను రోజూ మీ మంత్రులందరూ సాయంత్రము చదువుకోడానికి అవకాశము చాలా బాగా వుంది. ఈ బాధ వచ్చేదికాదు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు గంగను ఏమైనాసరే కష్టపడి 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. అది 5 సంవత్స రాలలో నిజంగా పూర్తి ఆయితే సంతోషపడుతాను. I will pay tributes. This year the money that was allotted to Telugu Ganga by Telugu Desam is a big zero. Last year it was Rs. 6 crores from Madras brother and it is Rs. 4 crores from our brother and this year's allotment from our younger brother (Sri N. Bhaskara Rao) is zero. If I am wrong Sri Siddareddy can correct me. సిద్దారెడ్డిగారిని అడుగమనండి. ఈ తెలుగు గంగ ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగు తున్నారు. వారు యిస్తారో లేదో తెలియదు. కేటాయించకపోయినా 60 కోట్ల రూపా యలు మద్రాసు గవర్నమెంటువారు యిస్తున్నారుకదా అంటున్నారు. కాని అది యీ ప్రభుత్వం ఎలాట్‌మెంటుగా ఎలా చెప్పగలరు? తరువాత రాజకీయ పునరావాసం విష యంలో తెలుగుదేశం ఎలక్షన్ మానిఫెస్టోలో ఉన్న పేజి 36లో ఏమన్నారంటే విశ్వామిత్ర సృష్టిలోని అజాగల స్తనాలవలెవున్న యీ బోర్డులను కార్పొరేషన్లను రద్దు చేస్తామన్నారు. కొంతవరకూ రద్దు చేసారు. కాని మరల రాజకీయ పునరావాసము

కల్పించడానికి బొడ్డివారిన ఒకరిని ప్రవేశపెట్టారు. నేను యీ విషయంలో ఒక ఉదాహరణ చెబుతాను. మహిపాల్‌రెడ్డిగారు తెలుగుదేశం పార్టీ సెక్రటరీగారిని ఎన్నికలలో ఓడిపోతే వారిని ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు చైర్‌మన్‌గా వేసారు. అది రాజకీయ పునరావాసంకాదా? మీరు చేసేవి ఒకటి మరొకరు చేసింది వేరొకటినా? మిత్రపక్షంగా ఉన్నాము కాబట్టి స్నేహితులముగా ఉన్నామని యిటువంటి విషయాలన్నీ మాట్లాడకుండా ఉండమంటే మాకూ ప్రజలముందు ఒక బాధ్యత ఉంది. మాకూ ఒక మానిఫెస్టో ఉంది. నేను మదన్‌మోహన్‌గారి ఫేస్ చూసినప్పుడు నా విమర్శకు ఆయన బాధపడుతూ ఉంటే నేనూ బాధపడే వాడిని. ఎందుకంటే ఆయన నా స్నేహితుడు. అట్లాగని ప్రజలచేత ఎన్నుకోబడిన మేము వారి పార్టీని విమర్శించకుండా ఉండలేము. ఉయ్ ఆర్ కంపెల్డ్ టు డు ఇట్. కాని మేము విమర్శలు ఒక ఫాన్సీ కొరకు చేయడం లేదు. ఎవరు అయితే తప్పులు చేస్తారో వారి తప్పులు సరిదిద్దాలని చేసినవి. తరువాత మంచినీటికి యీ తెలుగుదేశం ప్రభుత్వం ప్రాయారిటీ యిస్తామన్నారు. కాని క్రిందటి సంవత్సరం కంటే యీ సంవత్సరం డ్రింకింగు వాటర్ కొరకు రు. 10 కోట్లు ఎలాటుమెంటు తగ్గిపోయింది. మంచినీటి కొరకు గ్రామాలలో ఆడపడుచులు మండుటెండలో కడుపుమంటతో నెత్తిన కుండ పెట్టుకుని 'నెత్తిన కుండ, కడుపుమంట, మండుటెండ' పీట్లతో బాధపడుతూ ఉంటే క్రింద కాళ్లు కాలుతూ ఉంటే అరమైలు నడిచివెళ్లి కుండ నెత్తిన పెట్టుకొనివెళ్లి మంచినీరు తీసుకురావలసిన పరిస్థితి స్వాతంత్రం వచ్చిన 35 సంవత్సరాలు తరువాత కూడా ఉన్నదంటే మనకు షేమ్ కాదా? ఒక ప్రక్క పరిస్థితులు ఇలా ఉంటే యింకో ప్రక్క సెంట్రల్ గవర్నమెంటు ఏషియాడ్, నాన్ ఎలైన్డ్ నేషన్స్ కాన్ఫరెన్సు అంటూ పైకి పోతోంది. ఇక్కడ ఆడబడుచులేమో మంచినీటి కోసం క్రిందికి పోతున్నారు. ఫైవ్‌స్టార్సు హోటల్సులో కూర్చొని ఆకాశహర్మ్యాలలో ఎయిర్ కండిషన్ రూమ్సులో, హంసతూలికా తల్పాలలో తలుపులూ, కిటికీలు తెరవకుండా అబ్బో దేశం బాగా ముందుకు పోతోంది అంటున్నారు. అక్కడ కేంద్ర ప్రభుత్వం ఆ పని చేస్తుంటే యిక్కడ రాష్ట్రప్రభుత్వం 10 కోట్ల రూపాయలు కోత. అక్కడ 14 కోట్ల రూపాలు ఖర్చు. అంటే ప్రజలమీద అటొకదెబ్బ, యిటుఒక దెబ్బ. ఇట్లా జరుగుతూ ఉంటే ఏ విధంగా ప్రజలు తట్టుకుంటూ ఉంటారు? ఇది ప్రజలను చీట్ చేయడం కాదా? ప్రజలను మోసం చేయడంకాదా? ఇక పోలీసుశాఖ విషయం మీ మానిఫెస్టోలో చెప్పారు. రాష్ట్ర స్థాయిలో స్పీకర్, జడ్జీలు, పాత్రికేయులు, ప్రతిపక్షనాయకులు గవర్నతో కూడిన సలహా సంఘాన్ని వేసి ప్రజల విషయంలో వచ్చిన సమస్యలు సమీక్ష చేస్తామన్నారు. ఎక్కడ ఉందీ సలహా సంఘం? మా స్పీకర్ ఎక్కడా లేడే? తరువాత ప్రకృతి వైపరీత్యాల కోసము బడ్జటులో 8 కోట్లు కేటాయించారు. కాని మొన్న జరిగిన అధిక వర్షాల వల్ల నెల్లూరు జిల్లాలో జరిగిన నష్టం 100 కోట్ల రూపాయలు. కాని 100 కోట్లు బడ్జెటులో కేటాయించమని అడగను. కాని ప్రకృతి వైపరీత్యాలకు ఎంతడబ్బు కేటా

యించాలనేది ప్రభుత్వం చూడ దృష్టిలో ఉంచాలి. ఇచ్చిన డబ్బు ఇచ్చారు. ఇక యిప్పటంలోనే యిలా చేస్తున్నారు? రెండు మూడు సంవత్సరాల నుంచి చూస్తున్న ప్రకృతి వైపరీత్యాలు బట్టి దీనికి ఎక్కువ డబ్బు కేటాయించవలసిన అవసరంలేదా అని అడుగుతున్నాను. ఇక క్రాప్ ఇన్సూరెన్సు విషయం చెప్తాను. అంజయ్యగారు ఒక పైలెట్ స్కీము పెట్టారు. కాని కాంగ్రెసు ప్రభుత్వం దానిని విస్మరించింది అనుకుంటు న్నాను. ఆ ప్రభుత్వం విస్మరించినా యీ ప్రభుత్వం ఆ క్రాప్ ఇన్సూరెన్సు గురించి ఆలోచన చేస్తున్నారా? Have you started thinking in that direction If you have thought it already please explain to this House. I will be happy.

ఇక సంవత్సరం క్రాప్ ఇన్సూరెన్స్ స్టార్టు చేసి కాంపెన్‌సేషన్ క్లెయిమ్ చేస్తా రని మీరనవచ్చు. కాని అసలు దీనిని మొదలుపెట్టడానికి ఆలోచన చేస్తున్నారా? మీరు ఆవిధమైన ఆలోచన ఏమైనా చేస్తుంటే యీ హవుస్‌కు చెబితే నేను సంతోషిస్తాను. ఇక అన్ ఎంప్లాయిమెంటు విషయం తీసుకుంటే 1982 లో అన్ ఎంప్లాయిమెంటు క్రింద రిజిష్టరు అయినవారు 17 లక్షలమంది ఉన్నారు. 1983 కు వచ్చేసరికి యివి 20 లాక్స్ అయింది. తరువాత ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ 1982 జాన్యువరికి 239.2 శాంత ఉంటే అది 1983 జాన్యువరికి 235.5 అయింది. రిటైల్ ప్రయిస్ కంట్రోల్ 9.2 శాతం ఉంటే మనరాష్ట్రంలో అది 8.2 శాతం ఉంది. ఆయిల్ సీడ్స్ 20.2 శాతం ఉంది. బియ్యం 40 శాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే యితర రాష్ట్రాలలో అది 30 శాతం ఉంది. పల్సెస్ 33.8 శాతం ఉంది. దీనిమీద మీరు కంట్రోల్ చేయలేక యీ రిటైల్ ప్రయిస్ కంట్రోలు అంతాకూడా పారిశ్రామికవేత్తల కంట్రోలులో ఉంది అంటున్నారు. మన రాష్ట్రములో మనము చేసిన పని ఏమిటి? 1982 సంవత్సరంలో ఆయిల్ సీడ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని పెట్టారు. దానిని పటిష్టంచేసి ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిని బాగా పటిష్టం చేస్తామన్నారు. ఆ విధంగా 1983-84 బడ్జెటు ప్రసంగంలో పేజీ 10 లో స్పష్టంగా చెప్పారు కాని ఆయిల్ సీడ్స్ ఉత్పత్తి ఎక్కడా కనపడడంలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలయిన తెలంగాణా రాయలసీమ, నెల్లూరు జిల్లాలో వెస్టరన్ సైడ్, వైజాగ్ జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు యింకా ఏమైనాఉంటే వాటిని అయిడెంటిఫై చేసి ఆ ఏరియాల డెవలప్‌మెంటుకోసం స్పెషల్‌గా తయారుచేసిన ప్రణా ళిక ఏమిటి? కాంగ్రెసువారి హయాములో రీజినల్ బోర్డులు మూడుపెట్టి యేమీ చేయ లేదు. అనవసరంగా రీజినల్ తగాదాలు పెట్టినట్లు అయింది కాని ఫలితము లేకుండా పోయింది. కాని యీరోజు జరుగుచున్నది ఏమిటి? బాక్‌వర్డు ఏరియాలను అయిడెంటిఫై చేయడానికి యిస్తున్న స్పెషల్ ట్రీటుమెంటు ఏమిటి? రాయలసీమలో ఆందోళన జరుగు తున్నది. ఇపుడు పరిస్థితి అక్కడ చేయిజారిపోతే ఏమి చేయగలరు? ప్రజాపీకం తీర్పు ఏదిఅయితే ఉందో దానిని కనస్ట్రక్టివ్‌గా అర్థంచేసుకొని యీ రీజినల్ ఎక్స్‌ప్లాయి

టేషన్, ఏన్‌సారిటేస్‌ను చెకప్ చేయడానికి ఏమి చేసారు? రాయలసీమ ఉద్యమాన్ని అవకాశవాదముకోసం మలుచుకుంటున్నారు. అక్కడ అన్యాయం జరిగిందనే వాస్తవం కాదనలేము. దీని విషయం పట్టించుకోవలసిన ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. అక్కడ ఫైరింగ్ జరిగిన తరువాతనే ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులను, రాజకీయ పార్టీలవారితో మీటింగు పెట్టారు. ఆరోజు రాష్ట్రంలో ఫైనాన్స్ పోర్టిఫోలియోలు తీసుకున్నవారు ఏమి చేసారు? ఇప్పుడు బాధ ఏమిటంటే రాష్ట్రంలో 6 గురు అన్ ఎంప్లాయిడ్ చీఫ్ మినిష్టర్స్ ఉంటే, వారు ఎక్కడ రాష్ట్రంలో ప్రోబ్లమ్ వస్తుందా, ఏజిటేషన్ తీసుకువద్దామా అని ఎదురుచూస్తున్నారు. వారు రాజకీయంగా ఎడ్వాంటేజ్ తీసుకోవచ్చును. కాని వారు యీ రాయలసీమకు ఇదివరకు చేసినది ఏమిటి ఇనేది ఆలోచించాలి. కడపలో ఫైరింగ్ జరిగింది. దానివిషయం యిప్పుడు జుడీషియల్ ఎంక్వయిరీలో ఉంది. కాని అక్కడ జరిగింది ఎనౌన్స్‌మెంటు చూస్తే అది నిజమో కాదో నేను చెప్పలేను. కాని అక్కడ 60, 80 సంవత్సరాల వయస్సుగల పెద్దిరెడ్డి అనే ఫ్రీడమ్ ఫైటర్‌ను పట్టుకొని తొడలమీద వాతలుపెట్టి ఇష్టంవచ్చినట్లు కొట్టారు. గుడ్డలు విప్పి అందరికీ చూపించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది. అక్కడ అనవసరంగా ప్రజలను పోలీసువారు ప్రొవకేట్ చేసారు. ప్రభుత్వం దాకా ఆ విషయం వచ్చింది కాని దానిమీద ఏమీ చర్య తీసుకోలేదు.

టైర్లలో గాలి తీసివేయడం, బస్సులపై రాళ్ళు వేయడం ఎన్నో జరుగుతున్నాయి రాజంపేటలో ఎస్.పి.గారి ఇంటిముందే ఈ పనులు జరిగాయి. అలంకార పల్లిలో ఏ విధమైన ప్రొవకేషన్ లేకుండానే ఇటువంటి సంఘటనలు జరిగాయి. ఆడవారిని ఇష్టంవచ్చినట్లుగా కొడుతుంటే ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుందా? బాధ్యులైన అధికారుల మీద పెరెండ్ ఒపినియన్ లేకుండా నిర్దాక్షిణ్యంగా రిమూవ్ చేస్తామని, ఇటువంటి దారుణ కాండాలను ఎట్టి పరిస్థితిలోనూ సహించమని ప్రభుత్వం చెప్పవలసింది పోయి మోరేల్ పోతుందేమో అని తాత్సారం ఎందుకు చేయాలి? ఈకంగా జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలుగుదేశం ప్రభుత్వానికి తేడా ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెస్ వారి పాలనలోనూ ఆడవారిని కొట్టలేదా?శవాలను రెండు, మూడు గంటలు కనబడకుండా చేస్తే ఊరుకోలేదా? వారి కాలంలోనూ నేరాలు జరగలేదా? అని ప్రశ్నించేలా చేశారు. కాదనడంలేదు.వారు చేయబట్టే తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెసువారే కనుక మంచి పనులు చేసివుంటే వారు ట్రెజరీ బెంచీలలోనే కూర్చునే వారు. మేము ఇక్కడే యథాప్రకారం ఉండేవారము. ఒకరి మొహాలు ఒకరు చూసుకుంటూ కూర్చునేవారము, మంచి పనులు వారు చేయకపోబట్టే మా ప్రక్కన మదన్‌మోహన్‌గారు కూర్చునే అవకాశం వచ్చింది. మేమూ వారు మాట్లాడుకునే అవకాశం వచ్చింది. లేకపోతే మేము ట్రెజరీ బెంచీల వద్దకో, వారు మా వద్దకో రావలసి వచ్చేది. ఈ రోజు

చూసినట్లయితే ఏ విధంగా జరగబోతోందో అర్థం కావడం లేదు. దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం గుర్తించాలి.

ఇక విముక్తి పథకం గురించి: మదన్‌మోహన్ గారు కూడా ఈ విషయం ప్రస్తావించారు. 83-84లో దీనికి రు. 2.26 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం రు. 1.40 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ పథకానికి ఎంతో ప్రాధాన్యతనిస్తానంటు బాగుంది. కానీ కేటాయింపు మాత్రం తక్కువగా చేశారు. ఇతర పథకాలకు తక్కువ కేటాయింపు జరిగినా నేను బాధపడను. 12 సంవత్సరాలలోపు బడి పిల్లలకు ఉచిత విద్య ఫ్రీ అన్నారు. ఇది మంచిది కాదని నేను ఎప్పుడో చెప్పాను, ఉచితంగా ఏదో ఇస్తున్నామని నినాదాలు ఇచ్చి, జనాకర్షణ నినాదాలు చేయడం మంచిది కాదు. అసలు విధానాన్నే మార్చి, ఆహార ధాన్యాలు స్వాధీనం చేసుకుని. ఆంధ్రప్రదేశ్‌లో అందరికి కూడా బియ్యం కిలో రెండున్నర రూపాయలకు ఏర్పాటు చేస్తే ప్రజలు సంతోషపడరా? కొందరికేమో కిలో రెండు రూపాయల బియ్యం, కొందరికేమో కిలో 2.65, బయట మార్కెటులో కిలో రూ. 4-50 ఏమిటి విధానం? రాష్ట్ర ప్రభుత్వంమీద రు. 120 కోట్లు భారం. అందులో రు. 100 కోట్లు, రాష్ట్రానిది. మరొక రు. 20 కోట్లు అమ్మగారు అనుభవించమని ఇచ్చింది. ఈ రకంగా జనంమీద భారంమోపి, ఆకర్షణ నినాదాలు చేయడంవల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. ఇటువంటివి చేయాలంటే ఎన్నో చేయవచ్చును. పెళ్ళయే వారికి తలగుడ్డ ఇవ్వవచ్చును. ముసలివారికి గొడుగు ఇవ్వవచ్చును. ఎండనగా వాననకా తిరిగే పేదవారికి చెప్పులు ఇవ్వవచ్చును. వారు సంతోషపడదారు. ఎన్.టి.ఆర్ గారు అవి నినాదాలు ఇస్తారు, దీంతో సమస్యలు పరిష్కారం అవుతాయా అని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రతి వారూ స్వంతగా. తమ కాళ్ళపై తాము నిలబడే విధానాన్ని రూపొందించి, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే ఉత్పాదక పథకాలను అసలు చేయడంకోసూ, స్పెషల్ కంపొనెంట్ ప్లాన్‌లను అభివృద్ధి చేయడంకోసూ తగిన శ్రద్ధచూపి, బలహీన వర్గాలవారిని పైకి తీసుకువచ్చే ప్రయత్నం చేసి వారికాళ్ళపై వారు నిలబడే విధానాలు రూపొందించాలి. అట్లాకాకుండా వర్షం వస్తుందా, వరదలొస్తాయా? వస్తే బాగుండు 250 రూపాయలు వస్తాయి అని జనం అనుకునే రకంగా సోమరులుగా తయారుచేసే పద్ధతి మాత్రం మంచిదికాదు, కాంగ్రెసువారు ఆ రకంగా చేసారని ఈ ప్రభుత్వం కూడా అదే ధోరణిని అనుసరిస్తుందా? అది సమంజసమా? ఇస్తుంటే వద్దనే వారెవరు ఉండరు కొందరు చెబుతున్నారు. ఏమిటంటే కిలో బియ్యం రెండురూపాయల పథకం ఉండబట్టే ఈ రకంగా అన్నం తినగలుగుతున్నాము. లేకపోతే ఏం జరిగేదో అని కిలో రు. 2.50 కు అందరికీ బియ్యం అందేలా చూస్తే, జనం ప్రభుత్వాన్ని అభినందించరా? బియ్యంలో ఇన్ని రకాల రేట్లు ఉండడం సమంజసం కాదు. అంటే నేను రెండురూపాల బియ్యం పథకాన్ని వ్యతిరేకించడం లేదు. ఈ పంపిణీ వ్యవస్థనే మార్చి రాష్ట్ర ప్రజలందరికి

క్రమబద్ధంగా తక్కువ రేటుకే బియ్యం సరఫరా చేసే విధానాన్ని రూపొందించి ప్రభుత్వాన్ని అందరూ హర్షిస్తారు. అది మంచి పద్ధతి అటువంటి విధానాన్ని అమలు చేయాలి. రైతులనుంచి క్వింటాలు రు. 138 కి కొన్నప్పటికి కిలో రెండు రూపాయలకు బియ్యం అమ్మవచ్చును. అనేది నా ఆర్గ్యుమెంట్. తరువాత జిల్లాల మధ్య ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీ లేదు. ముఖ్యమంత్రిగారు రవాణా నిబంధనలను తొలగించవలసిన అవసరం వచ్చింది. ఇప్పుడు తొలగించడంవల్ల లాభపడేదెవరో తెలిపిన విషయమే.

ఇక విద్య గురించి : జూనియర్ డిగ్రీ కళాశాలలు కలిపి 46 పెట్టారు రు. 16 కోట్లు కేటాయించారు. 46 కాలేజీలకు ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? చేసిందెంత? ముఖ్యమైన ప్రాథమిక విద్యను ఎక్కువ ప్రాధాన్యత ఎప్పుడు ఇస్తారు? ఇల్లిటరసీ వల్లనే జనం ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురిఅవుతున్నారు నేను కాంగ్రెసు హయాంలోనే చెప్పాను. ఏమంటే ఇల్లిటరసీ, ఇందిరా కాంగ్రెసు కలిసే ముందుకు పోతున్నాయని They have vested interest to keep people as illiterates in this country. 1971 లో 24.6 శాతం, 1981లో 29.71 శాతం అంటే 10 సంవత్సరాలలో విద్యా విధానంలో మన సాధించిన ప్రగతి కేవలం 10 శాతం మాత్రమే నన్నమాట. దీనితోనే సంతృప్తిపడదామా? ప్రపంచ దేశాలలో విద్యావిధానం ఏ రకంగా అమలుజరుగుతోంది అనేది చూడండి. గ్రామీణ ప్రాంతాలలో బలహీనవర్గాల, హరిజనుల, గిరిజనుల పిల్లలకు కేవలం ఫండమెంటల్ ఎడ్యుకేషన్ కూడా లేకపోవడంవల్లనే వారు బాధపడుతున్నారు, అణచివేయబడుతున్నారు. ఉమెన్ యూనివర్సిటీ పెడుతున్నామన్నారు, కృష్ణదేవరాయ యూనివర్సిటీ, సంస్కృత యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ ఎన్నో అంటున్నారు. ఇక హరిజన యూనివర్సిటీ అంటారు, మరేదో అంటాను. ఈ రకంగా సొసైటీని డివైడ్ చేసి, కలిసివుండే మన తత్వాన్ని దూరంచేస్తూ, కాస్మోపాలిటన్‌గా ఉండే అలవాటును దూరంచేస్తూ ఉండటం ఏంతవరకు సమంజసం? గిరిజనులను, హరిజనులను ప్రత్యేకంగా స్కాలర్‌షిప్స్ ఇచ్చి, తద్వారా పైకి తీసుకువచ్చే ప్రయత్నం చేయకుండా, ప్రాథమిక విద్యకు డబ్బు తక్కువ కేటాయించి, ఉన్నత విద్యకు ఎక్కువ చేయడంవల్ల నష్టపోయేది ఎవరు? మిత్రుడు మదన్‌మోహన్ గారు చెప్పారు. Sir, I entirely agree with him! If to-day. power is in my hands, I say the universities should be closed immediately and the boys of universities must be sent to the villages who should know as to what is happening in the rural side of the country. ఆ ఆలోచనే లేదు. ఆ పద్ధతే లేదు. ఎట్లాగూ యూనివర్సిటీలు స్ట్రైయికులవల్ల మూసేవుంటున్నాయి కదా, అనవచ్చును. ఆ సమయంలో పిల్లలెవరూ వాళ్ల ఊళ్ళకు పోవడం జరగదు. సినిమాలకు వెడుతుంటారు. ఈమధ్య మన మంత్రిగారు రామజోగయ్యగారు టికెట్స్ రేట్లు కూడా పెంచేశారు. సినిమాలకు కూడా పోకూడదనేమో. కనుక రాబోయే కాలంలో అయినా ప్రాథమిక విద్య విషయంలో శ్రద్ధతీసుకోవాలి. తరువాత ప్రభుత్వోద్యోగుల గురించి

చెప్పారు. 55 సంవత్సరాల తరువాత రిటైర్ ఉద్యోగి అందరికీ స్వంత ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఉన్న ఇండ్లలోనుండే వెళ్లగొడుతున్నారు. ఇక స్వంత ఇల్లు ఎక్కడ నిర్మిస్తారు? అసలు ఎన్ని ఇళ్లకు పునాది వేశారు? ఎప్పుడు పూర్తిచేస్తారు? ఆర్థికమంత్రి గారే వివరించాలి. Sir, what a wonderful psychology?

ఇక దేవస్థానాల గురించి : తెలుగుదేశం ప్రభుత్వం దేవస్థానాలను అభివృద్ధి చేస్తామనీ. పురాతన దేవాలయాలను బాగుచేయిస్తామనీ ఎన్నో చెప్పారు. కాంగ్రెసువారి కాలంలో పేదవారు రు. 1000 లకు శ్రమదానం చేస్తే, ప్రభుత్వం రు. 8,000 లు ఇచ్చి మొత్తం రు. 10,000 లతో హరిజనవాడలో దేవాలయాలు కట్టే పథకం ప్రవేశపెట్టింది. నా నియోజకవర్గంలోనే 8 దేవాలయాలను ప్రారంభించడం. అందులో కొన్ని పూర్తి కావడం కూడా జరిగింది. ప్రస్తుతం ఎండోమెంట్స్ పి. ఎం. గారివద్ద ఉండిపోయింది. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత డ్రాప్టు తీసి సంబంధిత మంత్రిగారికి (వారు ఇప్పుడు లేరు) పంపితే, వారు ముఖ్యమంత్రిగారు సమావేశం పెడుతున్నారు. 10 వేల రూపాయలు చాలవు. రూ. 16 లేదా రూ. 30 వరకూ పెంచాలని ఉంది. ఇది అవసరమే. త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కానీ యీ రోజువరకూ ఏరకమైన విధాన నిర్ణయం తీసుకోలేదు. సంవత్సరము అయింది. టైము మనకు తెలియకుండానే పోతుంది రోజులు వేగంగా గడచిపోతాయి. మొన్ననే బడ్జెటు పెట్టినట్లు వుంది. మళ్లీ బడ్జెటు సమావేశం వచ్చింది. టైము ఎంతో ఫాస్టుగా పోతోంది. దానితో పాటే మనము కూడా ఫాస్టుగా నడవాలి.

తెలుగుదేశం పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో మునిసిపాలిటీకి తాము అధికారంలోకి రాగానే ఎన్నికలు జరిపించగలమన్నారు. కృతనిశ్చయంతో. నగర పౌరుల సౌకర్యాలకు మెరుగుపరచడానికి ఇతోధికంగా కృషి చేయగలమన్నారు. కుంటిసాకులతో ఎన్నికలు వాయిదా వేయము అన్నారు. పాత నగర అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. పాతనగరం యేమేరకు అభివృద్ధి చేయబడిందో ఒవైసీగారు, నరేంద్రగారే చెబుతారు. ఇవాల్టి పరిస్థితి ఏమిటి? ఎలక్షన్స్ ఏమయ్యాయి? అధికారంలోని రాగానే అంటే ఇంకా రాలేదా? ఎప్పుడు వస్తారు? హైదరాబాదు కార్పొరేషన్ కూడా నామినేషన్ ద్వారా అధికారంలోకి వస్తే అప్పుడు జరిపిస్తారా? ఈ పనులు ఎందుకు చేస్తున్నారు? విమర్శలకు ఎందుకు తావుయివ్వడం జరుగుతోంది? కాంగ్రెసుపార్టీ వారు చేసిన పొరపాట్లను, గ్రహపాట్లను గ్రహించి, వాటిని కేవలం వల్లించడమే కాక, వారినుంచి గుణపాఠాలు నేర్చుకొని, ఆ పొరపాట్లను చేయకుండా, జరిగిన తప్పులు పునరావృతం కాకుండా, మంచి స్పీడులో ముందుకుపెడితే రాష్ట్రానికి మేలు జరుగుతుంది, పార్టీకి మంచిది. ఆ ప్రయత్నం చేయగలరని ఆశిస్తున్నాము.

)0 p m. శ్రీ జె. ఆర్. పుష్పరాజు :— అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి 1984,85 వార్షిక బడ్జెటును నేను సమర్థిస్తున్నాను. గత ఆర్థిక సంవత్సరములో ప్రవేశ పెట్టినటువంటి బడ్జెటుపైన జరిగిన చర్చను దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక సంవత్సరం నీరు విద్యుచ్ఛక్తి రంగాలకు పెంచడం ఎంతైనా హర్షనీయము అధ్యక్షా, ఎందుకంటే 1983-84 సంవత్సరాలలో ఈ రెండు రంగాలకు దాదాపు 43 శాతం కేటాయిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు 47,6 శాతం ఖర్చు చేయడం జరిగిందని చెప్పి మీ అందరికి మనవిచేస్తున్నాను. పోతే ఈ బడ్జెటులో మరీ ముఖ్యమైన ఒకటిఉన్నది. అదేమిటంటే చిన్న, మధ్య, భారీ తరహా నీటి వనరుల అన్నిటికి కూడా ఒకే విధమైన నిర్వహణా వ్యయాన్ని ఇచ్చారు. అది దాదాపు 15 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అది మీ అందరికి తెలుసు. పోతే గత సంవత్సరంలో అనుకోనటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పటికి కూడా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలవల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ రైతాంగాన్ని ఆదుకోవడం వల్లనే 115 లక్షల టన్నుల ఆహారఉత్పత్తి జరిగిందని చెప్పి చెబుతున్నాను. పోతే రైతులందరికీ గిట్టుబాటు ధరలను గురించి గౌరవనీయ సభ్యులు అనేక మైనటువంటి సూచనలు చేసారు. ఈ సందర్భములో ఒక విషయం గుర్తుంచుకోవాలి అదేమంటే ఈ రైతులకు గిట్టుబాటు ధరలను చెల్లించే అంశము అది కేవలం కేంద్రప్రభుత్వం బాధ్యతగా వుందనే సంగతి మన అందరికీ తెలుసు. ఇటీజ్ నాట్ ఏ స్టేట్ సబ్జక్టు, అని మనవి చేస్తున్నాను. 1982-83 సంవత్సరములో 8.5 శాతం దిగుబడి కలిగిన చెఱకుకు కేంద్ర ప్రభుత్వం చూపెంచిన మద్దతు ధర రు. 170 లు ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం దానిని రు. 180 లు సూచించి రు. 10 లు అదనముగా చెల్లించి దాదాపు రు. 21 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసింది. ఈ విషయము తమ దృష్టికి తెలిసే వుంటుంది. అట్లాగే ఆరుగాలం కష్టించి పండించిన పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలులేక బాధపడవలసివస్తున్న సమయములో రాష్ట్ర ప్రభుత్వం ముందుకువచ్చి దాదాపు రు. 2 కోట్లు పొగాకు రైతులకు ఇచ్చి ఆదుకోవడం కూడా ఎంతో హర్షనీయము. అట్లాగే ప్రస్తుతం ప్రత్తి ధరలను గురించి మనము ఆలోచించినట్లయితే కేంద్రము మన ప్రక్కన ఉన్నటువంటి తమినాడుని, ఆంధ్రప్రదేశ్‌ని ఏవిధంగా వివక్షణలతో చూస్తున్నదో మనకు అర్థమవుతున్నది. తమిళ నాడుకు ఎమ్. క్యు. 5 కి దాదాపు ఒక బేలుకు రు. 650 లు చెల్లించింది. అదే బేలుకి మన రాష్ట్రంలో దాదాపు రు. 547లు చెల్లించిరేది. అంటే దాదాపు రు. 100 లు డిఫరెన్సు పక్క తమిళనాడుకు మనకు ఉన్నది. అలాంటి సంధర్భంలో తమిళనాడుతో ఉన్న మార్క్‌ఫెడ్‌వారు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ఇక్కడ కొంటున్నారు. ఆ సంగతి మీకు తెలిసేవుంటుంది.

ఈ ప్రభుత్వం అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను తీసుకున్నది. దీనిలో భూమిశిస్తు రద్దుచేయడం, మెట్ట కమతాలను, మాగాణీ కమతాలలో నున్న మెట్ట

భూములకు ఈ మినహాయింపు రద్దుచేయడంవల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన ఇంకా రు. 9 కోట్ల భారం పడినప్పటికీ కూడా యిది సహృదయంతో యీ విధంగా తీసుకోవడం హర్షణీయమైన విషయం.

తరువాత ఈ ప్రభుత్వం పేదవారికి, బడుగు వర్గాల వారికి అంకితమై అయ్యింది. వారిఅభివృద్ధికి ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నదో అందరికీ తెలుసు. అదే కిలో. బియ్యం రెండు రూపాయల పధకం. దానిలో దాదాపు 108 లక్షల కుటుంబాలకు రు. 180 కోట్ల రూపాయల బియ్యం పంపకం జరుగుతున్నది. ఈ సందర్భంలో మీకొక విషయం గుర్తుంచుకోవాలి. అదేమంటే యీ చౌకదుకాణ దారులలో బలహీన వర్గాలవారు ఉన్నారు. వారు తగినంత ఆర్థికవనరులు లేకపోవడంవల్ల సక్రమంగా బియ్యం కోటాకు గానూ, మిగతా నిత్యావసర వస్తువులు సక్రమంగా దొరకడంలేదు. ఈ సందర్భంలో బడుగువర్గాలకు చెందిన చౌకదుకాణాల వారికి బ్యాంకులద్వారా ఆర్థిక సహాయం చేసి సక్రమంగా పంపిణీ వ్యవస్థను చేపట్టాల్సిన అవసరం చాలా వుంది. అలాగే గత సంవత్సరము మనము గమనించినట్లయితే ఈ పేదవారికి ఎక్కువ సంఖ్యలో ఇళ్ళ స్థలాలను కేటాయించడం జరిగింది. గత సంవత్సరంలో దాదాపు 1,45,238 మందికి ఇళ్లస్థలాలను పంపిణీచేయడంజరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల స్థలాలను ఇవ్వడం అనేది లక్ష్యంగా పెట్టుకోవడం కూడా ఎంతో హర్షణీయం.

పోతే యీ హరిజన వెల్‌ఫేర్‌కు 1983-84 ఆర్థిక సంవత్సరంలో రు. 180 కోట్లు కేటాయించిన సందర్భంలో యీ 1984-85 సంవత్సరంలో దాదాపు రు. 163 కోట్లు కేటాయించడం యెంతో హర్షణీయం. హరిజనులకు మిగతా వర్గాలవారికి సమాజంలో ఆర్థికంగా స్థిరపడడానికి అందరితోపాటు సమానంగా వుండాలనే ఉద్దేశంతో జిల్లాకు రెండు రెసిడెన్షియల్ స్కూల్సు యీ హరిజనుల కొరకు తెరవడం హర్షణీయమైన విషయం. విద్యారంగాన్ని కూడా మనము ఒకసారి గమనించినట్లయితే జాతీయస్థాయిలో నిరక్షరాస్యతాశాతం దాదాపు 34.8 శాతం ఉండగా మనరాష్ట్రంలో అది 29.94 ఉంది. అంటే జాతీయ అక్షరాస్యతస్థాయికంటే కూడా అది చాలా తక్కువస్థాయిలో ఉన్నది. అలాంటి పరిస్థితులలో విద్యాప్రమాణం పెంచాలనే ఉద్దేశంతో ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టింది. నూతనముగా ఏకోపాధ్యాయ పాఠశాలలు దాదాపు 16738 మంది కొత్తగా ఉపాధ్యాయులను నియమించడం జరిగినది. తరువాత డిగ్రీ కాలేజీలకు ప్రభుత్వరంగంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు 18. ప్రయివేటు డిగ్రీ కాలేజీలు 7, జూనియర్ కాలేజీలు చూస్తే ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 28, ప్రయివేట్ జూనియర్ కాలేజీలు 8 అనేది కూడా ఈ ప్రభుత్వం ప్రారంభించింది.

ఈ ప్రభుత్వం నూతన విధానాన్ని కార్మికస్థాయిలో కూడా యీ వృత్తివిద్య అనేది ప్రవేశపెట్టినది. ఎందువల్లనంటే గాంధీజీ మహాత్ముడు చెప్పినట్లు 'కలిసి లెర్నింగ్ బై

ఎర్నింగ్ దానిని మోటివ్‌గా పెట్టుకొని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ వ్యవహరించడము కూడా యెంతో హర్షనీయం.

ఈ ప్రభుత్వం స్త్రీ సంక్షేమానికి అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్టినది. ప్రత్యేకంగా ఉద్యోగాలలో రిజర్వేషనులను కల్పించడం, పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమానంగా ఆస్థిహక్కును శాసనంగా రూపు కల్పించడం, ముఖ్య పట్టణాలలో దాదాపు 8 వర్కింగు ఉమెన్సు హాస్టల్సు కూడా వారు ఏర్పాటుచేయడం అన్నది చాలా హర్షనీయం.

ఈ మాండలీకం రాజ్యాంగ విధానాన్ని చాలా హర్షించవలసి వున్నది. జనతా పార్టీ హయాములో నున్న అశోక్ మెహతా కమిటీ రిపోర్టుగానీ, మురళీధర్ కమిటీగాని, నరసింహం కమిటీ రిపోర్టు యీ మండలి రాజ్యాంగవిధానం అన్నది యీ 3 అంచల నష్టాన్ని తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టడం చాలా హర్షనీయం. అలాగే జిల్లాకు ఒక ప్లానింగుబోర్డు అన్నది, ప్లానింగు కమిటీ అన్నది నిర్ణయించడం కూడా చాలా హర్షనీయం. ఏ జిల్లాకు చెందినవారు ఆ జిల్లాలోనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ఒక్కొక్క జిల్లాకు కోటి రూపాయలు కేటాయించడం చాలా హర్షనీయం.

ఎక్సైజు, రెవిన్యూ, పోలీసు శాఖలపైన అజమాయిషీకి డిస్ట్రిక్టు ప్లానింగు కమిటీను ఇవ్వడం కూడా చాలా హర్షనీయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు గురించి యెక్కువ చెప్పను. గతములో సంభవించిన యీ రాష్ట్రానికి సంబంధించిన పెనుతుఫాను వరదలవల్ల నష్టంగురించి మన రాష్ట్రం కేంద్రప్రభుత్వాన్ని కోరినటువంటిది రు. 452.04 లు. దానిని కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి మొత్తం గమనించినట్లయితే అది యెంతో నిరుత్సాహకరంగా వుంది, అది రు. 67.09 కోట్లు కేటాయించినది. మనము కోరినది రు. 452 కోట్లు అయితే వారు ఇచ్చినది రు, 67 కోట్లు మాత్రమే. ఇలాంటి వివక్షణత కేంద్రము మన రాష్ట్ర ప్రభుత్వం మీద చూపిస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య మంచి సంబంధాలు ఎలా కొనసాగుతాయో మనం అర్థం చేసుకోవాలి. అందువల్ల అనేకమైన లాసెస్ వున్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వున్న సత్ సంబంధాలు గమనించినట్లయితే ఫెడరల్ వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితులలో సత్ సంబంధాలు నెలకొల్పాలంటే it is not by change of Laws but by mere change in the hearts. అందువల్ల వాళ్ళ హృదయాలను మార్చుకుంటే తప్ప లాసెస్‌లో చేంజిరాదు. కనుక కేంద్రం రాష్ట్రంతో మంచి సంబంధాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

زمانے میں جو کچھ بھی اردو تھی اسکو ختم کردیا گورنمنٹ میں آپ
پر اردو بورڈ نظر نہیں آتا خود بتائیے آپ نے مینارٹیز کیلئے کیا کیا -
کچھ بھی نہیں کیا بلکہ آپ نے انکو تباہ و تاراج کرنے کی اسکیم لاتے ہیں
جسکی وجہ سے ہمیں بڑی تکلیف ہوتی ہے - اردو اسکولس کو آپ دیکھئے
جہاں چھت کے نیچے پڑھ رہے ہیں یہیں آپ کی گورنمنٹ ہے ملک پیٹ کے
اندر ایک اسکول ہے جس کے فوٹوز اخبارات میں شائع ہوئے چھت نہیں
ہے فرنیچر نہیں ہے بچے نیچے بیٹھ کر پڑھ رہے ہیں پھر آپ کہتے
ہیں کہ ترقی ہورہی ہے یہ عجیب وغریب قسم کی الٹی ترقی ہورہی ہے -
اسکولوں کی چھتیں ختم ہورہی ہیں آپ ترقی کررہے ہیں -

آج لا اینڈ آرڈر کا یہ عالم ہے آج صرف ایسا معلوم ہوتا ہے
حکومت کوئی فیصلہ نہیں کرسکتی بلکہ عہدیدار فیصلہ کرتے ہیں - حکومت کا
ایسا کوئی واضح نقط نظر نہیں ہے جو آج ہی ایک اردو اخبار کے
رپورٹر کو مارا اور پیٹا گیا کیونکہ وہ پولیس کے خلاف رپورٹنگ کرتا تھا - اسکو
بھی مارا گیا - حیدرآباد اور اضلاع میں ڈکیتیوں کے کیسس ہورہے ہیں
سکوں کو لوٹا جارہا ہے - اور یہ غور کرنے کی بات ہے باہر سے تقریباً
10 ہزار پولیس فورس کو بلوایا گیا اتنی فورس یہاں رکھکر بھی لا اینڈ
آرڈر قائم نہیں کرسکتے ہیں تو پھر ایسے عہدیداروں کے خلاف آپ نے
کیا کارروائی کی جو لا اینڈ آرڈر کو قائم کرنے میں ناکام ہوچکے ہیں - لیکن
اسکے بعد بھی کچھ نہیں ہوا آج نوبت یہاں تک بڑھتی جارہی ہے کہ نئے
نئے مسائل پیدا ہوتے جارہے ہیں - جب ہم مقدمہ جیت لیتے ہیں سیشن
سے سوپریم کورٹ تک مسجد کے تعلق سے لیکن آج بھی حکومت اس پر
قبضہ کی ہوئی ہے - اور پھر کہتے ہیں کہ ہم مینارٹیز کے تعلق سے بڑی
ہمدردی رکھتے ہیں اسی طریقہ سے نوبت پہاڑ کا معاملہ ہے یہاں پر بھی
کئے ہوئے ہیں آج تک کوئی تصفیہ نہیں ہوتا - شہر حیدرآباد کے
اندر اتنا بڑا واقعہ ہوا ایک چٹ فنڈ والے نے 10 کروڑ روپے لیکر بھاگ گیا -
لیکن پولیس آج تک اس کیس کو اکی سلجھانے میں ناکام رہی اور خود پولیس
ڈپارٹمنٹ کے مطابق 3 کروڑ روپیہ کا فیگر ہے اور اگے بڑھتا ہی جارہا ہے
یہ بڑی افسوس بات ہے کہ وہ کچھ دن تک یہاں پر رہا اور اسکے بعد بھاگ
گیا - پولیس نے اسکو پکڑا نہیں اور اس کے تعلق سے گورنمنٹ نے کچھ کیا -
پیسہ لیکر جاتے ہیں کسی کی بچی کی شادی ہے اور کسی کے کچھ ..
آخر کب تک لیے سلسلہ چلتے رہے گا - پولیس اسمیں ناکام ہوچکی - کم سے
کم گورنمنٹ کا کام تھا اس پر فوری اکشن لیتے - مجھے اسپیکر صاحب
اس تعلق سے کچھ کہنا ہے میں اس کیلئے 329 رولس کے تحت نوٹس دیا
تھا لیکن اس کو معمولی سوال میں تبدیل کیا گیا - اتنا بڑا اسکنڈل ہوا -
اس لئے اس کو میں 329 رولس کے تحت اٹھانا چاہتا تھا لیکن اسکو معمولی سوال
میں تبدیل کردیا گیا - یہ بڑی افسوس کی بات ہے میں چاہتا ہوں آپ اس
نظم ونسق کو دیکھیں جو حالات اسمبلی کے اندر پیش ہورہے ہیں - ہمارے
لئے بہت ہی مشکل ہوگا - پھر ہم ایسے مسائل کو کہاں اٹھائیں -
دوسری چیز میں یہ کہنا چاہتا ہوں جو مسائل دن بدن بڑھتے جارہے ہیں
آپ اسکا حل کیجئے - آپ دیکھئے کہ نظام آباد کے اندر کیا ہوا - بغیر
کسی اشتعال کے دو پولیس آفیسرس نے پی کر پورے لوگوں کو مار پیٹ رہے میں
یک پتنگ تھی مکان کو توڑ دیا اور موت میں مسمس کر دیا گیا - آخر یہ
. الم ہیں جسکو اتنی مراعات مل چکی ہیں ... ہوں شاہی
اور ... ہی شہزادوں کو جاکر حوالات میں یہ ... بتارہا ہے
اس تعلق سے کوئی اقدام نہیں کیا جاتا - جب کوئی بات کہی جاتی ہے تو
یہ کہا جاتا ہے کہ فلاں منسٹر صاحب نے مجھے نظام آباد میں تبادلہ کیا ہے
... نہیں ہوسکتا - یہ عجیب وغریب قسم کا حال ہے پھر آپ ایسے
... حضرات کو دیکھیں اور ان پر اصلاح کریں -

شری سلطان صلاح الدین اویسی :- جناب ڈپٹی اسپیکر صاحب میں تقریر شروع کرنے سے پہلے میں یہ کہنا چاہتا ہوں کہ یہ بڑے افسوس کی بات ہے کہ کونسل کو ختم کرنے کی بات کرتے ہیں لیکن فینانس منسٹر صاحب اور دوسرے منسٹرس سب کے سب وہاں پر جاکر بیٹھتے ہیں کونسل کی کوئی اہمیت نہیں ہونی چاہئیے کہتے کو اسے ختم کرنے کیلئے ایک ریزولیشن پیش کرتے ہیں اور ہم اسکی تائید کرتے ہیں لیکن آپ کے منسٹر صاحب کا ایسا رویہ ہے

شری پی مہندر ناتھ - میں حاضر ہوں نوٹ لینے کیلئے -

شری سلطان صلاح الدین اویسی - آپ نوٹ لے رہے ہیں یہاں پر ٹیپ ریکارڈ ہورہا ہے اسے گھر لیے جاکر سن لیجئیے یا نہیں تو ہم گھر میں بیٹھ کر تقریر لکھکر بھیج دینگے آپ اپنے گھر میں رہے کر سن لیجئے -

شری پی مہندر ناتھ - میں نے یہ کہا کہ آپکو کوئی شکایت کا موقع نہیں دینے کیلئے یہاں پر بیٹھا ہوں -

شری سلطان صلاح الدین اویسی - آپکے منسٹر خود وہاں جاکر بیٹھتے ہیں یہ ہاوز کی کوئی اہمیت نہیں ہے -

شری پی مہندر ناتھ - وہ آگئے ہیں یہ سن رہے ہیں -

شری سلطان صلاح الدین اویسی - اچھا وہ سن رہے ہیں اسپیکر صاحب کیے ایر کنڈیشن روم میں بیٹھکر یہی کارکردگی ہے - یہ چیزیں ایسی ہیں جسکا واقعی بہت دکھ ہوتا ہے خیر یہ اس بجٹ میں چند ایسی چیزیں ہیں لیکن جس چیز کیلئے ہم توقع رکھے تھے وہ کچھ بھی نہیں ہے جیسے خود ایکے مینیفسٹو کے اندر یہ کہا گیا تھا کہ میونسپل کے الکشن کرائینگے لیکن آج تک نہیں ہوئے - گذشتہ بجٹ کے اندر اولڈ سٹی کی ڈیولپمنٹ کیلئے دیڑھ کروڑ روپیہ رکھا گیا تھا جس کا ذکر خود فینانس منسٹر صاحب نے اپنے بجٹ اسپیچ میں کہا تھا لیکن آج تک وہ روپیہ نہیں دیا گیا یہ عجیب و غریب قسم کا بجٹ ہے کیا یہ بجٹ ہے یا بنیہ کا کھاتہ جب چاہے لکھ لیئے اور جب چاہے نکال دے - یہ بہت ہی افسوس ناک بات ہے کہ کس طریقہ سے ان مسائل کو آپ نے آجتک حل نہیں کیا آپ کی ایک سال کی کارکردگی فتح میدان کے اندر آپ نے اعلان کیا - مینارٹیز کارپوریشن کو آپ نے قائم کیا لیکن انکے لئے آپ نے بجٹ میں کچھ نہیں رکھا - آپ دیکھ رہے ہیں مینارٹیز کیلئے آپ نے کوئی کام نہیں کیا صرف وعدے کئے لیکن کام کچھ نہیں کئے اب آپ سے کوئی توقع نہیں رہی اور نہ آئیندہ توقع رکھ سکتے ہیں - عوام نے آپکا ساتھ دیا آپ کو زیادہ ووٹ ملے لحاظ آپ نے حکومت بنائی - مسلمانوں کی سب سے زیادہ اکثریت مجلس اتحاد المسلمین کے ساتھ ہے - آپ وقف بورڈ بنائے لیکن اس وقف بورڈ میں ایک بھی مجلس اتحاد المسلمین کا نمائندہ نہیں ہے کیا یہ ڈیماکریسی نہیں صرف آپ کے لئے ہے کیا ہمارے لئے نہیں ہے کیا مسلمان دوسرے درجہ کے شہری ہیں - کیا یہی جمہوری طریقکار ہے کیا یہی طریقکار دوسروں کیلئے نہیں ہے آپ خود اپنے گریبان میں منہ ڈالکر دیکھیں - جب جج کمیٹی بنتی ہے اس کمیٹی میں ایک بھی ہمارا نمائندہ نہیں ہے - عجیب و غریب قسم کا جمہوری انداز ہے - مینارٹیز کی زبان اردو ہے - [illegible] سے آپ نے کوئی کام نہیں کیا پچھلی حکومت

శ్రీ డి. రాజశేఖర్ (కందిపాడు) :— అధ్యక్షా, 1984-85 బడ్జెటు ప్రశంసనీయముగా వుంది, లోటు బడ్జెటు అయినప్పటికి ఖంగారుపడవలసిన పనిలేదు. రాష్ట్రములో వున్న అదనపు వనరులను సమీకరించుకొని లోటు బడ్జెటును భర్తీ చేయవచ్చుననే నమ్మకముతో వుంది. గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం మైనర్ యిర్రిగేషన్‌కు 10 శాతం కేటాయింపులు పెంచడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ, దాని అనుబంధ సంస్థలకు గతసారి 126 కోట్లు వుంటే ఈసారి 177 కోట్లకు పెంచడం జరిగింది. మైనర్ యిర్రిగేషన్ క్రిందకు చూస్తే చిన్న చిన్న చెరువులు, గొట్టపుబావులు ఎక్కువగా వున్నాయి. వాటిని రిపేరు చేయవలసి వుంది. మైనర్ యిర్రిగేషన్‌కు కేటాయింపు యింకా పెంచవలసిన అవసరం వుంది. మేజర్ యిర్రిగేషన్‌కు గతసారికన్న ఈ సంవత్సరం 50 పెర్సెంటు పెంచడం జరిగింది. మేజర్ యిర్రిగేషన్‌కన్న మైనర్ యిర్రిగేషన్ స్కీములకు ఎక్కువ కేటాయిస్తే బాగుంటుంది మేజర్ యిర్రిగేషనులో తెలుగుగంగ వంటి భారీ పథకాలను తీసుకోనడం జరుగుతున్నది. మేజర్ పోర్ట్సు. మైనర్ పోర్ట్సు. మైనర్ పోర్ట్సుని రాష్ట్ర ప్రభుత్వం డెవలప్‌చేస్తే రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదకారిగా వుంటుంది. సాంఘిక సంక్షేమ పద్దు, హౌసింగ్‌స్కీము, అర్బన్ డెవలప్‌మెంటు, ప్రకృతి వైపరీత్యమువల్ల ఏర్పడిన నష్టములో రిలీఫ్, రిహేబిలిటేషన్‌కు ఎక్కువ మొత్తాలను కేటాయించడం గమనించదగిన విషయం. రు. 2/-లకు కిలో బియ్యం, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, ఉద్యోగాలలో 30 శాతం కేటాయింపు ఈ ప్రభుత్వం తీసుకొన్న అభివృద్ధి కార్యక్రమాలు. శాంతి భద్రతలు. జరుగుతున్న బందిపోటు దొంగతనాలను అరికట్టడానికి పోలీసు డిపార్టుమెంటుకు ఎక్కువ బడ్జెటు కేటాయించాలి. వైర్‌లెస్ సెట్స్ ఎక్కువగా యిస్తే వాటిని అరికట్టడానికి వీలవుతుంది.

శ్రీ పి. కోటేశ్వరరావు (ఒంగోలు) :— అధ్యక్షా, మొన్న 18వ తేదీన ఆర్థిక మంత్రిగారు బడ్జెటును ప్రవేశపెడుతూ మాకు సుదీర్ఘమైన నోటును యిచ్చారు. చక్కటి భాషలో సత్యానికి దూరముగా బడ్జెటులో ఎన్నో విషయాలు చూపించడం జరిగింది. వారిచ్చిన డేటానుబట్టిచూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా దిగజార్చుతు పోతున్నారో కళ్లకు కట్టినట్లు కన్పిస్తుంది. 1982లో కరెంటు పూర్తిగా వున్నప్పటికి, వ్యవసాయికముగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికి, పారిశ్రామికముగా అభివృద్ధి చేసినపుడు వెనుకబడిపోయిన విషయాన్ని ప్రభుత్వం ఏమాత్రం గమనించినా యాజమాన్యానికి కార్మికులకు వున్న సంబంధాలలో ఏ విధంగా వ్యవహరించినది ప్రత్యేకముగా చెప్పుకోనవలసిన అవసరం వుండదు. గతములో కరెంటు విషయంలోగాని, యిర్రిగేషను విషయంలోగాని చేసిన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి కొంతవరకు అవకాశం యిచ్చినప్పటికి ఆశించినంతగా బడ్జెటులో కేటాయింపులు కల్పించడం లేదు. ఎలక్షన్ టైములో చెప్పిన మాటలకు గత సంవత్సర కాలములో జరిగిన కార్యక్రమాలకు ఎటువంటి పొంతన

కన్పించడం లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామన్నారు, కాని ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాలనుంచి 55కు తగ్గించి ఎంతోమందిని యింటికి పంపించారు. మునసబు, కరణాలను యింటికి పంపించారు. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ని రద్దుచేసి కొన్ని వేల మందిని యింటికి పంపించారు. ఎవరికైనా ఉద్యోగాలు యిచ్చారా అంటే ఈ నెలలోనే రు. 398/-లు కన్సాలిడేటెడ్ పే మీద టీచర్స్ పోస్ట్సు కొన్ని యిచ్చినట్లుగా కన్పిస్తున్నది. కరెంటు ఫెయిల్యూర్ విషయంలో మొన్న ఆర్థిక మంత్రిగారు చెప్పారు, నాగార్జునసాగర్ కుడికాలువ నీరు జూన్ 1 నాటికి యిస్తున్నామని, ఎవరో చచ్చిపోవడంవల్ల నీరు విడిచిపెట్టవలసి వచ్చిందని ఇలా ఏవేవో చెప్పారు. కరెంటు ఏదో పట్టణాలలోను, నగరాలలోను తప్ప గ్రామీణ ప్రాంతాలలో వుండదు. దీనివల్ల రాబోయే సంవత్సరాలలో మన అగ్రికల్చరల్ డెవలప్‌మెంటుకాని, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకాని ఏ విధంగా వుంటుందనేది ఊహించడానికి అవకాశం వస్తున్నది. రెండు రూపాయలకు కిలో బియ్యము, మధ్యాహ్నం భోజనము పెడుతున్నామని సాకులు చెప్పుకొంటూ ముఖ్యమైన కార్యక్రమాలమీద దృష్టిని కేంద్రీకరించక పోవుటవల్ల ఫలితాలు వెంటనే కన్పిస్తున్నాయి. తరువాత కూడ కన్పిస్తాయి. కిలో బియ్యము రెండు రూపాయల పధకము విషయంలో వీరు కొత్తగా చేసినది ఏమీలేదు. గతములో రు. 1-90 లకే యివ్వడం జరిగింది. ఎప్పుడూ యివ్వలేదు. బజారులో ధరలు పెరిగినపుడు డెల్టా ఏరియాస్‌లో సెప్టెంబరు, అక్టోబరు నెలల్లోను, అప్‌లాండ్ ఏరియాస్‌లో జూన్ నుంచి నవంబరు వరకు యివ్వడం జరిగింది. 3000 రూపాయల ఆదాయం వున్నవారికి అనే రెస్ట్రిక్షన్ లేదు. ఏ ప్రాంతాలలో అయితే రేట్స్ ఎక్కువగా పెరుగుతున్నాయో అక్కడ యివ్వడం జరిగింది. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నామన్నారు. ఎంతమందికి ఇస్తున్నారు, ఎన్ని ఇస్తున్నారని అడుగుతున్నారు. ప్రభుత్వానికి సరైన అవగాహన లేకపోవడంవల్ల, ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్ సరిగా లేకపోవడంవల్ల ప్రజలు నాలుగు రూపాయలకు కొనుక్కొనే పరిస్థితి ఏర్పడిందని మనవి చేస్తున్నాను.

ఇక, మధ్యాహ్న భోజన పథకం వుంది. అది ఎక్కడ ఎలా అమలు జరుగుతున్నదో ప్రజలందరకూ తెలుసు. కృష్ణాజిల్లాలో వంద గ్రామాలలో కూడా అమలు జరగడంలేదు. మూడువేల రూపాయల ఆదాయం మించని వారిని పెడతామన్నారు. ఒక గ్రామంలో భార్యాభర్తలిద్దరూ కూలికివెళ్ళినా సంవత్సరానికి మూడువేల రూపాయలకు మించి ఆదాయం వస్తున్నది. అందువల్ల ఇది చాలామందికి వర్తించడంలేదు. అందువల్ల ఇది అపహాస్యంగా తయారైనది. మిషనరి స్కూల్స్‌లో ఇది అమలుజరగడం లేదు. అక్కడే ఎక్కువ మంది హరిజనులు చదువుకుంటూ వుంటున్నారు. ఉన్నత కుటుంబాల పిల్లలు చదువుకుంటువున్న ఇతర పాఠశాలల్లో ఇది అమలుచేయడంవల్ల ఇది ఎక్కువమందికి ఉపయోగపడటం లేదు.

ఇక, ధాన్యానికి బస్తాకు 50 రూపాయలు ఎక్కువగా ఇస్తున్నామన్నారు. ఆ విధంగా ఎక్కడైనా అసలు జరుగుతున్నదా అని అడుగుతున్నాను. పలాస్ ధాన్యం మూడువందల రూపాయలకు అమ్ముతున్నారు, రైతులకు ఎక్కువ నష్టపోతున్నదన్న విషయంలో వాస్తవం లేదని మనవిచేసున్నాను.

ఇక, ఇరిగేషన్‌కు సంబంధించి 15 రూపాయలు మైన్‌టెనెన్స్ గ్రాంటు ఇస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు 80 రూపాయలు ఇచ్చింది. ఇప్పుడు మీరు ఇస్తున్న 15 రూపాయలు ఎలా సరిపోతుందని అడుగుతున్నాను. గత సంవత్సరం ఫ్రీజ్ అన్నారు ఎన్నో లక్షల రూపాయలు బకాయిలు చెల్లించవలసినవి వున్నాయి. అది ఇవ్వలేదు. ఇప్పుడు 15 రూపాయలు ఇస్తామంటే అది ఏమాత్రం సరిపోదని మనవి చేస్తున్నాను. అదీగాక రెవెన్యూ రికార్డులలో వున్నదానికి, వాస్తవంగా సాగు అవుతున్న భూమికి తేడా వుంటుంది కనుక మీరు ఆ లెక్క ప్రకారం ఇచ్చినా ఇచ్చింది సరిపోదని మనవి చేస్తున్నాను. యథార్థంగా ఎంత సాగు అవుతున్నదో లెక్కలు తీయించి ఆ ప్రకారం ఇస్తూ ఇంకా ఎక్కువ మొత్తం ఇవ్వవలసివుంటుందని కూడా మనవిచేస్తున్నాను. డ్రయినేజ్ సెస్ విషయం వుంది. మా జిల్లాలో మండవల్లి, కైకలూరు, కొల్లేరు ప్రాంతాలలో ఏమీ ఖర్చుపెట్టటంలేదు. ఏదైనా అడిగితే ఫ్రీజ్ అంటున్నారు. కైకలూరు, మండవల్లి ప్రాంతాలలో 40 వేల ఎకరాలు మునిగిపోయే ప్రమాదం వుంది. అక్కడ కోటి రూపాయలు ఖర్చుపెట్టి అయినా మన్ను వేయించాలి. ముంపు నుండి రైతులను రక్షించాలి, ఆరు రూపాయలు తగ్గించినందువల్ల ఎవరూ సంతోషపడటంలేదు. రైతాంగానికి ఉపయోగపడే చర్యలు, వారికి మేలు కలుగచేసే కార్యక్రమాలు తీసుకుంటేనే వారు సంతోషిస్తారు, విత్తనాలు కూడా వారికి సప్లయి చేయాలి. తెలుగుగంగ అంటున్నారు. లెఫ్ట్ కెనాల్ అంటున్నారు, నెల్లూరు జిల్లాకు ఎక్కువ వాటర్ అంటున్నారు. మీరు ఏదైనా చేయండి గాని ఓల్డు డెల్టాకు గ్యారెంటీగా నీరు ఇచ్చే పరిస్థితి వుండాలి. పులిచింతల ప్రాజెక్టు విషయం వుంది. అక్కడ ఎక్కువనీరు సముద్రంలోకి పోతున్నది. దానిని అరికట్టటానికి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలి, రిజర్వాయర్ ఏర్పాటుచేసి నీటిని సద్వినియోగపరిస్తే ఓల్డుడెల్టా ఏరియాలో 12 లక్షల ఎకరాలు సాగు అవటానికి అవకాశం వుంది. గత వంద సంవత్సరాల నుండి వరి అన్నం తినే ప్రజలకు ఇప్పుడు జొన్నలు తినే పరిస్థితి కల్పించకూడదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేకాకుండా యీవాడు మండలాల కార్యక్రమాలు తీసుకొని వచ్చినారు. మునసబులు, కరణాలను రద్దుచేశారు. రద్దు చేయండి అభ్యంతరం లేదు. ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ లేకుండా సడన్‌గా యేదో మేము చేస్తున్నామని యీవాడు గ్రామాలలో ఉన్నటువంటి ప్రజానీకం పడే బాధలు చూస్తే యెవరూ తీర్చలేని పరిస్థితులు ఉన్నాయి. ఒక యిన్‌కం సర్టిఫికేట్ కావాలన్నా, ఒక కేస్ట్ సర్టిఫికేట్ కావాలన్నా, తాలూకాలు

చుట్టూ. సమితి ప్రసిడెంట్ల చుట్టూ. ఎం.ఎల్.ఎలు చుట్టూ తిరిగే పరిస్థితులు ఏర్పడినాయి దీనికి మార్గాలు యేమిటో ఆలోచించాలి. మీరు మునసబు, కరణాలను తీసివేయడంవల్ల ఇబ్బందిలేదు, వారివలన జరుగుతున్నటువంటి కార్యక్రమాలు, అవినీతి, అక్రమాలు అన్నిచోట్ల జరుగుతూనే ఉన్నాయి. మనము చూస్తేనే ఉన్నాము. మంత్రులు దగ్గరనుంచి క్రింది స్థాయి వరకు ఒక్కొక్కటి కథలు చూస్తూ ఉంటే అనేకమయినవి కన్పిస్తున్నాయి. దీనిని రెక్టిఫై చేయడానికి చూడాలకాని వారిని యేదో రద్దుచేసి మనము యేదో సాధించినామని చెప్పుకోవడానికి తొందరపాటు చర్య అని అనుకుంటున్నాను. వారుకూడా ఆంధ్రులే, 6 కోట్ల జనాభాలో మనుష్యులేరని గుర్తించుకోవాలి, వారి ఉద్యోగాలు తీసివేసినప్పుడు వారి వయస్సును బట్టి, వారి చదువునుబట్టి వారికి ఆల్టర్నేటివ్‌గా ఉద్యోగము చూపించాలి, అది ధర్మం మీరు బాగా ఆలోచన చేయండి. 1968 లో 11 సంవత్సరముల చదువును 10 సంవత్సరములకు మార్చినపుడు ఒక జిల్లాలో 501 మందిని ఆ విధంగా జిల్లాలలో మొత్తం వేలకొలది ఉపాధ్యాయులను రిట్రెంచ్‌మెంట్ చేస్తే ఆనాడు వారు బజారుపాలు అయిన రోజులు లేవని చెబుతున్నాను. అట్లా ఆనాడు వారికి ఉద్యోగ రక్షణ యివ్వకలిగినాము. వారినందరినీ అబ్జార్బ్ చేసుకోవడం జరిగింది. కనుక ఒక పద్ధతిని మార్చాలనుకున్నప్పుడు అక్కడ వేలమందిని బాధపెట్టి వారిని బజారుపాలు చేసే పరిస్థితి యీ ప్రభుత్వం కలిగించింది అని అంటే ఆంధ్రులు 6 కోట్లు మంది అని తెలుగుదేశం చెప్పే మాటలు, యీ మాటలు దేనికోసం అని అర్థంకావడం లేదు. ఈ మండలాలు కార్యక్రమం పెట్టినారు. అప్పుడే రెవిన్యూ మండలాలు యేర్పాటు చేసుకుంటూ పోతున్నారు. బడ్జెటు ప్రసంగంలో తాలూకాలకు ఫైర్ స్టేషన్స్ అని చెబుతున్నారు. ఈ మండలాలు యేర్పాటు, విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేయడం తొందరపాటుగా ఒకటితర్వాత ఒకటి చేస్తున్నారు. ఇవన్నీ ఆలోచించాలి. ఈనాడు 60, 70, 100 గ్రామాలు కలిపి ఒక తాలూకా ఉంది. అ తాలూకా సమితిగా ఉంది, అటువంటి తాలూకా ఆఫీసులలో కుర్చీలు, బెంచీలు లేవు; కనీసం తాలూకాకు కావలసిన రిజిస్ట్రార్ ఆఫీసు లేదు. ఆ తాలూకాలను మీరు 3,4 రెవిన్యూ మండలాలుగా మారుస్తున్నామని రెవెన్యూ మండలాల ద్వారా ప్రతిచోట ఒక పోలీస్ స్టేషను, హాస్పిటలు, ఫైర్ స్టేషను పెట్టడం అంటే సినిమాలో కథ కనుక చూస్తూవుంటే ఏదో అనిపించినట్లుగా యిది సాధ్యమా? కాదా అనేది ఆలోచించాలి. మీరు చేయండి. అభ్యంతరంలేదు. 100 గ్రామాలకు ఒక తాలూకా ఉన్నట్లయితే దానికి 10 గ్రామాలకు తీసుకువచ్చి ఒక మండలంగా పెట్టండి. తాలూకా అని బ్రిటీష్‌వారు పెట్టినారు కాబట్టి మండలం అని పేరు పెడుతున్నారు. పెట్టండి. కాని 60 గ్రామాలకు కనీస సౌకర్యాలు మీరు సమకూర్చలేక పోయినారు. ఇంకా 3 సంవత్సరములయినా కూడా సమకూర్చలేరని చెప్పగలను. ఇటువంటి పరిస్థితులలో మీరు మండలాలు యేర్పాటు చేసికొని, మండలాలలో ఇంద్రజాలం చేస్తామని చెప్పే మాటలు, యివి రాజకీయ దురుద్దేశ్యంతో చేసే కార్యక్రమాలు

తప్ప ప్రజలకు సౌకర్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో చేస్తున్నారని ప్రజలు అర్థంచేసుకో లేకుండా ఉన్నారు. అదేవిధంగా పంచాయితీలు, సమితులు, మండల పంచాయితీలు చేయాలనే ఆలోచన ఉందని చెప్పినారు. గతములో కనుక మేము ఆ మీటింగు జరపక పోతే అదికూడా వచ్చి ఉండేది యేమో. దాని గురించి విపులంగా మాట్లాడడానికి అవ కాశం ఉండేది. ఇకపోతే అశోకమెహతా కమిటీ రిపోర్టులో ఉన్న పరిస్థితులు ఇప్పుడు మీరు చేప్పేటటువంటి పంచాయితీలు యాజ్ యిట్ యాజ్‌గా ఉంటాయి. మయిబల్ పంచాయితీలు చేస్తామని యీ మధ్యన సబ్ కమిటీ రిపోర్టు యిచ్చిందని అన్నారు, జిల్లా పరిషత్తులు ఉంచుతారు. సమితులు తీసివేస్తారు, సమితులు తీసివేసి బైఫర్‌కేట్ చేస్తు న్నారు. సమితి పేరు మండలం పెడుతున్నారు. బైఫర్‌కేట్‌చేసి మూడుగానో,నాలుగు గానో పెడుతున్నారు. మాకేమీ అభ్యంతంలేదు. కాని సమితులకు ప్లాన్స్ లేవు. ఉన్న సమితులకు మీరిచ్చిన పోస్టులు సగం కూడా లేవు, ఇ.ఓ. ఇంపిస్ట్రిస్ అనేక రకా లయిన పోస్టులు తీసివేసి మీరు ఉన్నవారికే జీతాలు యివ్వలేక 60 గ్రామాలకు ఒక సమితి ఉంటే 10 గ్రామాలు ఒక మండలంగా పెట్టి ఒక్కొక్క మండలంకు ఒక్కొక్క అధి కారిని ఒక్కొక్క డిపార్టుమెంటుకు పెడతామని చెప్పి భావిలో యెన్నికోట్ల రూపాయలు అవుతాయని ఆలోచన లేకుండా యెవరో ఊదితే అప్పటికప్పుడు ఒక అర్డినెన్స్ పెట్టకొని యీ కార్యక్రమాలు చేసి యి ఉన్న పద్ధతిని పాడుచేస్తే ప్రజలకు సంజాయిషీ చెప్పవల సిన పరిస్థితులు వస్తాయని ఆలోచించినారా? ఈ విధంగా పరిపాలనలో అల్లకల్లోలం సృష్టించినారు. విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేసి అల్లకల్లోలం సృష్టించి యెంతోఘోరం చేసేటటువంటి పరిస్థితులు మీరు కల్పించుబోతున్నారు, కల్పించినారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— సమావేశం రేపు ఉదయం అనగా 23-2-1984వ తేదీన 1..
8-30 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

ఈ సమావేశం మరునాడు 23-2-1984 ఉదయం 8-30 గంటలకు వాయిదా పడినది.